ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అమరావతి fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-9-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 222, పేజీలు : 12 వెల : 8.00



కేరళలోకి ప్రవేశించిన రాహుల్ పాదయాత్ర

వచ్చేనెల పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం 9లో


# పటిష్టంగా సహకార బ్యాంకులు

## ప్రతి రైతు భరోసా కేంద్రానికి ఒక్కో ప్రాథమిక సహకార పరపతి సంఘం

### గ్రామ స్థాయిలో కంప్యూటరీకరణ : సిఎం జగన్



**విజయవాడ, .సెప్టెంబరు10 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సహకార సంఘాలు కీలకంగా మారనున్నాయి.గ్రామాల్లో స్థిరమైన వాణిజ్య వ్యవస్థగాను రూపొందించే దిశలో ప్రభుత్వ కార్యచరణ చేపట్టింది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ వ్యవసాయ పరపతి సంఘాలను తీర్చిదిద్దుతుంది. సమాచార, పౌరసంబంధాలు, సహకార శాఖల ద్వారా లభించిన వివరాలను అనుసరించి గ్రామీణ వ్యవస్థలో సహకార బ్యాంకింగ్ రంగాన్ని పటిష్టంగా రూపొందించాలని సిఎం జగన్ అధికార యంత్రాంగానికి కీలకాదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో ఆయన దాదాపు మూసివేత దిశకు చేరుకున్న కొన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవం తీసుకుని రావాలని సీఎం జగన్ ఆదేశించారు గ్రామాల్లో సహకార పరపతి సంఘాలను బలోపేతం చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆప్కాబ్ పరిధిలో శక్తివంతంగా ఉన్న జిల్లా సహకారబ్యాంకులతో పాటుగా,దాదాపుగా నిర్వీర్యమవుతున్న బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని రావాల్సి వుంది.గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార బ్యాంకుల్లో అనూహ్యంగా సాంకేతిక వ్యవస్థ వినియోగం పెరగాలన్నారు.ఈ వ్యవస్థను సునాయాసంగా వినియోగించుకునే దిశలో రైతులకు అవగాహన కలిగించాలనా న్నరు.సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్,డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు. మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

గతంలో అధికారులు అందించిన నివేదికలను అనుసరించి 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని 49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని గుర్తించామన్నారు.అధికారులు ఈ నివేదికలకు అనుగుణంగా ఎటువంటి చర్యలు తీసుకున్నది, తాజా పరిస్థితులపై కచ్చితమైన ప్రగతి నివేదికలు కావాలనా ఒనరు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు. ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.

రాష్ట్రంలో సహకార బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టంగా రూపుదిద్దే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే కార్యరంగాన్ని సిద్ధం చేసింది.గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన జీవనాన్ని అందించడంద్వారా మంచి ఫలితాలను సాధించాలని భావిస్తోంది నష్టాల్లో ఉన్న పలు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చేందుకు చర్యలుచేపట్టింది. సహకార బ్యాంకింగ్ వ్యవస్థను గ్రామీణ వ్యవసాయరంగానికే పరిమితం కాకుండా,స్థిరమైన.నికర లాభాలతోకూడిన వాణిజ్య వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ≫2



## బ్రిటన్ రాజుగా

# కింగ్ ఛార్లెస్-3

### ఆధికారికంగా ప్రకటించిన ప్రీవీ కౌన్సెల్

### సార్వభౌమత్వ పరిరక్షణకు కట్టుబడి ఉంటానన్న కింగ్

### హాజరైన కొత్త ప్రధాని లిజ్‌ట్రస్, ఛార్లెస్ కుటుంబ సభ్యులు

**లండన్, సెప్టెంబరు 10:** బ్రిటన్‌రాజుగా ప్రిన్స్ ఛార్లెస్‌ను ప్రకటించారు. కింగ్ ఛార్లెస్3గా ఆయన్ను బ్రిటన్ కొత్త రాజుగా రాజరిక ప్రవేశమండలి శనివారమే ప్రకటించింది. తల్లి రెండో ఎలిజబెత్‌రాణి చనిపోవడంతో వెనువెంటనే వారసుడు చార్లెస్‌ను రాజుగా ప్రకటించారు. శతాబ్దాలుగా వస్తున్న బ్రిటన్ రాజరిక సాంప్రదాయంలో బ్రిటన్‌రాజే సార్వభౌమాధికారిగా ఉంటారు. 73 ఏళ్ల ఛార్లెస్ సింహాసనం అధిష్టించేందుకు రాజుగా ప్రమాణంచేసారు. బ్రిటన్ సార్వభౌమత్వపరిరక్షణకు కట్టుబడి ఉంటానని, తన విధులు, ≫2



## సిపిఎస్ రద్దుపై

# రెండు నెలల్లో ప్రభుత్వ నిర్ణయం

### - మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు ఆమోద యోగ్యమైన దిశలోనే ప్రభుత్వం పెన్షన్ విధానాన్ని అమలు చేస్తోందని విద్యాశాఖా మంత్రి, సిపిఎస్ రద్దుపై ఏర్పాటైన మంత్రుల కమిటీ సభ్యులు బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు.ఈ సిపిఎస్ రద్దుపై ప్రభుత్వ నిర్ణయాన్ని రెండు నెలల్లో వెల్లడి చేస్తామన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతని తెలిపారు.ఉద్యోగులకు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామన్నారు.పెన్షన్ విధానంలో ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల అమలుకు సాధ్యమైనంత వరకు కృషి చేస్తామన్నారు. ఎన్నికల ముందు తమ పార్టీ ఇచ్చిన 100 హామీల్లో సీపీఎస్ రద్దు ఒకటన్నారు. ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు తెలిపారు. సిపిఎస్‌కు ప్రత్యామ్నాయంగా జీపీఎస్‌ను ప్రతిపాదించామన్నారు. ఈ విషయంలో ఉద్యోగుల అభిప్రాయాలకు గౌరవమిస్తామన్నారు.సిపిఎస్‌పై తాము తొందరపడి హామీ ఇచ్చామన్నారు. అయినప్పటికి ప్రభుత్వం సిపిఎస్ రద్దు వాగ్దానాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని ఈ ఏడాది చివరి నాటికి పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులను, ఉపాధ్యాయులను రెచ్చగొట్టేందుకు విపక్షాలు విఫల యత్నాలు చేస్తున్నాయన్నారు.ప్రభుత్వం మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తోందన్నారు.

# మళ్లీ అమరావతి మహోద్యమం

## వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మళ్లీ మూడు రాజధానుల బిల్లు?




**సచివాలయం సెప్టెంబర్10, ప్రభాతవార్త:** ఈ నెల 15నుంచి జరగనున్న అసెంబ్లీసమావేశాల్లో మూడు రాజధానులపై బిల్లు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు తెలుస్తోంది. తాజాగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ మంత్రి కొడాలి నానిచేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి. మరోవైపు 29 గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడానికి ఈ నెల 12 నుంచి గ్రామ సభలు నిర్వహించాలంటూ ప్రభుత్వం నోటిఫికేషన్‌ఇచ్చింది. గతంలోనూ మూడు రాజధానుల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టే మందు తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరు మండలాలను కలిపి కార్పోరేషన్‌గా ఏర్పాటు చేస్తామంటూ గ్రామ సభలు నిర్వహించారు. మరోవైపు రాజధాని అమరావతి రైతులు ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలని.. రాజధానిని అభివృద్ధి చేయాలంటూ అమరావతి టు అరసవల్లి పాద యాత్రకు ఈ నెల 12 నుంచి శ్రీకారం చుట్టారు. ఇదే సందర్భంలో అమరావతి పాదయాత్ర ఉత్త రాంధ్రలోని ప్రధాన ప్రాంతాలమీదుగా సాగనుంది. ఈతరుణంలో ఉత్తరాంధ్ర వాసులు అమరావతి మద్దతుదారులపై భౌతికదాడులకుదిగే అవకాశం ఉందనేసాకుతో పాదయాత్రకు అనుమతులకు నిరాకరించింది. దీంతో రైతులు రాష్ట్ర న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో షరతులతో కూడిన అనుమతలు ఇచ్చింది.

గతంలో న్యాయస్థానం టు దేవస్థానం పేరుతో అమరావతి నుంచి తిరుమతి వరకు రాయలసీమలోని పలు ప్రాంతాల మీదుగా పాదయాత్రను చేసి అమరావతి రైతులు తమ వాదనను బలంగా తీసుకెళ్లారు. ఇప్పుడు కూడా కోస్తాంధ్ర జిల్లాలను కలుపుకుంటూ ఉత్తరాంధ్ర వరకు అమరావతి రైతులు తమ వాదనను వినిపించేందుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంలో అసెంబ్లీ సమావేశాల్లోనే మరోసారి మార్పులతో కూడిన సమగ్రమైన బిల్లును తీసుకొచ్చి మూడు రాజధానులపై వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసే అవకాశం ఉంది. ప్రత్యేక రాష్ట్రంగా విడిపోయి 8 సంవత్సరాలు గడిచినప్పటికి రాష్ట్ర రాజధాని విషయంలో స్పష్టత రాకపోవడంపై న్యాయస్థానం ఇప్పటికే పలుమార్లు హెచ్చరించింది. మూడు రాజధానులు అంటూ వైఎస్సార్సీ ప్రభుత్వం కూడా మూడేళ్ల నుంచి ముందుకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఇతర రాష్ట్రాలలోనినగరాలకు ధీటుగా మనం ఒక ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేసుకోలేకపోతున్నామని రాష్ట్ర ప్రజలు సైతం పెదవివిరుస్తున్నారు. రాజధానిపై ఇన్ని పరిణామాల మధ్య రాజధాని అంశం ఎటు దారితీయనుందో అని ప్రజలు గందరగోళానికి గురువుతున్నారు.

### పలువురు ఐఎఎస్‌ల బదలీ..

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మరోపర్యాయం కార్యనిర్వాహణ పరంగా కీలక నిర్ణయం తీసుకుంది.పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్‌గా గిరిజా శంకర్, పౌరసరఫరాల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా అరుణ్‌కుమార్‌లు బదిలీ అయ్యారు.జీఏడీ కార్యదర్శి పోలా భాస్కర్‌కు ఎపి ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది.



## ఉత్తరకోస్తాలో విస్తారంగా వర్షాలు

### బలపడిన అల్పపీడనం

**విశాఖపట్నం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉన్న అల్పపీడనం శుక్రవారం బలపడి తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందిందని, ఇప్పుడు పశ్చిమ మధ్య, అనుకుని వాయువ్య బంగాళాఖాతం వద్ద ఉత్తర ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీర ప్రాంతం వద్ద తీవ్ర అల్పపీడనంగా బలపడిందని, దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపో ఆవరణం వరకూ విస్తరించి ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. ఈ తీవ్ర అల్పపీడన ప్రభావంకారణంగా రానున్న 24 గంటల్లో దక్షిణ ఒడిశా- ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరానికి దగ్గర ఉన్న వాయువ్య అనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీద వాయుగుండంగా మారి మరింత బలపడే అవకాశముందని పేర్కొంది. అల్పపీడన ద్రోణి ఇప్పుడు తూర్పు మధ్య అరేబియా సముద్రం, కొంకణ్ తీర ప్రాంతం నుంచి దక్షిణ ఒడిశా ఉత్తర ఆంధ్రప్రదేశ్ ≫2



ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ప్రదర్శనను ప్రారంభిస్తున్న డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి

## సమస్యలకు పరిష్కారం

# మరణం కాదు..

### - డిజిపి కెవి రాజేంద్రనాథ్

### ఆత్మహత్యలకు వ్యతిరేకంగా విద్యార్థుల భారీ ప్రదర్శన

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** కుటుంబ కలహాలతోనే ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్రప్రదేశ్ డీజీపీ కేవీరాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు.టీనేజీ యువతపై చదువుపేరుతో పెరుగుతున్న ఒత్తిడి కుడా వారిని ఆత్మహత్యల దిశకు ప్రేరిపిస్తుందన్నారు.జాతీయ నేర గణాంక సంస్థ ప్రకటించిన 2021 లెక్కలు ఈ విషయాన్ని స్పష్టం చేసాయన్నారు.మానసికంగా కృంగదీసే సమస్యలకు ఆలోచిస్తే చక్కటి పరిష్కారం ఉంటుందన్నారు.చావు ఏ సమస్యను పరిష్కరించలేదన్నారు.అనాలోచిత విధానాలు కుటుంబ వ్యవస్థలను భగ్నం చేస్తాయన్నారు. విజయవాడ నగరంలో పోలీసు శాఖ,ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలో ఆత్మహత్యలకు వ్యతిరేకంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి జెండాను ఊపి ఈ ప్రదర్శనను ప్రారంభించారు.బెంచిసర్కిల్ నుంచి ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వరకు వైద్య,నర్సింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి పోలీసులు, మానసిక వైద్య నిపుణులు, స్వచ్ఛంధ సంస్థల కార్యకర్తలు. జౌత్సాహికులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆత్మహత్యలకు వ్యతిరేకంగాను, ≫2

## కరోనా సమాచారం

| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 61.32 కోట్లు |
| మరణాలు | 65.15 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 5552 |
| మరణాలు | 16 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 106 |
| మృతులు | 0 |

# 27 నుంచి వెంకన్న బ్రహ్మోత్సవాలు

## సంతృప్తికరంగా భక్తులకు వాహనసేవల దర్శనం

### అక్టోబర్ 11నుంచి హైదరాబాద్‌లో శ్రీవారి వైభవోత్సవాలు

**తిరుమల,సెప్టెంబరు 10 ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ కారణంగా రెండేళ్లు భక్తుల మధ్య దేవదేవుడు తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు నిర్వహించలేకపోయామని, సెప్టెంబర్ 27నుంచి అక్టోబర్ 5వతేదీ వరకు ఆలయ నాలుగు మాఢవీధుల్లో అంగరంగవైభవంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నాలుగుమాఢవీధుల్లోని గ్యాలరీల్లో ఉండే ప్రతి భక్తునికి సంతృప్తికరంగా వాహనసేవల దర్శనం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అక్టోబర్ 11నుంచి 15వతేదీ వరకు ఐదురోజులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహిస్తా మన్నారు. భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి సేవలను తిలకించి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం సందర్భంగా ముందుగా భక్తులనుద్దేశించి ఇఓ ఏవి ధర్మారెడ్డి ప్రసంగించారు.ఈనెల 27వతేదీ నుంచి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 20వతేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నామన్నారు. ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశామని ఇఓ తెలిపారు. సెప్టెంబర్ 26వతేదీ రాత్రి 7గంటల నుంచి 8గంటల మధ్య అంకురార్పణ జరుగుతుంది. 27వతేదీ సాయంత్రం 5.15-6.15గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణం,రాత్రి 9గంటల నుంచి 11గంటల వరకు పెద్ద



శేషవాహనసేవ ఉంటుంది. 27వతేదీ సాయంత్రం రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తులకు పెద్దపీట వేస్తూ సర్వదర్శనం మాత్రమే అమలుచేయాలని టిటిడి నిర్ణయించిందన్నారు. ≫2


సిఎం జగన్‌తో భేటీ అయిన వాట్సాప్ ప్రతినిధులు 2లో



శనివారం సిఎం జగన్‌తో వాట్సాప్ ప్రతినిధులు

# సిఎం జగన్‌తో భేటీ అయిన వాట్సాప్ ప్రతినిధులు

**విజయవాడ,సెప్టెంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో వాట్సాప్ ప్రతినిధులు బేటీ అయ్యారు. వాట్సాప్ పబ్లిక్ పాలసీ డైరెక్టర్ శివనాథ్ థుక్రాల్,సివిక్ ఎంగేజ్‌మెంట్స్ ప్రాంతీయ అధికారి నిఖిల్ ఆప్టేలు సీఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసుకున్నారు.

ఆయనతో కొద్ది సేపు వాట్సాప్ అందిస్తున్న సేవలు, ప్రజా రంజకంగా తీసుకుని వచ్చిన మార్పులు గురించి వివరించారు. ఈ బేటీలో ఎపి డిజిటల్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ చిన్న వాసుదేవరెడ్డి కూడా పాల్గొన్నారు.

# మూడేళ్లుగా హైదరాబాద్‌లో భారీ వర్షాలే

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** దేశంలో కుంభవృష్టి తాకిడికి గురవుతున్న నగరాలలో హైదరాబాద్ మహా నగరం కూడా చేరిపోగా దీని పర్యవసానంగా ప్రజలు మూడేళ్లుగా నానా కష్టాలు పడు తున్నారు. ఐదేళ్ల క్రితం వరకు ముంబాయి, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు నగరాలే ఈ జాబితాలో వుండగా గడచిన మూడేళ్ల నుంచి జంట నగరాలలో కురుస్తున్న అతి భారీ వర్షాలు హైదరాబాద్‌ను అతలాకుతలం చేయసాగాయి. వర్షాలు కురిసిన ప్రతీసారి వరదనీరు రహదారులపై చేరడం గంటల తరబడి ఈ నీరు అక్కడే నిలువ వుండడం వల్ల వాహనదారులతోపాటు సామాన్య ప్రజల ఇబ్బందుల గురించిఎంత చెప్పినా తక్కువేననడంలో అతిశయోక్తి లేదు. ఈ విషయంలో సర్కారీ విభాగాల వైఫల్యం కొట్టొచ్చినట్లుగా వుండడం విశేషం. నగరంలో సర్కారు చేబడుతున్న అనేక పథకాలలో వరదనీరు వెళ్లేందుకు వున్న నాలాలా అభివృద్ధితో పాటు రహదారులపై వర్షం నీరు వుండకుండా చూసేందుకు ఉద్దేశించిన పనులు ఎంతో ముఖ్యమైనవి. చూడడానికి ఇవి చిన్నవిగా కనిపించినా వర్షాకాలంలో ఇవి అతిపెద్ద సమస్యగా మారి రహ దారులు నీట మునగడంతో పాటు కొన్నిసార్లు మనుషుల ప్రాణాలను సైతం కబళిస్తున్నాయి. ఇక అసలు విషయానికి వస్తే నగరంలో గడచిన మూడేళ్లుగా పలుసార్లు కుంభవృష్టి కురవడం సాధారణ అంశంగా మారింది. ఈ సందర్భంగా వందలాది కాలనీలు నీట మునుగుతుండడం, కొన్ని కాలనీలు రోజుల తరబడి ఇంకొన్ని కాలనీ లు నెలల తరబడి నీటిలోనే మగ్గడం విశేషం. ఇదే సమయంలో అనేకచోట్ల రహదారులు నదులను తలపిస్తుండడం సాధారణ అంశంగా మారింది. కాలనీలు నీట మున గడం వెనుక అనేక కారణాలు వున్నా రహదారులు నదులను తలపించడం నిజంగా విచిత్రమైన విషయంగా చెప్పాలి. రహదారులపై ఎప్పుడో ఒకప్పుడు వరదనీరు రా వడం, కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తడం మామూలే అయినా ఓ మోస్తరు వర్షాలకు సైతం రోడ్లు నీట మునగడం సాధారణ అంశంగా మారింది. జంట నగరాలు, శివార్లలో నాలుగు రోజులుగా దాదాపు అన్ని మార్గాలలో వరదనీరు రోడ్లపై నదులను తలపించే విధంగా ప్రవహిస్తుండడం తో వాహనదారుల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. ఇక నగరంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుమార్లు నీట మునిగిన రహదారుల్లో మొదటగా చె ప్పాల్సింది నల్లగొండ చౌరస్తా వద్ద గల మలక్‌పేట్ రైల్వే బ్రిడ్జి. ఈ ప్రాంతం లోతట్టులో వుండడం వల్ల ఇతర ప్రాంతాల నుంచి వరదనీరు వేగంగా ఇక్కడకు వచ్చే అవ కాశం వుండడంతో స్వల్ప సమయంలోనే ఈ బ్రిడ్జి కింది భాగం నీట మునుగుతోంది. దీనివల్ల చాదర్‌ఘాట్ నుంచి దిల్‌సుక్‌నగర్ వైపు వెళ్లే రహదారి గంటల తరబడి మూసి వుంచాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

# సహకార బ్యాంకులు

మార్గదర్శకాలు చేసారు.ఆ దిశలో వారిని సన్నద్ధం చేస్తున్నారు.గ్రామీణ ఆర్థిక లావాదేవీల్లో వాణిజ్యబ్యాంకులకు దీటుగా పనిచేసిన సహకారబ్యాంకులు ప్రస్తుతం ఎందుకు నష్టాల బాటలో ఉన్నాయనే అంశంపై సమ గ్ర విశ్లేషణ జరగాలన్నారు.ఈ బ్యాంకులను సమర్ధవంతంగా తీర్చిదిద్దాలన్నారు.వీటిలో అవినీతికి,అవకతవకలకు ఆస్కారంలేకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఆర్థిక,వాణిజ్య అంశాలతో పాటుగా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ వ్యవస్థ,స్త్రీ స్వయం శక్తి సంఘాల నడుమ సహకార వ్యవస్థను నూతన విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలతో తీర్చిదిద్దాల్సి వుందన్నారు..కడప,కర్నూలు,అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల నిర్వహణపై లైసెన్సులు కూడా రద్దయ్యే దిశలో ఉన్న వాటికి నూతన జవసత్వాలను కల్పించడంతో పాటుగా,ఆయా జిల్లా పరిధిలో వ్యవసాయరంగానికి అండగా ఉండే విధంగా వాటిని తీర్చిదిద్దాలని ఆదేశించారు.సహకార రంగంలో ను,సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్ధవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్ఎబిసిఇ,ఎన్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చేపట్టవలసినతమని తెలిపారు.

ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేం ద్రాలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలన్నారు.వ్యవసాయం,బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మాదిరిగా ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీసీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు.పీఏసీఎస్‌ల్లో కూడా మాదిరిగా ఒక వంతు మంది వృత్తినిపుణులను తీసుకుని రావాలన్నారు.తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నిటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు.ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు.పీఏసీఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్ నిర్వహణ చేపట్టనున్నట్లు సీఎం జగన్ తెలిపారు.ఈ నివేదికల్లో వ్యత్యాసాలు కనిపిస్తే ఏం చేయాలన్న దానిపై కూడా కార్యాచరణను చేపట్టాలన్నారు.డిసిసిబిల్లో మెరుగైన పనితీరు ఉండాలన్నారు.డిసిసిబిల నుంచి వచ్చిన రుణాలను అందించాలన్నారు. రుణాలు ఎవ్వరికి ఇవ్వాలి,ఎలా ఇవ్వాలి అన్న అంశంపై నిర్దిష్ట విధానాలు ఉండాలన్నారు. ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి సాయాన్ని అందిస్తున్న క్రమంలో వారికి మరింత చేయూతను నిలిపేదిశలో వ్యవసాయసహకార పరపతి సంఘాలను తీర్చిదిద్దాల్సి వుందన్నారు.ఇప్పటికే ప్రభుత్వం ఈ దిశలో చేపట్టిన కార్యాచరణ వేగవంతం కావాలన్నారు. వాణిజ్యబ్యాంకులకు దీటుగా సహకార బ్యాంకింగ్ వ్యవస్థలో నూతన సాంకేతిక ఆవిష్కరణలు జరగాల్సివుందన్నారు.సహకార బ్యాంకింగ్ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకుని వచ్చిందని.పరపతి పరిధి సైతం మీరిపోయి పూర్తిగా మూతపడిన పీఏసీఎస్‌లతో పాటు,నష్టాల్లో మునిగి తేలుతున్న జిల్లా సహకార బ్యాంకులను పూర్వవైభవం తీసుకుని రావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం నూతన కార్యచరణ ప్రణాళికను చేపట్టింది. ఈ ప్రణాళిక అమలు లైసెన్సు రద్దు స్థాయి దిగజారిన కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు సహకార బ్యాంకులకు నూతన ఉత్తేజం తీసుకుని వచ్చేందుకు కృషి జరుగుతుంది..వ్యవసాయం,అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు దన్ను గా నిలిచే విధంగా వాల మార్గదర్శకాలను అధికారులకు అవసరమైన సీఎం జగన్ సూచించారు.సహకార బ్యాంకు మార్కెట్ భాగస్వామ్యం చెప్పాలనా న్నరు.రైతు భరోసా కేంద్రాల కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా డిసిసిబిల రుణప్రణాళికలు తయారు చేయాలన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ చేసే ఎంఎస్ఎంఈలకు దన్నుగాఉండేలా రుణకార్యక్రమాలు అమలు చేయాలన్నారు. డిసిసిబి బ్యాంకుల పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూల స్వభావం పోవాలన్నారు. విశ్వాసం,నమ్మకం కలిగించాలన్నారు. నాణ్యమైన సేవలు అందాలన్నారు. రుణాలు ఇవ్వడంలో మంచి ప్రమాణాలు పాటించాలన్నారు.ఆర్థిక కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు.సహకార వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలన్నారు.ఎక్కడా అవినీతి ఉండకూడదన్నారు. డిసిసిబి బ్యాంకుల సమర్థత పెరగాలన్నారు.మంచి యాజమాన్య పద్ధతులు రావాలన్నారు.పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ చేయాలనా న్నరు.మూడు నెలల్లో కంప్యూటీకరణకు ప్రణాళికను రూపొందించాలన్నారు,వచ్చే మార్చిలోగా స్థిరీకరణ చేయాలన్నారు.చక్కెర కర్మగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు.పటిష్టమైె ఆర్థిక వనరులు,వాణిజ్య వ్యవస్థ పల్లెల్లో బలపడినప్పుడే రాష్ట్రం మంచి ప్రగతిని సాధిస్తోందన్నారు.గ్రామీణ వ్యవస్థలో సహకారరంగం బలీయంగా నిలుస్తోందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.



శనివారం విజయవాడలో ఆత్మహత్యలకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన దృశ్యం

# మరణం కాదు..

సమస్యలను తట్టుకునేందుకు స్థిరంగా ఉండాలని కోరుతూ విద్యార్థులు ప్లకార్డులను ఈ ర్యాలీలో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో అంత ర్భాగంగా జరిగిన సభా కార్యక్రమంలో డీజీపీ కెవి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం ఆత్మహత్యలు కాదన్నారు.చాలా మంది తల్లిదండ్రులు విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నా రన్నారు. ఇదంత మంచి విధానం కాదన్నారు.8వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులు అనేక మంది బలవన్మరణాలకు పాల్పడిన ఘటనలు గమనించిన ప్పుడు వారిపై తీవ్రస్థాయి మానసిక ఒత్తిడి పెరి గిందనే విషయం వెల్లడవుతుందన్నారు. విద్యా సంస్థలు, అధ్యాపకులు ఈ విషయంలో విద్యా ర్థులపై ఒత్తిడి పెంచకూడదన్నారు. విద్యార్థి దశలో పిల్లలు సున్నిత మనస్సు కలిగి ఉంటారన్నారు. వారి ఆలోచనా విధానాన్ని గ్రహించి తల్లిదండ్రులు, అధ్యాపకులు వ్యవహరించాలన్నారు.అనేక మంది పెద్దలు, యువకులు ఆర్థిక ఇబ్బందుల తాళలేక, అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రేమ వైఫల్యం వంటి ఘటనలు సూసైడ్‌లకు ప్రేరిపితమవుతున్నా యన్నారు. జీవనయానంలో చోటు చేసుకునే సమస్యలకు స్థిమితంగా ఆలోచిస్తే పరిష్కారం ఉంటుందన్నారు.ఎవ్వరైనా ఆర్థికంశాల్లో మానసిక క్షోభకు గురయ్యే పరిస్థితులుంటే వారికి చట్టం అండగా ఉంటుందన్నారు. మంచి ఆలోచన, ఆత్మస్థైర్యం, సహనం ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. విజయవాడ నగర పోలీసు కమీషనర్ కాంతిరాణా టాటా, ప్రఖ్యాత మానసిక వైద్యనిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, అధ్యాపకులు ఈ సందర్భంగా మార్గదర్శనం చేసారు.

# విస్తారంగా వర్షాలు

తీరానికి దగ్గర ఉన్న వాయువ్య దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకూ మహారాష్ట్ర తెలంగాణా, దక్షిణ ఛత్తీస్‌గఢ్, కోస్తా ఆంధ్రప్రదేశ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 1.5 కిమీ ఎత్తు వరకూ విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దీని ప్రభావం కారణంగా రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమల్లో యానాంలలో తేలిక పాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశముంది. కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ముందని వాతావరణశాఖ అధికారులు ప్రకటించారు.

# కింగ్ ఛార్లెస్-3

పాలనపై తనకు పూర్తి అవగాహన ఉందని రాజు ఛార్లెస్ ఈసందర్భంగాప్రకటించారు. ప్రస్తుతప్రధాని లిజ్‌ట్రస్‌తోపాటు ఇతర మాజీ ప్రధానులు, ఛార్లెస్‌సతీమణి కెమిల్లా ఆమె పెద్దకు మారుడు విలియమ్ అందరూ హాజరయ్యారు. దీనితోపాటు బకింగ్‌హామ్‌ప్యాలెస్ ఉన్నతాధికారులందరూ పాల్గొన్నారు. జీవితాంతం నిస్వార్థసేవలందించి తన మాతృమూర్తి తనకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. తన సతీమణి ప్రోత్సాహంతోపాటు బ్రిటన్‌ప్రజలందరి ఆదరాభిమానాలతో ఈ సింహాసనంపైకి వచ్చినట్లు తెలిపారు. సెయింట్‌జేమ్స్ ప్యాలెస్‌లోని గ్రాండ్‌రూమ్‌లో ఈ వేడుక జరిగింది. ముందు చార్లెస్‌లేకుండా రాజరిక ప్రవేశమండలి సమావేశం అయి ఛార్లెస్‌ను రాజుగా ప్రకటించింది. ప్రిన్స్ ఛార్లెస్ పిలిప్ ఆర్థర్ జార్జి ఇకపైనుంచి బ్రిటన్ సార్వభౌమ రాజుగా వ్యవహరిస్తారని కింగ్ ఛార్లెస్3గా కొనసాగుతారని ప్యాలెస్ అధికారి ప్రకటించారు.

ఆ భగవంతుడు రాజును రక్షించుగాక అని చదవడంతో అక్కడ ఉన్న ప్రతినిధులు, కౌన్సిలర్లు అందరూ కూడా భగవంతుడు రాజును కాపాడుగాక అంటూ గౌరవంగా ప్రవచించారు. ఛార్లెస్ సింహాసనం అధిష్టఇంచిన అంశాన్ని బహిరంగంగా బకింగ్‌హామ్ ప్యాలెస్ బాల్కనీనుంచి ప్రకటించారు.

# హైదరాబాద్‌లో సుదీర్ఘంగా సాగుతున్న గణేశ నిమజ్జనం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** జంట నగరాలలో శుక్రవారం మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనోత్సవం శనివారం రెండవ రోజు కూడా కొనసాగింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పాతబస్తీకి సంబంధించిన విగ్రహాల తరలింపు పూర్తవగా ఇతర ప్రాంతాలకు చెందిన విగ్రహాలు ఆటుపిమ్మట రావడం మొదలయ్యాయి . శనివారం తెల్లవారుజాము వరకు ట్యాంక్‌బండ్ పరిసరాలలో గల అన్ని మార్గాలలో వందల సంఖ్యలో గణేష్ విగ్రహాలు బారులు తీరడంతో వీటిని ట్యాంక్‌బడ్‌తో పాటు ఇతర మార్గాలలో ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా నిమజ్జనం చేశారు. కాగా శనివారం ఉదయం తొమ్మిది గంటల తరువాత ట్యాంక్‌బండ్ మార్గంలో గణేష్ విగ్రహాల ను కొంతమేర తగ్గించి, ఇతర మార్గాలవైపు మళ్లించి ఈ మార్గంలో సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్దరించారు. అయితే ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో సాధారణ ట్రాఫిక్ పునరుద్ధరణ మధ్యాహ్నం సమయంలో సాధ్యమయ్యింది. అయితే వినాయక విగ్రహాలు ట్యాంక్‌బండ్‌కు తరలిరావడం శనివారం రాత్రి వరకు కొనసాగుతూనే వుంది. శుక్రవారం చాలాచోట్ల గణేష్ విగ్రహాలను కొంత మేర కదిలించి నిమజ్జనానికి తరలించడం వాయిదా వేసిన నిర్వాహకులు వాటిని శనివారం తరలించారు. ఆదివారం ఉదయం వరకు విగ్రహాల నిమజ్జనం పూర్తవుతుందని పోలీసు అధికారులు తెలిపారు.

హైదరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం మరోసారి సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ నగరంలో 1980 దశకంలో మొదలైన సామూహిక గణేష్ నిమజ్జనం కా ర్యక్రమం మొదట్లో మొదటి రోజు సాయంత్రం సమయంలోనే ముగుస్తుండేది. అయితే కొన్నేళ్ల తరువాత అర్ధరాత్రి వరకు, ఆ తరువాత మరుసటి రోజు ఉదయం వరకు కొనసాగేది. అయితే కొన్నేళ్లుగా ఈ నిమజ్జనం రెండు రోజుల పాటు సాగడం ఆనవాయితీగా మారింది. కరోనా సమయంలో రెండేళ్ల పాటే ఇళ్లకే పరిమితమైన గణేష్ వే డుకలు ఆ సమయంలో సమీపంలోని బావులు, చెరువుల్లో పరిమిత సంఖ్యలో పోలీసుల పహారాలో కరోనా ఆంక్షలను పాటిస్తూ నిమజ్జనం చేశారు. గత ఏడాది నిమజ్జ న ఆంక్షలు తొలగడంతో ట్యాంక్‌బండ్ వద్ద సందడి మధ్య నిమజ్జనం ఘనంగా జరిగింది. గత ఏడాది కూడా నిమజ్జనం రెండవ రోజు కొనసాగగా ఈ సంవత్సరం ఇదే ఆనవాయితీ సాగడం గమనార్హం. ఈ ఏడాది గణేష్ నిమజ్జనం శుక్రవారం ఉదయం మొదలుకాగా శనివారం తెల్లవారుజాము వరకు వైభవంగా భారీ రద్దీ మధ్య సాగిం ది. శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలైన ఈ శోభాయాత్ర పాతబస్తీలోని చాంద్రాయణగుట్ట, అలియాబాద్, లాల్‌దర్వాజ, చార్మినార్, అఫ్జల్‌గంజ్ మీదుగా మోజం జాహీ మార్కెట్, అబిడ్స్, లిబర్టి, ట్యాంక్‌బండ్‌లోని మూడు మార్గాల వరకు సాగడం తెలిసిందే. ఇదే సమయంలో తూర్పు, ఉత్తర, మధ్య, పశ్చిమ మండలాలకు చెంది న విగ్రహాలు ఆయా ప్రాంతాలలోని రహదారుల నుంచి ప్రధాన ఊరేగింపులో కలుస్తూ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం అవుతుంటాయి. ఇందుకోసం ట్యాంక్‌బండ్ చుట్టూ గ ల మూడు మార్గాలలో 30కి పైగా భారీ క్రేన్లను ఏర్పాటు చేయగా వీటిద్వారా ఎక్కడా ఆలస్యం కాకుండా వేగంగా నిమజ్జనం చేశారు. ఇక ఈ ఏడాది గణేష్ విగ్రహాల రద్దీ గత ఏడాదికన్నా ఎక్కువగానే వుండడం గమనార్హం. ప్రధాన మార్గంలో సాగిన శోభాయాత్ర, వీటికి అనుసంధానంగా వున్న సమాంతర మార్గాలలో కూడా శనివార ం ఉదయం వరకు విగ్రహాల తరలింపు కొనసాగింది. ఇక ట్యాంక్‌బండ్ వద్ద శనివారం రాత్రి వరకు విగ్రహాల తరలింపు సాగుతూనే వుంది. అయితే విగ్రహాల తరలింపు కోసం ట్యాంక్‌బండ్ వద్ద సాధారణ ట్రాఫిక్‌ను ఆపకపోవడం వాహనదారులకు కొంతమేర ఊరటనిచ్చిందని చెప్పాలి. ఇదే సమయంలో శుక్రవారం నాడు ట్రాఫిక్ ఆంక్షలు విధించిన అన్ని మార్గాలలో శనివారం ఉదయం సాధారణ ట్రాఫిక్‌ను పునరుద్దరించడం, ఇదే సమయంలో ఆయా ప్రాంతాలలో బల్దియా సిబ్బంది వేగంగా పారిశుధ్య ప నులను నిర్వహించి రహదారులపై వున్న చెత్తను తొలగించారు.

# వెంకన్న బ్రహ్మోత్సవాలు

సాధారణరోజుల్లో తిరుమలలోని అన్నప్రసాదం భవనంలో ఉదయం 9గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. బ్రహ్మోత్స వాల్లో ఉదయం 8గంటల నుంచి రాత్రి 11.30గంటల వరకు అన్నప్రసాద వితరణ చేస్తామన్నారు. గరుడసేవరోజు అర్ధరాత్రి 1గంట వరకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. వాహనసేవలముందు ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటక,మహారాష్ట్రల నుంచి అపురూపమైన కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. సనాతన ధర్మవ్యాప్తిలో భాగంగా సమరసత సేవాసంస్థ ఫౌండేషన్ సహకారంతో తొలివిడతలో శ్రీవాణిట్రస్ట్ నిధులతో 502 ఆలయాలను నిర్మించనున్నామన్నారు. 26జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో 10లక్షల రూపాయలు వ్యయంతో 111 యాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. తిరుమలకు వచ్చే భక్తులందరూ వెంకన్నకు జరిగే నిత్య,వార,పక్ష,మాసోత్స వాలు సేవలు తిలకించడం సాధ్యంకాదని, అందుకోసం తిరుమల ఆలయంలో జరిపించే ఈ సేవలన్నిటినీ ఒకేప్రాంతంలో ఆయా ప్రాంతాల భక్తులకు వీక్షించేలా వైభవోత్స వాల పేరుతో నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 11నుంచి 15వరకు హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఈ శ్రీవారి వైభవోత్స వాలు జరిపిస్తామనిఅన్నారు. భక్తులు ఈ ఉత్స వాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సు లందుకోవాలని కోరారు. గత ఆగస్టునెలకు సంబంధించి 22.22లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, మొక్కుబడుల్లో భాగంగా స్వామివారి హుండీకి కానుకలు ద్వారా 140.34కోట్లు రూపాయలు ఆదాయం లభించిందని ఇఓ వెల్లడించారు. 1.05కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. 10.85లక్షలమంది భక్తులు తలనీలాలు సమర్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఓ నరసింహకిశోర్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖకుమార్, రవాణా జిఎం శేషారెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిప్యూటీ ఇఓ శెల్వం, కేటరింగ్ అధికారి శాస్త్రి, వసతి కల్పన డిప్యూటీ ఇఓ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, విజిఓ బాలిరెడ్డి, ఏపిఆర్ఓ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**11-9-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తి పుబ్బ
పాడ్యమి మ.1-56; పూర్వాభాద్ర ఉ.9-07
వర్జ్యం రా.7-00 ల 8-33
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. అనుకోని ధన లాభం.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. ఊహించని సమాచారం తెలుస్తుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి/ స్థాన చలన సూచనలున్నాయి. గృహ ప్రాప్తి.

**కన్య:** శుభ కార్యాలకు హాజరవుతారు. ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు.

**తుల:** క్రయ-విక్రయాలు లాభదాయకం. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్మాత్మిక చింతన అలవడు తుంది. విద్యార్థులకు శుభ యోగం.

**ధనుస్సు:** కళాకారులకు బాగుంటుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. అనుకున్న పనులు పూర్తి అవుతాయి.

**కుంభం:** నూతన వ్యక్తులతో పరిచయం. మొండి బకాయిలు తీరుస్తారు.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:10/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 843791
2nd Prize Rs.7000/- 74816
3rd Prize Rs.3500/-
02406 25676 33633 36934 38318
53784 68185 75026 78421 82019
4th Prize Rs.200/-
0415 0828 1572 2041 2368 4208 4982
5320 7083 7351
5th Prize Rs.100/-
1497 2207 2609 2948 3818 6411 6778
7617 8691 9756
6th Prize Rs.50/-
0321 1446 3428 4245 5949 7455 9289
0741 1714 3574 4302 5985 7667 9324
0787 1933 3687 4392 6024 7730 9365
0801 2043 3688 4456 6060 7900 9466
0809 2109 3816 4704 6092 8040 9471
0835 2142 3832 4883 6209 8079 9660
0874 2224 3908 5173 6273 8170 9738
0899 2249 4010 5313 6287 8442 9791
0902 2282 4027 5436 6327 8501 9798
1042 2372 4065 5603 6957 8650 9985
1075 2387 4100 5669 6980 8782
1100 2485 4108 5730 7195 8865
1205 2568 4133 5768 7223 9056
1397 2880 4152 5816 7329 9212
1415 3139 4221 5898 7358 9283

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 458629
2nd Prize Rs.7000/- 62668
3rd Prize Rs.3500/-
15065 29862 52034 57601 61454
64522 81624 88126 89978 99274
4th Prize Rs.200/-
0928 1354 1673 2119 2973 3150 4977
6225 7385 8487
5th Prize Rs.100/-
0522 0982 2943 4400 4621 4825 5097
6340 7850 7858
6th Prize Rs.50/-
0120 1432 2787 3800 5319 7152 9193
0302 1667 2863 3878 5440 7216 9214
0337 1853 2904 3947 5534 7228 9541
0487 1915 2930 3976 5555 7345 9567
0586 2031 3286 4092 5759 7426 9723
0857 2035 3322 4183 5802 7715 9828
1034 2093 3397 4311 5946 7888 9877
1054 2168 3406 4393 6249 7929 9906
1074 2173 3569 4575 6327 7970 9929
1111 2218 3604 4717 6489 8229 9970
1204 2436 3690 4878 6783 8361
1230 2492 3719 4927 6795 8392
1284 2539 3741 4959 6866 8405
1341 2598 3752 5184 7014 8497
1344 2767 3780 5246 7052 9136

## ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:10/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 569932
2nd Prize Rs.7000/- 00208
3rd Prize Rs.3500/-
00624 06403 08069 19442 34844
49314 76718 82985 85247 89800
4th Prize Rs.200/-
0655 1867 1986 3631 4427 4676 6428
6463 6779 6910
5th Prize Rs.100/-
0214 1733 2249 3430 4292 5284 6487
6837 7472 8494
6th Prize Rs.50/-
0023 1046 2835 4316 5850 7310 9159
0079 1206 2868 4331 5875 7592 9179
0100 1273 2990 4518 5909 7596 9186
0103 1579 3299 4684 6102 7677 9201
0166 1618 3316 4836 6188 7970 9256
0299 1776 3389 4871 6233 8057 9301
0317 1891 3473 5034 6383 8357 9420
0437 1931 3524 5090 6401 8405 9510
0447 1970 3603 5198 6485 8406 9633
0478 2039 3682 5345 6824 8491 9641
0487 2432 3765 5404 6892 8761
0573 2533 3795 5453 6904 8796
0785 2567 4176 5497 7075 8992
0806 2673 4189 5640 7174 9019
0840 2822 4234 5697 7178 9065

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 149147
2nd Prize Rs.7000/- 02592
3rd Prize Rs.3500/-
04836 18394 44412 44936 55290
63466 74402 75919 91810 97112
4th Prize Rs.200/-
2669 2985 3242 4771 5924 6115 6742
6879 7218 7481
5th Prize Rs.100/-
0239 0372 1353 2606 3299 4078 6163
6689 7702 8032
6th Prize Rs.50/-
0007 0923 1880 3422 4741 6850 8359
0247 0970 1897 3553 4782 7098 8507
0332 0976 1981 3606 4938 7226 8589
0363 1008 2019 3933 5169 7382 8631
0415 1028 2320 3964 5192 7426 8642
0518 1207 2499 3997 5309 7441 8656
0572 1209 2623 4045 5404 7451 8695
0585 1224 2635 4093 5452 7583 9004
0629 1280 2811 4388 5554 7664 9271
0632 1327 2871 4434 5579 7776 9906
0636 1436 2878 4436 5654 7788
0673 1536 2902 4475 5657 7907
0714 1548 2911 4616 5705 7926
0736 1698 3315 4634 6353 8244
0864 1806 3386 4727 6391 8297

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:10/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 734285
2nd Prize Rs.7000/- 77023
3rd Prize Rs.3500/-
09515 23988 27154 30792 49287
56851 58831 79252 82425 87732
4th Prize Rs.200/-
0671 1304 2014 2453 3579 4713 5063
8017 8225 9279
5th Prize Rs.100/-
1825 1937 2433 3833 3943 4383 5979
5984 6295 8367
6th Prize Rs.50/-
0145 2007 3918 5257 6618 7981 9455
0388 2012 4180 5266 6889 8097 9474
0650 2105 4319 5305 6898 8179 9510
0787 2170 4328 5376 6920 8182 9571
0791 2448 4373 5384 7103 8236 9572
1004 2676 4445 5427 7160 8287 9655
1015 2978 4628 5574 7242 8463 9682
1266 3110 4671 5602 7291 8678 9736
1360 3262 4719 5608 7502 8884 9792
1369 3296 4751 5637 7588 8910 9948
1441 3493 4821 5664 7701 8932
1534 3615 4853 5685 7747 8979
1567 3767 4922 6027 7753 9064
1706 3789 5055 6105 7776 9138
1833 3915 5089 6591 7870 9203

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 392074
2nd Prize Rs.7000/- 90995
3rd Prize Rs.3500/-
19948 33386 40265 42650 45884
58617 59375 74358 87641 94721
4th Prize Rs.200/-
0092 0675 1258 1275 1838 2148 3417
4874 6531 8300
5th Prize Rs.100/-
0021 4035 4068 5040 5204 5593 6479
7638 8134 9095
6th Prize Rs.50/-
0005 2110 3756 4779 6126 7789 9086
0012 2122 3768 4947 6273 7888 9140
0091 2223 3792 4992 6282 7928 9142
0282 2439 3894 5131 6417 7954 9149
0320 2481 4038 5151 6681 7966 9312
0400 2489 4153 5240 6932 8090 9378
0762 2501 4276 5286 6963 8263 9379
0940 2591 4345 5332 7062 8288 9578
1231 2738 4355 5405 7158 8415 9689
1240 2909 4394 5500 7161 8586 9764
1367 2914 4401 5636 7235 8677
1451 3013 4457 5668 7318 8713
1611 3218 4484 5700 7424 8888
1727 3294 4692 5769 7599 8932
1775 3610 4696 5897 7751 9085

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:10/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 777843
2nd Prize Rs.7000/- 94900
3rd Prize Rs.3500/-
04524 04669 12988 18672 24732
40376 60531 69196 83732 88949
4th Prize Rs.200/-
0438 1027 1911 3896 5063 5652 6051
7046 7405 8041
5th Prize Rs.100/-
1571 3193 4127 5788 6391 6559 6978
7599 7666 8911
6th Prize Rs.50/-
0175 1783 2905 4924 6263 7635 9212
0571 1807 3030 5001 6315 7647 9271
0647 1824 3076 5181 6357 7718 9290
0661 1932 3285 5241 6371 7838 9352
0696 1942 3503 5298 6507 7848 9358
0865 1960 3580 5366 6592 8068 9451
0913 1972 3644 5532 6742 8207 9687
0924 2041 3665 5583 6813 8500 9761
1193 2073 3738 5709 6884 8608 9854
1430 2242 3880 5782 6926 8803 9881
1444 2490 3911 5865 7169 8934
1456 2538 4213 5944 7221 8979
1467 2578 4316 6085 7247 9011
1640 2754 4666 6197 7287 9133
1689 2786 4891 6212 7429 9207

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 449270
2nd Prize Rs.7000/- 78875
3rd Prize Rs.3500/-
24828 24927 31894 37675 39754
56021 66739 70297 85461 89629
4th Prize Rs.200/-
1238 3133 3543 4767 5168 6078 8203
8409 8519 9752
5th Prize Rs.100/-
2736 4344 4596 5595 6143 6333 6580
7563 8454 9524
6th Prize Rs.50/-
0093 1813 3668 4718 6194 7438 8841
0144 1867 3820 4774 6242 7441 8942
0150 2083 3898 4795 6277 7542 9148
0171 2230 3907 5036 6290 7895 9164
0247 2323 3956 5152 6326 7916 9257
0298 2418 4113 5385 6380 7943 9288
0692 2648 4170 5390 6525 8025 9543
1095 2741 4175 5572 6621 8259 9735
1301 2925 4206 5614 6694 8379 9777
1377 3205 4213 5709 6766 8384 9788
1580 3274 4225 5860 6903 8549
1675 3442 4286 5910 7067 8661
1756 3587 4431 6006 7168 8665
1781 3591 4465 6077 7332 8731
1810 3603 4687 6170 7356 8775

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:10/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 134868
2nd Prize Rs.7000/- 52569
3rd Prize Rs.3500/-
00076 19811 47725 48116 48318
55531 57349 79429 85486 99955
4th Prize Rs.200/-
2216 3812 4500 4831 4922 5120 6221
7590 7658 8914
5th Prize Rs.100/-
0673 1267 1489 3303 5133 5419 5971
6393 8551 9677
6th Prize Rs.50/-
0043 1558 3928 5446 6603 8137 9218
0162 1901 3988 5506 6604 8146 9565
0197 1959 4074 5514 6622 8464 9569
0270 2028 4281 5527 6962 8496 9664
0292 2097 4328 5715 7050 8506 9709
0324 2294 4329 5921 7116 8508 9719
0599 2534 4372 6004 7147 8525 9797
0627 2719 4401 6043 7289 8548 9878
0647 2882 4473 6098 7425 8580 9938
0757 2937 4720 6167 7698 8601 9950
0955 2955 4798 6332 7714 8631
1314 3240 4805 6383 7732 8672
1505 3696 4965 6495 7759 9064
1541 3719 5048 6503 7856 9158
1552 3906 5200 6582 8125 9187

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 842568
2nd Prize Rs.7000/- 63707
3rd Prize Rs.3500/-
06030 08296 11878 14464 17387
34971 46748 46981 51482 99539
4th Prize Rs.200/-
1617 2462 3556 3575 3593 5392 5814
6277 7562 8365
5th Prize Rs.100/-
0554 0810 0970 2992 4232 6828 8091
8835 8872 9701
6th Prize Rs.50/-
0073 1316 2954 4514 6469 7340 9140
0148 1381 3048 4565 6606 7613 9206
0162 1414 3320 4625 6706 7899 9451
0264 1572 3383 4686 6712 7976 9514
0305 1715 3598 4724 6713 8048 9570
0312 1769 3634 4777 6716 8126 9607
0329 1817 3735 4795 6730 8157 9688
0521 2051 3941 4900 6788 8183 9693
0534 2154 4024 5044 6824 8416 9786
0622 2177 4031 5047 6902 8460 9835
0766 2222 4041 5333 6988 8690
0860 2337 4158 6097 7026 8693
0892 2556 4392 6147 7118 8907
0965 2754 4403 6159 7126 9027
1278 2932 4458 6281 7278 9076

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:10/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 574783
2nd Prize Rs.7000/- 85375
3rd Prize Rs.3500/-
17529 28630 39714 41832 52963
63126 74445 85241 85724 96536
4th Prize Rs.200/-
0402 1190 2431 6220 6505 6773 7208
7278 8348 9393
5th Prize Rs.100/-
0288 0429 0889 1548 1836 3113 4256
5772 7021 9424
6th Prize Rs.50/-
0003 2157 3839 4958 6475 7899 8975
0074 2341 3890 5130 6499 7926 9018
0262 2716 4015 5558 6595 7981 9282
0322 2769 4115 5584 6865 8125 9334
0582 2860 4251 5628 6928 8166 9460
0642 3105 4263 5889 6937 8225 9513
0648 3131 4333 5935 7116 8666 9619
0820 3159 4335 5946 7121 8749 9759
1211 3351 4357 5997 7139 8771 9869
1228 3515 4386 6108 7516 8841 9922
1239 3595 4416 6112 7595 8856
1447 3632 4532 6269 7753 8905
1721 3643 4801 6314 7785 8934
1793 3714 4889 6364 7860 8937
2026 3838 4893 6432 7887 8962

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 638364
2nd Prize Rs.7000/- 73608
3rd Prize Rs.3500/-
16396 27692 38800 49479 49706
51287 62803 73866 84315 95125
4th Prize Rs.200/-
0126 0859 2382 3650 4229 5508 6548
7752 8498 9040
5th Prize Rs.100/-
0443 0534 0700 3421 4572 4579 6199
6427 8976 9865
6th Prize Rs.50/-
0301 2042 3999 4826 6042 7515 8993
0474 2312 4126 4874 6061 7540 9046
0483 2483 4135 4876 6157 7666 9088
0494 2749 4288 4939 6168 7704 9107
0587 2862 4351 4958 6281 7826 9126
0629 2949 4367 5136 6337 7996 9157
0731 3054 4476 5185 6450 8122 9713
0795 3222 4620 5190 6481 8340 9939
1119 3463 4635 5730 6519 8452 9968
1331 3484 4659 5756 6551 8464 9995
1764 3487 4682 5845 6807 8519
1880 3697 4756 5873 6817 8607
1886 3716 4757 5880 6910 8794
1894 3742 4789 5900 7067 8831
1991 3860 4807 6008 7091 8833

# ఎటు చూసినా భక్తజనమే! శివనామస్మరణే



శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త బృందం పోటెత్తారు. ఎటు చూసిన భక్త జనమే. శనివారం పాతిక వేల మంది దర్శనం చేసుకున్నట్లు ఆలయాధికారులు వివరించారు. ఆలయంలో ఓ వైపు భక్తుల సందడి మరో వైపు పవిత్రోత్సవాల ముగింపు చోటు చేసుకుంది. ఓ వైపు వారంతం. మరో వైపు పౌర్ణమి సందర్భంగా జనం పోటెత్తారు. ఆలయం అధికారికంగా అందించిన సమాచారం మేరకు పాతికవేల మంది దర్శనం చేసుకుంది.

**జనం జనం జనం**

తిరుపతి జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రం పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలిసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న ముక్కంటీశుని సన్నిధి శివనామస్మరణతో మార్మోగింది. ఎటు చూసినా భక్త జనంతో నిండింది. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. కొండనిండా జనం ఉండటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలి వచ్చారు.

ఉదయం 7గంటలకు రూ.1500ల సర్పదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులు మధ్యాహ్నం 9గంటల వరకు నిరీక్షించాల్సి వచ్చింది. ఆలయంలో భక్తుల సంఖ్య పెరగటంతో పసిబిడ్డలు, ముసలి వారి అవస్థలు వర్ణనాతీతంగా మారింది. భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో ఇఓ వికె సాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, మరో వైపు కంచుగడప వద్ద చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు సమీక్షిస్తూ అంతరాలయ దర్శనాన్ని రద్దు చేశారు. అంచనాలకు మించిన భక్తులు రావటంతో ఎప్పటికప్పుడు ఇఓ సమీక్షించుకుంటూ ఆలయంలోని తన ఛాంబర్ నుంచే ఆలయంలోపల ఉద్యోగులకు సూచనలిచ్చారు. రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, మహారాష్ట్రల నుంచి విశేష సంఖ్యలో భక్తులు కదలి వచ్చి హరహర మహాదేవుని దర్శించుకున్నారు. జిల్లాలోని పుణ్యక్షేత్రాలుగా తిరుమల, శ్రీకాళహస్తి, కాణిపాకం ప్రసిద్ధి చెందాయి. ఈ ఆలయాలకు దేశ నలుమూలల నుంచే కాకుండి విదేశీ భక్తులూ వస్తున్నా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తండోప తండాలుగా తరలి వస్తున్నారు. రెండు రోజులుగా తిరుమలేశుని దర్శనానికి భక్తులు తిప్పలు పడుతున్నారు. కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని దర్శించుకొనుటకు కనీసం రెండు రోజులు పడుతుంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం చేసుకుందామని భక్తులు కదలి వచ్చారు. రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలుకు క్యూలైన్లలో గంటలు కొద్ది నిరీక్షించాల్సి వచ్చింది. క్యూలైన్లలో భక్తులకు కనీస సదుపాయాలు లేకుండా ఇబ్బందులు పడే బదులు తిరుమలలో లా సెల్లార్లు ఏర్పాటు చేస్తే బయటే భక్తులకు కనీస సదుపాయాలు అందించే అవకాశం ఉంటుందని భక్తులు సూచిస్తున్నారు. వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చేభక్తులు ఇబ్బంది పడకుండా సుదర్శనం కోసం ఆలయ ఇఓ, సిబ్బంది సేవలు అభినందనీయం. క్యూలైన్లలోనూ గేట్ల వద్ద సిబ్బంది జవాబుదారి తనంతో పని చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్లలో నిరీక్షించకుండా వేగంగా దర్శనం చేయించారు. సాయంత్రం రాహుకేతుదోష నివారణ మండపాల వద్ద భక్తులు బారులు తీరి కనబడ్డారు.

**సుదర్శనానికి ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం ఆలయాధికారుల అంచనాలకు మించిభక్తులు రావటంతో ఏర్పాట్లలో సిబ్బంది తలమునకలయ్యారు. అయితే శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సూచనలతో పలు సంస్కరణలు చేపట్టారు. ఇవి సత్ఫలితాలనిస్తున్నాయి. రాహుకేతుదోష నివారణ పూజలు రూ.1,500టిక్కెట్లు కొనుగోలుచేసి పూజలు జరుపుకునే భక్తులకు సుదర్శనం కోసం సమీక్షించారు. వచ్చిన భక్తులు నిరాశ చెందకుండా ఏర్పాట్లు, శిఖర దర్శనం, స్వామి అమ్మవార్ల ఆలయాల వద్ద దర్శనం ఏర్పాటు చేశారు. రూ.200ల టిక్కెట్లు 1586 రూ.50ల టిక్కెట్లు 2287 విక్రయించారు. రాహుకేతుదోష నివారణ పూజలు రూ.500ల టిక్కెట్ల ద్వారా 2862 పూజలు జరిపించుకున్నారు. రూ.750 టిక్కెట్లు కొనుగులో చేసి 1306 పూజలు, రూ.1500ల టిక్కెట్లు ద్వారా 323 రూ.2500లటిక్కెట్లు 266 పూజలు, రూ.5వేల టిక్కెట్లు 85 మంది పూజలు జరిపించుకున్నారు.




ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆత్మహత్యల నివారణపై మాట్లాడుతున్న ఎస్పీ శర్మ

## మనోనిబ్బరంతో ముందుకు సాగండి : ఎస్పీ

### ఏలూరులో ఆత్మహత్య నివారణ దినోత్సవ ర్యాలీ

**ప్రభాతవార్త-ఏలూరు:** క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో తనువు చాలించకుండా మనో నిబ్బరంతో బ్రతికి అనుకున్న లక్ష్యాలను అధిగమించిన నాడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఏలూరు జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. ఆత్మహత్యలుచేసుకోవాలనుకునే వ్యక్తులు గాని, మహిళలుగాని ఒక్కసారి వారి కుటుంబ సభ్యుల గురించి కూడా పునరాలోచించుకోవాలని సూచించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏలూరులోని ఇండియన్ సైకియాట్రిక్ సంస్థ, ఏపి పోలీసు విభాగం సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రం ఆసుపత్రి సైకియాట్రిక్ పిజి విద్యార్థులు, ఏలూరు జిల్లా మానసిక వైద్యుల అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన ఆత్మహత్య నివారణ దినోత్సవ ర్యాలీని ఎస్పీ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. జోరువానలో సైతం పోలీసులు, వైద్యులు కలిపి నగర పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అనంతరం పోలీస్ క్వార్టర్స్‌లో గల పెరేడ్ గ్రౌండ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకోవాలనే వ్యక్తులకు జీవితం విలువ తెలియజేసి వారికి బ్రతకాలనే ఆశ కల్పించే విధంగా ప్రతీ ఒక్కరూ మద్దుతు ఇవ్వాలని కోరారు. నిరాశ, నిస్పృహలతో వుంటూ ఎప్పటికప్పుడు జీవితంపై విరక్తి చెందే మాటలతో ఆత్మహత్య వైపు ప్రేరేపిస్తున్న వారికి తామున్నామనే భరోసా కల్పించి వారికి జీవితంపై అవగాహన కల్పిస్తే క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల నుండి వైదొలిగే అవకాశాలు ఎక్కువగా వుంటాయన్నారు. మానసిక క్షోభకు, లేదా ఇతరత్రా మానసిక వేధనలకు గురవుతూ అంతర్గతంగా మధనపడుతున్న వ్యక్తులుగాని, మహిళలుగాని ఎటువంటి ఆత్మహత్య నిర్ణయాలు తీసుకోకుండా మానసిక వైద్య నిపుణులను సంప్రదిస్తే వారు మంచి సూచనలు, సలహాలు అందించి జీవితం అందంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన అవగాహన కల్పిస్తారన్నారు.

సమస్యలతో పోరాడుతున్న వ్యక్తులు లేదా మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని అప్పుడు విజయాలు సొంతం అవుతాయన్నారు. ప్రతీ సమస్యకు ఆత్మహత్య ఒక్కటే మార్గం కాదని, ఎంతో మంది మేధావులు, పారిశ్రామిక వేత్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నేడు అందరికీ ఆదర్శంగా నిలిచారనేవిషయాన్ని అందరూ గమనించాలని చెప్పారు. మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు చేసుకోవాలనుకునే ఆలోచన మానుకోవాలని, ఇందుకోసం ప్రజలకు అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యంతో 2003వ సంవత్సరంలో ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివె న్షన్‌ను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ)తో కలిసి స్థాపించిందన్నారు. ఈసందర్భంగా ఆత్మహత్య నివారణకోసం అందరితో ప్రతిజ్ఞ చేయిం చారు.

## పూల వ్యాపారి హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

**ప్రభాతవార్త-ఏలూరు:** పూల వ్యాపారంలో నష్టం వాటిల్లుతుందనే ఉద్దేశ్యంతో ఒక వ్యక్తిపై ఉద్దేశ్య పూర్వకంగా దాడి చేసి మృతికి కారకులైన నలుగురు వ్యక్తులను టు టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏలూరు డిఎస్పీ జివి.పైడేశ్వరరావు చెప్పారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరంలోని కొత్తపేట ప్రాంతంలో బోను నాగేశ్వరరావు, పూతి ఆంజనేయులు, బుర్లవారివీధికి చెందిన చల్లా మణికుమార్ అలియాస్ మణికంఠ, గాడివారి వీధికి చెందిన రెళ్ల విజయ్ కుమార్‌లు కలిసి పూల వ్యాపారం నిర్వహిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా వీరి మధ్య వ్యాపార లావాదేవీల కారణంగా సక్యత దెబ్బతినడంతో మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. ఈ తరుణంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంలో వీరి ముగ్గురి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో దీంతో ఎలాగైనా విజయ్ కుమార్ అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సెప్టెంబర్ 3వ తేదీన రాత్రి 10.30 గంటల సమయంలో బోను నాగేశ్వరరావు, మణికుమార్ వీరి స్నేహితులైన గాడివారివీధికి చెందిన పూతి ఆంజనేయులు, లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న గాడివారివీధికి చెందిన గాడి అశోక్ కుమార్, బోను దుర్గారావులు గాడివారి వీధిలో గల గౌరీ పరమేశ్వరి ఆలయం వద్ద అందరూ మద్యం సేవిస్తున్న సమయంలో అటుగా వస్తున్న విజయ్ కుమార్‌ని అడ్డుకుని అతనితో ఘర్షణకు దిగి నాగేశ్వరరావు అనే వ్యక్తి ప్రక్కనే వున్న బడ్డీ కొట్టు తాళంతో విజయకుమార్ తల వెనుక భాగంలో కొట్టాడు. అనంతరం మణికుమార్ అదే తాళం కప్ప తీసుకుని విజయ్ కుమార్ తలపై, ముఖంపై విచక్షణారహితంగా దాడిచేశాడు. తర్వాత పూతి ఆంజనేయులు, అశోక్ కుమార్, దుర్గారావులు చేతులు పట్టుకుని విజయ్ కుమార్‌ను ఇష్టానుసారంగా దాడిచేసి పరారయ్యారు. దీంతో విజయ్ కుమార్ ఆ దెబ్బలతోనేఇంటికి చేరుకుని అపస్మారకస్థితిలో ఇంటి ముందు పడివుండటాన్ని గమనించిన భార్య వెంటనే చికిత్సనిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించింది. అనంతరం రంజన ఫిర్యాదు మేరకు టు టౌన్ సిఐ డివి.రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ జ్యోతి బసు పర్యవేక్షణలో ఏఎస్ఐ అర్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విజయ్ కుమార్ మృతి చెందాడు. దీంతో కేసును హత్య కేసుగా మార్పు చేసి జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ ఆదేశాల మేరకు డిఎస్పీ పైడేశ్వరరావు పర్యవేక్షణలో టు టౌన్ సిఐ రమణ దర్యాప్తు వేగవంతం చేశారు.



## భారీ గణనాథునికి గండం!

### విగ్రహం కూలిపోతుందేమోనన్న ఆందోళనలో పోలీసులు

**గాజువాక (విశాఖపట్నం), సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలుగు రెండు రాష్ట్రాల్లో అతి పెద్ద వినాయకుడిగా వార్తల్లోకి ఎక్కిన గణనాధుడికి గండం ఏర్పడిందనే చెప్పాలి. గాజువాకలో ఎస్‌వీ ఎంటర్‌టైనర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 89 అడుగుల భారీ వినాయకుడు విగ్రహం కూలిపోతుందనే ఆందోళనలో ఆర్అండ్‌బీ అధికారులను తనిఖీ చేయాలని పోలీసులు కోరారు. దీంతో తనిఖీలు చేపట్టిన ఆర్అండ్‌బీ అధికారులు కూలిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని వెంటనే నిమజ్జనం చేయాలని ఉత్సవ కమిటీకి తెలిపారు. ముందస్తు నిమజ్జనానికి తొలుత నిరాకరించిన ఉత్సవ కమిటీ సోమవారం మధ్యాహ్నం నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. రోజూ వేలాది భక్తులు దర్శనాలకు వస్తున్న నేపథ్యంలో ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నట్టు పోలీసులు ఆందోళన చెందుతున్నారు. ఏక్షణం అయిన ఇబ్బంది కలిగే అవకాశం ఉందని కావున 100 మీటర్ల లోపు ఎవరినీ అనుమతించవద్దని పోలీసులు హెచ్చరించారు.

## తప్పిపోయిన బాలుడు సురక్షితంగా తల్లిఒడికి

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన ఉత్తరభారత దేశానికి చెందిన కుటుంబంనుంచి బాలుడు తప్పిపోయాడు. తిరుమలలోని ఏఎన్‌సి ప్రాంతంలో ఒంటరిగా తిరుగుతుండటంతో అక్కడి స్వీపర్ లత శనివారం గమనించారు. బాబు విషయాన్ని ఏఎన్‌సి విచారణ కార్యాలయం సిబ్బందికి, విజిలెన్స్ సిబ్బందికి తెలిపారు. ఈ విషయాన్ని ప్రసారసాధనాల ద్వారా తెలియజేయడంతో తల్లి దండ్రులు బాబు ఆధారాలు చెప్పి, ఫోటో చూపడంతో బాబును సురక్షితంగా అప్పగించారు. బాబుకు మతిస్థిమితం లేదని, బాబుకు జబ్బు నయం కావాలనే తల్లిదండ్రులు వెంకన్న దర్శనానికి వచ్చారని చెప్పారు. బాబును అప్పగించిన టిటిడి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీవారి ఆశీస్సులతో మునుగోడు ఎన్నికల్లో..

### యుగతులసీ చైర్మన్ శివకుమార్

**తిరుమల, సెప్టెంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రం మునుగోడులో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో మునుగోడుకు 30హామీల పేరుతో మేనిఫెస్టోను విడుదల చేశారు. యుగతులసీ ఫౌండేషన్ చైర్మన్ ,యుగతులసీ పార్టీ నేత కె.శివకుమార్ అనుచరులతో కలసి శనివారం తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఎన్నికల్లో ఆ ప్రాంత ప్రజలకు మా పార్టీ గెలిస్తే అమలుచేయనున్న మంచి పథకాలు, సమగ్ర అభివృద్ధికి చేపట్టనున్న కార్యాచరణ, గోమాత విశిష్టత గురించి వివరించేలా మేనిఫెస్టోను ఆలయం ముందు విడుదల చేశారు.

## శ్రీవారి ఆలయం బంగారుతాపడంపై నిర్ణయం!

### త్వరలో ముంబైలో ఆలయనిర్మాణానికి భూమిపూజ : టిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన ఆలయం బంగారుతాపడం పనులకు సంబంధించి విధివిధానాలపై ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఆగమపండితులు అధ్యయనం చేస్తున్నారని, రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తామని, ఆలయ ప్లాన్‌కు ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లభించిన తరువాత ఆలయ నిర్మాణానికి ఈ వైదిక కార్యక్రమం చేపడతామన్నారు. శనివారం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం అనంతరం ఇఓ ఏవి ధర్మారెడ్డి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మంతో కలసి మాట్లాడారు. నవీముంబైలో ఇప్పటికే ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగాల్సి ఉన్నా, మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమికి నిబంధనల ప్రకారం లీజు పొంది స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ స్థలం



సముద్రతీరంలో ఉండటంతో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సిఆర్‌జడ్)అనుమతి అవసరం అయ్యిందని అన్నారు. ఇందుకోసం దరఖాస్తుచేశామని, అనుమతి రాగానే ఆలయ నిర్మాణానికి సానుకూలమవుతుందన్నారు. తిరుమలలో ఈనెల 28వతేదీ పరకామణి నూతన భవనాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని, ఆధునిక వసతులతో ఏర్పాటుచేశామన్నారు. ఈ భవనంలో కానుకల లెక్కింపును భక్తులు చూసేందుకు వీలుగా రెండు వైపులా అద్దాలు ఏర్పాటుచేశామని ఇఓ తెలిపారు. శ్రీవారి ఆలయం నుంచి హుండీలను బ్యాటరీ కార్లద్వారా పరకామణి భవనానికి తరలిస్తామని చెప్పారు. కానుకలు లెక్కించేందుకు సిబ్బంది క్రింద కూర్చోవాల్సిన అవసరం లేకుండా టేబుళ్ళు, కుర్చీలు ఏర్పాటుచేశామని తెలిపారు. ఇక్కడ కానుకలు భద్రపరిచేందుకు వీలుగా స్ట్రాంగ్ రూమ్‌లు నిర్మించామన్నారు. నాణేలను వేరుచేసేందుకు 2.50కోట్ల రూపాయలతో కాయిన్స్ ఆటోమేటిక్ సెగ్రిగేషన్ మిషన్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఆ తరువాత మరోయంత్రం సాయంతో లెక్కింపు, ప్యాకింగ్ చేస్తామని తెలిపారు. సిబ్బంది కోసం మరుగుదొడ్లు, ఇతర అన్ని సౌకర్యాలు నూతన పరకామణి భవనంలో కల్పించామని చెప్పారు. ఈ నూతన భవనంలో కార్యకలాపాలు మొదలైన తరువాత ఆలయంలోపల ఉన్న పరకామణి స్థలాన్ని ఖాళీచేసి భక్తులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. 23కోట్ల రూపాయలు విరాళంతో దాత సహకారంతో నిర్మించిన నూతన పరకామణి భవనంలోనే దాతల విభాగం కూడా ఏర్పాటుచేస్తామని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. శ్రీవాణిట్రస్ట్‌పై వస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఇఓ విజ్ఞప్తి చేశారు.

## రికార్డుస్థాయిలో వెంకన్న హుండీ ఆదాయం

**తిరుమల,సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి నెలవారీ హుండీ ఆదాయం మరోసారి రికార్డుస్థాయిలో చేకూరింది. గడచిన ఆగస్టునెలకు సంబంధించి స్వామివారి హుండీ ద్వారా 140.34కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది.

కరోనా వైరస్ ప్రభావం లేకపోవడంతో గత ఆరునెలలుగా టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. ఇదివరకు తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే నమోదుకాని హుండీ ఆదాయం గడచిన ఆరునెలలుగా అత్యధికంగా రెట్టింపవుతోంది. గత మేనెలలో 130.29కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.46కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. వరుసగా వడ్డీకాసుల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం 120-140కోట్లరూపాయలవరకు చేకూరుతోంది. గతనెలలో 22రోజుల హుండీ ఆదాయం అప్పటికే 100.1కోట్లరూపాయలు లభించిన విషయం విదితమే. గత మార్చినెలలో హుండీ ద్వారానే 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌నెలలో 127.05కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. ఏకంగా వడ్డీకాసులవెంకన్నకు రానున్న మూడు నాలుగునెలలు కూడా కీలకమే

# ముగిసిన పవిత్రోత్సవాలు

## మిగిల్చిన భక్తి భావం



పవిత్రోత్సవాల ముగింపు సందర్భంగా ఆశీర్వదిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఐదురోజుల పాటు భక్తి భావంతో, శాస్త్రోక్తంగా, స్థానిక ఆచారం మేరకు నిర్వహించిన ప్రాయశ్చిత హోమాలు, పూజలు శనివారంతో ముగిసాయి. ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు వారంతపు భక్తుల తాకిడి మరో వైపు పవిత్రోత్సవాల ముగింపు పూజలతో కిట కిట లాడింది. వేదపండితుల వేద మంత్రాలతో పునీతమైంది. ఐదు రోజుల పాటు ఆలయంలో నిర్వహించిన పూజల్లో క్రమం తప్పక ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పాల్గొన్నారు. ఒక రోజు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి హాజరయ్యారు. అయితే పూజలు పవిత్రోత్సవాలను దగ్గరుండి నిర్వహించాల్సిన ఇఓన మాత్రం మొక్కుబడిగా పాల్గొనటం చర్చనీయాంశంగా మారింది. ముగింపు కార్యక్రమాలకు కూడా ఇఓ గైరు హాజరు కావటం గమనించదగ్గ విషయమని పలువురు వ్యాఖ్యానించారు.

**శాస్త్రోంగా కార్యక్రమాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిఏటా పవిత్రోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. ఆలయంలో పూజా పరంగా కానీ, సేవల్లో నిత్యకార్యక్రమాల్లో ఏదైనా తెలిసి తెలియక జరిగిన తప్పిదాలకు నివృత్తిగా 'ప్రాయశ్చిత' పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ఐదు రోజులపాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారంతో ముగిసాయి. ఉదయం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలంకార మండపంలో పవిత్రాలను తీసుకొని ఆలయంలోపల ప్రదక్షిణ జరిపారు. భక్తులు హరహర మహాదేవ అంటూ స్తుతిస్తుండగా పవిత్రాలను ఊరేగించారు. పరివార దేవతలకు పవిత్రాలను ఆలయ అభిషేక గురుకుల్ వరదా గురుకుల్ సమర్పించారు. తరువాత యాగశాల వద్ద ఆలయ ప్రధాన దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ సారధ్యంలో యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలను ఉద్వాసన చేసారు. ఆ నీటితో స్వామి అమ్మవార్లను అభిషేకించారు. తరువాత యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమాల్ని నిర్వహించారు. ఆలయంలో పని చేసే అధికారులు, వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, కార్యాలయ సిబ్బంది, ధర్మకర్తల మండలి చైర్మెన్‌తో పాటు సభ్యులకు పవిత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించామన్నారు. ఇక్కడ జరిగే ఏసేవల్లో పవిత్రత ఎంతో అవసరం అన్నారు. భక్తులకు స్వామి అమ్మవార్ల వివిధ సేవలు అందించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ బోర్డు సభ్యులు మున్నారాయల్, జయశ్యాం రాయల్, కొండూరు సునిత, పసల సుమతి, రమాప్రభ, మల్లికార్జున్ గౌడ్, ఎంపి.శ్రీదేవి, చింతామణి పాండు, నీలా, పార్టీ నాయకులు మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, నరసింహాలు, పిఎం చంద్ర, సూరాగారి సురేష్, గణేష్, హరినాయుడు, శేఖర్, నరసింహులు, ధన, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాత్రికుల వసతి సముదాయాల్లో మరుగుదొడ్లు అపరిశుభ్రం

### 'డయల్ యువర్ ఇఓ'లో భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు కొండపై గదులు దొరకడంలేదని, ఆన్‌లైన్‌లో ముందుగా బుక్‌చేసుకోవాలనుకున్నా గదులు లేవని పలువురు భక్తులు అసహనం చెందారు. అంతేగాక తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయాలు(పిఎసి)లో మరుగుదొడ్ల నిర్వహణ అపరిశుభ్రంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టమెంట్లనుంచి క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించే సమయంలో తోపులాట జరుగుతోందని, ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్లు కలిగివున్నా ఎక్కువ సమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని అన్నారు. శనివారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగిన 'డయల్ యువర్ ఇఓ' కార్యక్రమంలో పలువురు భక్తులు పలు సమస్యలు, సూచనలు తెలిపారు. భక్తులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సంయమనంతో సమాధానమిచ్చారు. విశాఖపట్నం నుంచి నర్సింగారావు, పలమనేరునుంచి శ్రీహరి మాట్లాడుతూ తిరుమలలో వసతి గదులు దొరక్క ఇబ్బందిపడుతున్నామని, ఆన్‌లైన్‌లో కూడా గదులు దొరకడం లేదని, పిఎసిలలో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నలకు ఇఓ ధర్మారెడ్డి స్పందిస్తూ తిరుమలలో వసతి గదులు పరిమితంగా ఉన్నందున ,భక్తులందరికీ వసతి కల్పించడం వీలు లేదు. ఆన్‌లైన్‌లో 50శాతం గదులు ఉంచాము. అధిక రద్దీ కారణంగా గదులు రోజుకు రెండుమూడు సార్లు కేటాయించడం జరుగుతోందన్నారు. తమిళనాడునుంచి మారిముత్తు మాట్లాడుతూ గత మూడునాలుగునెలలుగా భక్తుల లైన్లు అధిక దూరం ఉంటున్నాయని, ప్రత్యేకదర్శనం టిక్కెట్లు తీసుకున్నా ఎక్కువసమయం దర్శనానికి వేచివుండాల్సి వస్తోందని, క్యూలైన్లలో తోపులాట ఎక్కువగా ఉందని ఫిర్యాదు చేశారు. దీనిపై సమాధానంగా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తిరుమలకు భక్తులు రద్దీ



అధికంగా వుందని, 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు వైకుంఠం-1 ద్వారా, సర్వదర్శనం భక్తులు వైకుంఠం 2 ద్వారా ఆలయంలోనికి ప్రవేశిస్తారన్నారు. అధికసమయం బయట ఉన్న భక్తులకు దర్శనం చేయించడానికి రెండు లైన్లు వైకుంఠం 1లో కలుస్తాయన్నారు. హైదరాబాద్‌నుంచి శ్రీహరి మాట్లాడుతూ తిరుమల ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా వున్నపుడు భక్తులను ధ్వజస్తంభానికి కుడివైపు నుంచి ఆలయంలోనికి పంపిస్తున్నారని, దీనివల్ల అప్రదక్షగా వెళ్లి స్వామివారిని దర్శించుకోవలసి వస్తోందని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రశ్నకు ఇఓ సమాధానంగా ఎడమవైపు నుంచి భక్తులను అనుమతించేలా చూస్తామన్నారు. ఆదోని నుంచి వీరన్న మాట్లాడుతూ అన్నప్రసాదం భవనంలో అన్నప్రసాదం వడ్డించే విధానంలో మార్పుచేయాలని, అన్నం వృధా కాకుండా చూడాలని కోరారు. ఇందుకు ఇఓ సమాధానంగా తిరుమలలో రోజుకు లక్షమందివరకు భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్నామని, అన్నం వృధాకాకుండా చూస్తామని తెలిపారు. వరంగల్‌నుంచి వినయ్ మాట్లాడుతూ యాదాద్రిలో అభివృద్ధిచేసినట్లు తిరుమలలో కూడా చేయండని కోరారు. ఈ ప్రశ్నకు ఇఓ ధర్మారెడ్డి స్పందిస్తూ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా తిరుమలలో సౌకర్యాలు టిటిడి కల్పించింది. తిరుమలలో లేనివి యాదాద్రిలో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి ఏదేని ఉంటే పరిశీలిస్తామన్నారు.

# వర్షాలు, ఎండలతో అతలాకుతలం

దేశ వ్యాప్తంగా ఈ ఏడాది భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అతివృష్టి, అనావృష్టి వంటి విభిన్నమైన పరిస్థితులతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వర్షం అనే మాట వింటేనే భయపడే పరిస్థితి నెలకొంది. మరికొన్ని చోట్ల వర్షాలు లేక ప్రజలు,పశువులు అల్లాడుతున్నాయి. దేశంలోని ఉత్తర, ఈశాన్య రాష్ట్రాలు కుంభవృష్టి వర్షాలతో ఉధృతమైన వరదలతో కకావికలమైపోతున్నాయి.లక్షలాది మంది వరదల కారణంగా నిరాశ్రయులవుతున్నారు.ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజనులో కొన్నిచోట్ల తక్కువగాను వర్షాలు కురుస్తూ వాతావరణంలో అనూహ్యమైన మార్పులు సంభవిస్తున్నాయి. హఠాత్తుగా కుంభవృష్టి పడుతోంది. ముఖ్యంగా హైదరాబాద్, బెంగుళూరు, బొంబాయి వంటినగరాల్లో వర్షాలు అంటేనే ప్రజలు వణికిపోతున్నారు.చాలా ప్రాంతాలు ఒక్క రోజులోనే నీట మునుగుతున్నాయి. హైదరాబాద్లో అయితే చిన్నపాటి వర్షం వచ్చినా చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఈ పరిస్థితుల్లో మరోసారి వర్షాలు పలు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆకాశానికి చిల్లుపడిందా అన్నట్లుగా వివిధ నగరాలు, ప్రాంతాలు భారీ వర్షాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.ఇంకొన్ని ప్రాంతాల్లో మబ్బులన్నీ ఆవిరై పోయి ఆకాశం వంక ఎదురుచూస్తున్నారు. వీటి ప్రభావం వ్యవసాయరంగంపైన్నే తీవ్రంగా చూపుతోంది. నాట్లు వేసిన సాగు విస్తీర్ణం తగ్గింది. ఇందువల్ల ప్రధానంగా వరి,గోధుమ వంటి ఆహార ధాన్యాల ఉత్పత్తిపై తీవ్రప్రతికూలం ఏర్పడి వాటికి కొరత ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమైంది. ఈ నేపథ్యంలో గోధుమలు,నూకల ఎగుమతిని కేంద్రం నిలిపివేసింది. ఇక ఆసియా దేశాల పరిస్థితి చూస్తే వందేళ్లలో కనీవినీ ఎరుగని రీతిలో వరదలు విరుచుకుపడుతున్నాయి. ఇంకో వైపు విపరీతమైనవేడి గాలులు జీవనదులను ఆవిరి చేసి నీళ్లనుమాయం చేయడంతోభూమిఅంతటా బీటలువారాయి. ఈ విపరీత ధోరణులకు కారణం వాతావరణంలోని అనూహ్యమార్పులే.

**సిహెచ్ వి వి రఘుబాబు**

జూన్ నెలలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు కొన్ని రాష్ట్రాల్లో అత్యధిక వర్షపాతాన్ని నమోదు చేయగా, మరికొన్ని రాష్ట్రాల్లో దాని ప్రభావం కనపించ లేదు. నైరుతి రుతుపవనాలు ఈ నెలలో తిరోగమనం ప్రారంభిస్తుండగా, ఈశాన్య రుతుపవనాల సీజన్ మొదలు కానుంది. ఈ సారి నైరుతి రుతుపవనాలు ముందే తిరోగమనించే అవకాశాలు ఉన్నాయనేది భారత వాతావరణ శాఖ అంచనా. ఈ నైరుతి రుతుపవనాల సీజనులో ఇప్పటి వరకూ వర్షపాతం భారీ లోటును నమోదు చేసింది. ఇది దీర్ఘకాలిక సగటు కంటే 24శాతం తక్కువ. 12 ఏళ్లలో ఇదే అత్యల్పం కావడం విశేషం. 2009 సంవత్సరం తర్వాత ఇదే అత్యల్పం. నైరుతి రుతుపవనాల సీజన్ జూన్ 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో జూన్ నెలలో 10 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైనా, తదుపరి జూలై,ఆగస్టు నెలల్లో వరుసగా 7.24 శాతం లోటును నమోదు చేసింది. దేశంలోనే మణిపూర్, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, బీహార్, హర్యానా, ఢిల్లీ, హిమాచల్ప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షపాతంలో భారీ లోటు ఏర్పడింది. అలాగే అరుణాచల్ప్రదేశ్,అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర,మిజోరం, సిక్కిం, ఒడిస్సా,ఉత్తరాఖండ్, పంజాబ్, జమ్మూకశ్మీర్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్ఘడ్, తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాల్లో లోటు వర్షపాతం ఏర్పడింది. ఫలితంగా నైరుతి రుతుపవనాలలో ఇప్పటివరకూ అత్యధిక అసమాన వర్షపాతం వరి, ఇతర పంటల సాగుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో వరిసాగు విస్తీర్ణం 38 లక్షల హెక్టార్లకు తగ్గిందనేది కేంద్ర గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఖరీఫ్ సీజనులోనే భారతదేశంలో ఎక్కువ వరి ఉత్పత్తి అవుతుంది. 80శాతం వరి ఉత్పత్తి ఒక్క ఖరీఫ్ సీజను నుంచే వస్తుంది. అయితే ఈ సీజనులో కొన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాలు,వరదలు ప్రజలను ముప్పుతిప్పలు పెడుతుండగా, మరికొన్ని రాష్ట్రాల్లో భారీగా లోటు ఏర్పడి చాలా అధ్వాన్న పరిస్థితులు ఏర్పడటంతో బియ్యం ఉత్పత్తి నష్టం 10 మిలియన్ టన్నులు వరకూ ఉండవచ్చని అంచనా. ముఖ్యంగా పశ్చిమబెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో వరినాట్లు 25 లక్షల హెక్టార్లు తక్కువగా పడ్డాయి.

వర్షాల కారణంగా గత ఆరేళ్లుగా దేశంలో పంటల దిగుబడి చాలా బాగుంది. అయితే ప్రస్తుతం ఏర్పడిన వాతావరణ పరిస్థితులు ఈ ఏడాది ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే మే నెలలో ఉష్ణోగ్రతల కారణంగా గోధుమ పంటపై ప్రభావం చూపింది. గోధుమలను ఇతర దేశాలకు ఎగుమతి చేయడాన్ని బ్యాన్ చేసిన కేంద్రం తాజాగా నూకల ఎగుమతులను కూడా నిషేధించింది. మరోపక్క తూర్పు మధ్య, పశ్చిమ మధ్య



బంగాళా ఖాతంలో అల్పపీడనం దేశంలోని వివిధ రాష్ట్రాలను బెంబేలెత్తిస్తోంది. ఐటీ నగరం బెంగుళూరును ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు కుదిపేస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు నగరం జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఒక్కసారిగా కుండపోత వానలు కురవడంతో ఇప్పుడు బెంగుళూరు మహానగరం పరిస్థితి తేరుకోలేని దెబ్బతింది. ప్రశాంతంగా ఉండే మహానగరం ఇప్పుడు భయానక పరిస్థితులు ఏర్పడి ఇది ఐటీ సిటీనేనా అని అందరూ ప్రశ్నించేలా మారిపోయింది. కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు పోటెత్తుతుండటంతో జనజీవనం అతలాకుతలమైంది. గత కొన్ని రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండడంతో ప్రాణ, ఆస్తినష్టం సంభవించింది. దీనికి తగినట్లుగా వరదలు ముంచెత్తడంతో బెంగుళూరు హోటళ్లలో గదుల టారిఫ్లు అమాంతం ఆకాశాన్నంటుతున్నాయి. ఐటీ హబ్లో వరదలు, నీటి ఎద్దడి కారణంగా అనేక కుటుంబాలు హోటళ్లకు మకాం మర్చడమే ఈ డిమాండ్కు కారణం. అపార్ట్మెంట్లు, ఇళ్లకు నీటి సరఫరా, విద్యుత్ నిలిచిపోవడంతో ప్రజలు పడే అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ జలవిలయం నుండి జనం తేరుకునేందుకు మరికొంత కాలం పట్టే అవకాశం ఉంది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇదే సమయంలో దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కూడా అలానే పరిస్థితి ఉంది. వర్షాలతో ట్రాక్లపై వరద నీరు చేరడంతో సబర్బన్ రైలు సర్వీసులను సైతం నిలిపివేశారు. భాగ్యనగరం హైదరాబాద్ భారీ వర్షాలతో జలమయం అయింది. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరగంట వర్షానికే హైదరాబాద్ మహానగరం అల్లాడుతోంది. రోడ్లపైకి వరద, ఇళ్లలోకి బురద చేరడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.నగరంలోని వివిధ ప్రాంతాల్లో జోరువానలు కురవడంతో రహదారులపైకి వరద నీరు రావడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఇళ్లలోకి చేరడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారుల పైకి వరద నీరు చేరడంతో వాహనదారులు అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కారణంగా గణనాథుల నిమజ్జనం తీవ్ర ఆలస్యం అవుతోంది. ఉస్మాన్ సాగర్, హిమయత్ సాగర్ జంట జలాశయాలకు వరద నీరు భారీగా చేరుతోంది. దీంతో అధికారులు జంట జలాశయాల రెండు గేట్లు ఎత్తి వరద నీటిని మూసీలోకి వదులుతున్నారు. నైరుతి రుతుపవన కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రధానంగా తెలంగాణలో సాధారణం కంటే మించి 46 శాతం వర్షపాతం ఎక్కువగా రికార్డయింది. రాష్ట్ర సగటుజూన్ 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ 638.2మిల్లీ మీటర్ల వర్షపాతానికి గాను 929.8 మిల్లీ మీటర్లు కురిసింది. రాష్ట్రంలోని ఏ జిల్లాల్లోనూ లోటు వర్షపాతం నమోదు కాకపోవడం విశేషం. అత్యధికంగా నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,కరీంనగర్, రంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణ్పేట్ జిల్లాల్లో అత్యధికంగా వర్షపాతం రికార్డయింది. వీటిలో నారాయణ్పేట్లో సాధారణం మించి 78శాతం అత్యధికవర్షం కురిసింది. రాష్ట్రంలోని ఒకే ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రం సాధారణ వర్షపాతం నమోదుకాగా,మిగిలిన 25జిల్లాల్లో సాధారణంమించి వర్షాలు కురిశాయి. ఆంధ్రప్రదేశ్లోని ఎక్కువ ప్రాంతాల్లో సంతృప్తికరంగా వర్షాలు కురిసినా, కొన్నిచోట్ల వర్షాభావం నెలకొంది. రాయలసీమలో కొన్నిచోట్ల అతివృష్టి, మరికొన్నిచోట్ల అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరకోస్తాలో కూడా ఎక్కువ ప్రాంతాల్లో వర్షాభావంనెలకొంది. ఈ నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకూ రాష్ట్రవ్యాప్తంగా 306.1 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను 429.5 మిల్లీమీటర్లు నమోదైంది. అయితే కృష్ణా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల్లోమాత్రం సాధారణం కంటే 3 నుండి 8శాతం లోటు వర్షపాతం నెలకొంది. మొత్తం 679మండలాలకు 108 మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం రికార్డయిం ది.173 మండలాల్లో సాధారణం కంటే ఎక్కువ,328 మండ లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మరో 70 మండలాల్లో అతివృష్టి ప్రభావంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నెలకొంది. ●

# ఎదురీత!

తమిళనాడు

**ఎ.వి.వి ప్రసాద్**

కదలిక మొదలయింది. కాంగ్రెస్ దానికి పెట్టిన పేరు 'భారత్ జోడో'. రాహుల్ గాంధీ నాయకత్వంలో జరుగుతున్న సుదీర్ఘపాదయాత్ర. కన్యాకుమారిలో ప్రారంభమై, 12 రాష్ట్రాలలో కొనసాగి, చివరగా జమ్ము-కాశ్మీర్లో పూర్తవుతుంది. వచ్చే జనవరి 30గాంధీ వర్ధంతి రోజున యాత్రను ముగించాలన్నది కాంగ్రెస్ ప్రణాళిక. 150 రోజుల పాటు, 3,750 కిలోమీటర్ల మేర రాహుల్ ఈ పాదయాత్ర చేస్తారన్నమాట.మొత్తం యాత్ర పొడవునా వచ్చేవారు కొందరైతే, ఏరాష్ట్రానికి ఆ రాష్ట్రంలో యాత్రలో చేరేవారు మరికొందరు. ఇలా ఒక పెద్ద పరివారమే యాత్ర పొడవునా సాగుతూ వెళ్తుంది.పార్టీ ప్రాభవం దాదాపు పతనావస్థకు చేరుకున్న దశలో తిరిగి ఎంతో కొంత పరిస్థితిని మెరుగుపరచడానికి కాంగ్రెస్ ఈ కార్యక్రమం చేపట్టినట్లుగా కనిపిస్తుంది. వచ్చేలోక్సభ ఎన్నికలకు పార్టీ సమాయత్తం కావాలంటే,అందుకు కనిపించిన ఆయుధం ఈ పాదయాత్ర అనుకోవచ్చు. నిర్ణీతకాలానికి ఎన్నికలు జరుగుతాయనుకుంటే,2024ఎన్నికలకు ఇంకా దాదాపు 20 నెలల వ్యవధి ఉంది.ఈయాత్ర సాగేది ఓ ఐదునెలలు మాత్రమే.అంటే ఆ తర్వాత ఇంకా15నెలల వ్యవధి ఉంటుంది. ఆమధ్యలో మరో కార్యక్రమంఏదైనా చేపడతారా, లేక ఈ కార్యక్రమం ఫలితాల కోసం ఎదురుచూస్తారా అనేది ఇంకా తేలవలసి ఉంది. ఏదిఏమైనా జనంలోకి వెళ్లే కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టడమే ఆ పార్టీలో ఓ పెద్ద పరిణామంగా చెప్పవచ్చు. గతవారం ఏడవ తేదీన తమిళనాడులోని శ్రీ పెరంబుదూరులో గల రాజీవ్గాంధీ స్మారకం వద్ద తొలుత నివాళులు అర్పించి కన్యాకుమారిలో యాత్రకు శ్రీకారం చుట్టారు రాహుల్గాంధీ.సాధారణంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా అనడంనానుడి.కానీ రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా అంటూ కొత్త వరుస చేపట్టారు.ఇందులో ఏమైనాప్రత్యేకత ఉన్నదా? అనేది పరిశీలించవలసి ఉంది. కాంగ్రెస్కు మొదటి నుంచి సొంతరాష్ట్రంగా భావించే ఉత్తరప్రదేశ్ను కాదని, అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్గఢ్నూ వదిలేసి తమిళనాడులోని దేశం కొస అయిన కన్యాకుమారి నుంచే ఎందుకు రాహుల్ ఈ యాత్ర ప్రారంభించారన్నది పరిశీలిస్తే కాంగ్రెస్ వ్యూహం అర్థమవుతుంది. ప్రత్యర్థి అయిన అధికార బిజెపి బలహీనంగా ఉన్నది దక్షిణాదిలో గనుక అక్కడ బలపడితే తేలికగా సీట్ల సంఖ్య పెంచుకోవచ్చన్నది కాంగ్రెస్ ఆలోచన అయి ఉండవచ్చు.యాత్ర దక్షిణాదినుంచి ప్రారంభిస్తే, పరిస్థితులు అనుకూలంగా మారవచ్చని కూడా ఆ పార్టీ నేతలు భావించి ఉండవచ్చు. గతంలో చాలా పట్టు ఉన్నదక్షిణాదిలో,కాంగ్రెస్ చాలా బలహీనపడింది. ఒక్కరాష్ట్రంలోను అధికారంలో లేకపోగా, సీట్ల సంఖ్య కూడా బాగా తగ్గిపోయింది. తమిళనాట డిఎంకె మిత్రపక్షంగా ఉండడంవల్ల పరిస్థితి కొంత ఆశాజనకంగాఉన్నా, మిగిలిన నాలుగు రాష్ట్రాలలో కర్ణాటక మినహా పరిస్థితి చాలా విచారకరంగానే కనిపిస్తుంది. అందుకే పాదయాత్ర ప్రారంభానికి రాహుల్ తమిళనాడును ఎంచుకొని ఉండవచ్చు. అధికార డిఎంకె కాంగ్రెస్కు ఎప్పుడూ అనుకూలమే గనుక, లోక్సభ ఎన్నికలకు కొత్త ఫ్రంట్ ఏర్పడితే డిఎంకె, కాంగ్రెస్ ప్రధానపాత్ర వహించడానికి కూడా పనికివచ్చే విధంగా తమిళనాడును యాత్ర ప్రారంభానికి వారు ఎంచుకొని ఉండవచ్చు. ఈ రాష్ట్రంలో బిజెపిపరిస్థితి నామమాత్రమే గనుక పటిష్టంగాయాత్ర ప్రారంభించడానికి కూడా కాంగ్రెస్ తమిళనాడును ఎంచుకొని ఉండవచ్చు. ఆంధ్ర తెలంగాణలో కూడా బిజెపి నామమాత్రంగానే ఉన్నది గనుక ఈ రాష్ట్రాలలో మళ్లీబలపడితే అధికారంలోకి వచ్చినా, రాకపోయినా ఎంపిసీట్లు అదనంగా పెంచుకొనే అవకాశమైతే మాత్రం తప్పక కలుగుతుంది. కర్ణాటక, ఎపి, తెలంగాణలో సీట్లు పెరిగితే కాంగ్రెస్కు మొత్తంమీద పరిస్థితి మెరుగుపడుతుంది. ఈ అంచనాలతో వారు ప్రణాళిక రూపొందించి ఉండవచ్చు. 1984లో రాజీవ్ గాంధీ అఖండ విజయం సాధించడమే కాంగ్రెస్కు పూర్తి సంతృప్తికరమైన ఎన్నికలు.తర్వాత యుపిఏ కూటమిగా ఏర్పడి అధికారంలోకి వచ్చినా అది ముళ్లపై నడకగానే సాగింది.చివరికి అధికారం బిజెపి చేతుల్లోకి వెళ్లింది.అప్పటినుంచి నానాటికి తీసికట్టు తరహాలో కాంగ్రెస్ మరింత గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటోంది. కంచుకోట అయిన ఉత్తరప్రదేశ్ను పోగొట్టుకున్న తర్వాత గతమూడు దశాబ్దాలలో కాంగ్రెస్ దేశంలోని అన్ని రాష్ట్రాలను జారవిడుచుకొని ప్రస్తుతం రెండు రాష్ట్రాలలో మాత్రమే సిఎంలను కలిగిఉంది. లోక్సభలో కనీసం ప్రతిపక్షహోదాను కూడా కాంగ్రెస్ సాధించలేకపోయిందంటే ఎంత బలహీనపడిందో అర్థమవుతుంది. ఆ మేరకు బిజెపి బాగా పుంజుకొంది. తన పాత రాష్ట్రాలను కాంగ్రెస్ తిరిగి సాధించాలనుకొన్నా అది చాలాకష్టమైన ప్రయత్నమే అవుతుంది. అందుకు ఈ పాదయాత్ర ఎంతవరకు ఉపయోగపడుతుందో చూడాలి.దేశాన్ని సమైక్యం చేసేయాత్ర(భారత్జోడో)గా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నామకరణంచేసింది గనుక ప్రజలందరిని సమైక్యపరచే కృషిచేస్తుందనే భావించాలి. పార్టీలోంచి సీనియర్ నాయకులు ఇప్పటికే చాలా మంది జారిపోయారు.'వెటరన్' నాయకులు మాత్రమే ఎక్కువగా కనిపిస్తారు. వారికి ఇలాంటి పాదయాత్రలు చేసే శక్తి తక్కువ. అందువల్ల జాతీయస్థాయిలో తానే నడుంబిగించి పాదయాత్రకు సిద్ధమయ్యారు రాహుల్. ఇదిఎన్నికల కోసమే ఆయన ప్రారంభించారన్నది తెలుస్తోంది గనుక ప్రజలు ఎంతవరకు పార్టీని అక్కున చేర్చుకొంటారనే సందేహం కూడా వినిపిస్తోంది. వాలు ఉత్తరాది నుంచి దక్షిణాదికే.కానీ దక్షిణాది నుంచి ఉత్తరాదికి ఈదడం ఎదురీతే అవుతుంది.పార్టీని అట్టడుగు నుంచి రిపేరు చేయడం,బిజెపిని ఎదుర్కోవడం కూడా ఎదురీతే అని చెప్పాలి. ఈ ఎదురీతలో రాహుల్ ఎంతవరకు గట్టెక్కగలరనేది వేచి చూడాలి. ●



రాహుల్గాంధీ

# రాజరిక వ్యవస్థకు మరో రారాజు!

బ్రిటన్

**గన్ని మోహన్**

బ్రిటన్ రాజరిక వ్యవస్థలో ఒకశకం ముగిసింది. మరో శకం ప్రారంభం అయింది. 70 ఏళ్లపాటు బ్రిటన్ రాజరికవ్యవస్థకు ప్రతినిధిగా కొనసాగిన క్వీన్ ఎలిజబెత్2 పరమ పదించడంతో ఇపుడు బ్రిటన్ కొత్త రాజుగా ఎలిజబెత్ పెద్దకుమారుడు ఇప్పటివరకూ యువరాజుగా ఉన్న ప్రిన్స్ ఛార్లెస్ ఇకపై కింగ్ ఛార్లెస్3గా కొనసాగుతున్నారు. బాధ్యతలు చేపట్టినప్పటికీ అధికారికంగా ఒక ప్రత్యేక వేడుకగా నిర్వహించేందుకు కొంత వ్యవధి పడుతుంది. కొత్తగా పాలన పగ్గాలుచేపట్టిన బ్రిటన్రాజుకు ఇపుడు బ్రిటన్ సార్వభౌమత్వాన్ని పరిరక్షించడంతోపాటు ప్రపంచ దేశాలతో కొనసాగించే సంబంధాలు కీలకం అవుతాయి. రాజరికవ్యవస్థలో ఇప్పటివరకూ పెల్లుబుకిన ఆరోపణలు, కుంభకోణాలు, మంచి చెడులు కింగ్ ఛార్లెస్కు అనుభవైక వేద్యం అని చెప్పవచ్చు. బ్రిటన్లో రాజరిక వ్యవస్థ రాజ్యాంగ బద్ధం. రాణిలేదా రాజును అధినేతగా పరిగణించి పార్లమెంటులో నిర్ణయాలు ఆమె ఆమోదంతోనే అమలవుతుంటాయి. భారత్లో రాజులు, చక్రవర్తుల మాటలకు ఎలా విలువలుండేవో వందల ఏళ్లనుంచి బ్రిటన్లో రాణి లేదా రాజు మాటలే వేదవాక్కు. వారి మాటలే చట్టబద్ధ శాసనంగా అమలయ్యేవి. మనకు రాష్ట్రపతి ఎలా ఉంటారో అక్కడ బ్రిటన్రాజు లేదా రాణి కూడా అంతే.అయితే ఇపుడు బ్రిటన్లో కూడా ఈ పదవులు ఒక గౌరవప్రదమైన పదవులుగాను, అలంకారప్రాయంగాను మారిపోయాయనడంలో సందేహం లేదు. 1707 సంవత్సరంలో రాజరిక వ్యవస్థ పాలన అమలులోకి వచ్చింది. ఇంగ్లండ్ స్కాట్లాండ్ రాజ్యాలుగా ఏర్పడి తర్వాత రెండూ కూడా గ్రేట్బ్రిటన్గా విలీనం అయ్యాయి .1801 నుంచి కూడా ఐర్లాండ్ రాజ్యం కూడా యునైటెడ్ కింగ్డమ్ ఆఫ్ గ్రేట్బ్రిటన్ అండ్ ఐర్లాండ్గా రూపాంతరం చెందింది. కింగ్ జార్జ్2 ఈ విలీనం జరిగిన తర్వాత రారాజుగా వెలుగొందారు. అప్పటినుంచి ప్రపంచదేశాలను ఏలుతూ వచ్చిన బ్రిటన్ రాజరిక వ్యవస్థనుంచి కొన్ని దేశాలు స్వతంత్ర ప్రతిపత్తి దేశాలుగా ప్రకటించుకున్నాయి. కొన్నింటికి స్వేచ్ఛావాయువులు రాజరిక పాలకులే ప్రకటించారు. అటువంటి వాటిలో భారత్కూడా ఉంది. ఇపుడు 36కిపైగా ఉన్న కామన్వెల్త్దేశాల్లో ఐదింటికి చక్రవర్తులు విభిన్న రాయల్ భవనాలున్నాయి. సుమారుగా మిగిలిన వాటన్నింటికీ కూడా ఇపుడు కింగ్ ఛార్లెస్3 రారాజుగా వ్యవహరిస్తారు. కామన్వెల్త్ దేశాలకుసైతం ఆయనే అధిపతిగా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో రాజరిక వ్యవస్థకే సర్వాధికారాలున్నాయి. రాజు అయినా రాణి అయినా వారు చెప్పిందే వేదంగా నడిచేది. ఇప్పటికి కూడా ప్రజాసామ్యబద్ధంగా ఎన్నికలు జరిగినా సుదీర్ఘ ప్రణాళికతో ఎన్నికలు నిర్వహించుకున్నా ప్రస్తుతప్రధాని లిజ్ట్రస్కు బ్రిటన్రాణి ఆమోద ముద్ర పడినతర్వాతనే అమలుకు వచ్చింది. ప్రస్తుతం 15 దేశాలు కామన్వెల్త్దేశాలుగా కొనసాగుతున్నాయి. మొత్తం 15 మంది ప్రధానులను నియమించి, ఏడు దశాబ్దాలపాటు రాజరిక వ్యవస్థకు అన్నీతానై నడిపించిన క్వీన్ ఎలిజబెత్ స్థానంలో ఇపుడు బ్రిటన్రాజుగా కింగ్ ఛార్లెస్3 వచ్చారు. ఇక బ్రిటన్లో మారనున్న కరెన్సీ, ముద్రిత నాణేలు, పోస్టల్ స్టాంపులు మొత్తం మారతాయి. ఇకపై ఛార్లెస్ ముఖచిత్రంతో నాణేలు, కరెన్సీ నోట్లు ముద్రిస్తారు. 1952లో రాణిగా ఎలిజబెత్ పట్టాభిషేకం తర్వాత బ్రిటన్, కామెన్వెల్త్దేశాల్లో ఆమె చిత్రంతోనే నాణేలు కరెన్సీ నోట్లను విడుదలచేసారు. ప్రతి పదేళ్లకు ఒక పర్యాయం వీటిని విడుదల చేస్తుంటారు. 300ఏళ్లుగా వస్తున్న ఈసాంప్రదాయం అదేరీతిలో కొనసాగుతోంది. 1956నుంచి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ విడుదలచేసే అన్ని కరెన్సీ నోట్లు ఎలిజబెత్రాణి ముఖచిత్రాలతోనే వస్తుంటాయి. బ్రిటన్రాణి అంత్యక్రియలు ముగిసిన 19వ తేదీ తర్వాతనుంచి ఇకపై బ్రిటన్లో కింగ్ ఛార్లెస్ రాజరిక వ్యవస్థ అమలులోకి వస్తుంది. బ్రిటన్ రాజరిక వ్యవస్థను ఆదేశ పౌరులు ఎంతో గౌరవ ప్రపత్తులతో చూసుకుంటుంటారు. రాణివాసం నుంచి మొత్తం ఏ కార్యక్రమం జరిగినా వందలాది మంది వీక్షించేందుకు వస్తారు. దేశంలో నిర్వహించిన సర్వేల్లో కూడా రాజరిక వ్యవస్థ కొనసాగాలన్నదే 96శాతం మంది తమ అభిప్రాయం చెప్పారంటే రాజరిక వ్యవస్థపై బ్రిటన్వాసులకు ఎంత నమ్మకం ఉందో అవగతం అవుతుంది. కొత్తగా బాధ్యతలుచేపట్టిన కింగ్ ఛార్లెస్ తన తల్లి వారసత్వం కొనసాగించడంలో ముందుముందు సవాళ్లనే ఎదుర్కొనాల్సి ఉంటుంది. శతృదేశాల్లో సైతం పర్యటించి ఆమె అక్కడి దేశవాసుల ఆదరాభిమానాలు పొందిన రాణిగా ఎలిజబెత్కు పేరుంది. భారత్లో బ్రిటిష్ వలసవాదుల పాలనలో జలియన్వాలాబాగ్ అరాచకానికి ప్రతీకగా నిలిచిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడి ప్రజలకు ఆరోజు బ్రిటన్ చేసిన తప్పులను ఒప్పుకుని తన పెద్దమనసును చాటుకున్నారు. అదేవిధంగా ఇతర దేశాల్లోసైతం బ్రిటన్ వలసరాజ్యాలకు పూర్తిగా కాకపోయినా పాక్షికంగా అయినా స్వేచ్ఛను ప్రసాదించారు. ఇపుడు ఉన్న కామన్వెల్త్ దేశాల్లో కూడా కింగ్ ఛార్లెస్ పాలన వైఖరి ఎలా ఉంటుందన్నదే చర్చనీయాంశంగా మారింది. బకింగ్హామ్ ప్యాలెస్లో నెలకొన్న ఉదంతాలు అందరికీ తెలిసిందే. రాజరిక వ్యవస్థ వద్దని వెళ్లిన యువరాజు రాణిలున్నారు. మరో యువరాణి అయితే విదేశాల్లో అంతుబట్టని రీతిలో మరణించారు. వీటన్నింటినుంచి రాజరిక కోటకు మచ్చలేకుండా జాగ్రత్తలు తీసుకున్న బ్రిటన్ రాణి అనంతరం ఇపుడు చార్లెస్ సింహాసనం అధిష్ఠించారు. పాలనలో తనకంటూ ఒక ప్రత్యేక తను చాటుకున్న క్వీన్ ఎలిజబెత్2 స్థానంలో వచ్చిన కింగ్ ఛార్లెస్3 రానురాను ప్రపంచదేశాలతో కొనసాగించే సంబంధాలపరంగా సవాళ్లే ఎదురవుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



కింగ్ ఛార్లెస్3

# ఆత్మహత్యల నివారణకు చర్యలేవి?



రుద్రరాజు

**రుద్రరాజు**

ఈ సృష్టిలో గల సకల కోటి జీవరాశిలో జ్ఞానం తెలిసిన, భాష తెలిసిన, మాట్లాడగలిగిన, ఆలోచించగలిగే జీవి ఒక్క మనిషిమాత్రమే. కానీ దురదృష్టం ఏమిటంటే ఈ సృష్టి అంతటిలో ఒక్క మనిషి తప్ప మిగిలిన ఏజీవికూడా ఆత్మహత్యకు సిద్ధపడదు. ఒక బలహీన క్షణంలో మనిషి తీసుకునే అవివేకమైన చర్యే ఆత్మహత్యగా అర్థం చేసుకోవచ్చు. అయితే మానవులలో కూడా బలవంతాన ప్రాణం తీసుకోవడం అనేది చిన్న విషయం కాదు. ఎంతో మొండి ధైర్యం ఉంటే తప్ప ఆ పనికి పూనుకోలేరు. మొండి ధైర్యంతో తీసుకునే ఆ నిర్ణయంకూడా క్షణికం ఎంతో సేపుఉండదు. అటువంటి కీలక సమయంలో ఆవేశంలో ఉన్నవారితో మాట్లాడగలిగితే చాలు ఆత్మహత్య నిర్ణయం నిలచిపోతుంది.ఒక నిండైన జీవితం నిలబడుతుంది. క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాల వలన ఏర్పడే బలవన్మరణాలు ఎన్నో బతుకులను బుగ్గిపాలు చేస్తున్నాయి. ఆ ఒక్క క్షణం ఆగిఆలోచిస్తే నెగెటివ్ అంశాలెన్నో పాజిటివ్గా మారిపోయి మరోమలుపు తిరిగి జీవితంలో అద్భుతాలు సాధించిన వారు ఎందరో ఉన్నారు.పరీక్షలు తప్పడం, ర్యాంకులు రాకపోవడం ప్రేమవైఫల్యం ప్రాణంగా భావించే ఆత్మీయులు మరణించడం, కుటుంబాల మధ్యతగాదాలు, వైవాహిక సమస్యలు అత్యాచారానికి గురికావడం,అవాంఛిత గర్భం ధరించడం, మాదక ద్రవ్యాలకు బానిసకావడం, వరకట్న వేధింపులు, ఉద్యోగాన్ని కోల్పోవడం, ఒంటరితనం, చికిత్సలేదు అనే జబ్బులు, రుణాల భారం అధికం కావడం బహిరంగంగా అవమానం జరగడం, భార్యాభర్తల మధ్య విభేదాలు సున్నితత్వం, ఉద్యోగంలో పై అధికారి చులకనగా మాట్లాడడం మానసిక స్థిరత్వం లేకపోవడం, జూదంలో ఆస్తులన్నీ పోగొట్టుకోవడం, జన్యుపరమైన లోపాలు. అప్పులకు మించిన ఆస్తులున్నా,అప్పులిచ్చినవారి ఒత్తిడి భరించలేక అవమానంగా భావించిన అభాగ్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు నేడు నిత్యకృత్యమైనాయి.ఈ మధ్యకాలంలో ఆన్లైన్లో రుణాలు తీసుకున్నవారు వాళ్లు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిని మనం ప్రతీ నిత్యం వార్తల్లో చూస్తున్నాం.ఇంతేకాకుండా నచ్చిన కూర వండలేదనో, పండుగకు పుట్టింటికి పంపించలేదనో, సినిమాకు వద్దన్నారనో, చీరలు, నగలు కొనివ్వలేదనో, చివరకు పెళ్లికాలేదనో, తల్లిదండ్రులు ఫోన్ కొనివ్వలేదనో చిన్నచిన్న కారణాలకు కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తుంది. దీనిని బట్టి వరుస దెబ్బలతో నిరాశానిస్పృహల్లోకి కూరుకుపోయిన వాళ్లే ఆత్మహత్యలకు పాల్పడతారనే అభిప్రాయం సరైందికాదు. సెన్సిటివ్ బిహేవియర్ ఉన్నవాళ్లు అప్పటిదాకా ధైర్యంగా ఉన్నప్పటికీ పైన చెప్పిన చిన్న చిన్న సంఘటనలకు కూడా కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడే అవకాశాలు ఉంటాయని తెలుస్తుంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదిక ప్రకారం చూస్తే ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేటా ఎనిమిది లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని యుద్ధంలో చనిపోతున్న వాళ్లకంటే,హత్యల్లో చనిపోతున్నవాళ్లకంటే, బ్రెస్ట్ కేన్సర్తో చనిపోతున్నవాళ్ల కంటే ఈ సంఖ్య చాలా ఎక్కువగా ఉందని పేర్కొంది. అంతేకాదు ఆత్మహత్యలో సఫలీకృతులైన వారి కన్నా యత్నించి విఫలమైనవారి సంఖ్య అందుకు ఇరవై రెట్లు. అంటే ప్రతి మూడు సెకండ్లకు ఒక ఆత్మహత్యయత్నం ఈ భూమండలం మీద ఏదో ఒకమూలన అనునిత్యం జరుగుతూనే ఉందనే ఆందోళనకర విషయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ బయటపెట్టింది. విచిత్రం ఏమిటంటే ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నవారిలో అత్యధికులు కేవలం 15 నుంచి 24సంవత్సరాల మధ్య వయస్సున్నవారు కావడం విచారకర పరిణామం.

మనదేశంలో 2021లో లక్షా 64వేలమంది బలవన్మరణాలకు పాల్పడగా,అందులో 22వేల మరణాలు మహారాష్ట్రలోనే నమోదు కావడం విశేషం. తరువాత స్థానాలలో తమిళనాడు, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. మొత్తం మీద ఈ ఐదు రాష్ట్రాల్లో ఆత్మహత్యలు చేసుకున్నవారి సంఖ్య 50.4 శాతంగాఉన్నాయి. మిగతా 49.5శాతం ఆత్మహత్యలు మిగిలిన 23 రాష్ట్రాలు, ఎనిమిదికేంద్రపాలిత ప్రాంతాల్లో చోటు చేసుకోవ



డం విశేషం. చిత్రం ఏమిటంటే అక్షరాస్యత, జీవన ప్రమాణాల పరంగా ముందంజ వేసిన కేరళలోనూ ఆత్మహత్యలు విరివిగా నమోదవుతున్నాయి. జీవితాన్ని నిలబెట్టేది చదువు, కూలదోసేది కాదంటూ మరమ్మతులు అవశ్యకత ఎక్కడుందో ఈ పరిణామాలు మనకు విశదీకరిస్తున్నాయి. ఎవరి సమస్య వారికి పెద్దదిగా కనిపించడం సహజమే.అయితే గోళీకాయను కంటికిదగ్గరగాపెట్టుకుని చూస్తే చాలా పెద్దదిగా కనిపిస్తుంది. కంటి పరిధిని తగ్గిస్తుంది. అదేకాస్త దూరంగా పెట్టి చూస్తే సమస్య చిన్నదవుతుంది. ప్రపంచం విశాలంగా కనిపిస్తుంది.విశాల ప్రపంచంలో సమస్యలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ప్రాణంపోతే తిరిగి రాదు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు. వీటిని అధిగమించడం అసాధ్యం కూడాకాదు. దానికి ఒంటరితనం నుంచి బయటపడాలి. ఒంటరిగా ఉండే వాళ్లలో ఈ తరహా బలవన్మరణాలు ఎక్కువగా సంభవిస్తూ ఉంటాయి. ఎందుకంటే వారు తమ ఒత్తిడులు ఇతరులతో పంచుకోలేక తమలో తాము కుమిలిపోతూ ఉంటారు. కష్ట సుఖాలను పంచుకోలేని స్నేహితులు లేని వాళ్లు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు అనేది వాస్తవం. మంచి స్నేహితులు ఉన్నవారు ఎప్పటికి డిప్రెషన్కు లోనుకారు. అంటే మన సమస్యను తెలియచేసి దాని నుండి బయటపడడానికి,ధైర్యాన్ని అందించే అనేకమంది మానసిక వైద్యులు ఉన్నారు. వారితో సంప్రదిస్తే ఖచ్చితంగా మనకు జీవితంపై ఆశ చిగురిస్తుంది. ఒక నిండుప్రాణం నిలబడుతుంది. ప్రతీ విజేత ఒకనాడు ఓటమి చూసిన వాడే. మనం చూసే ప్రతీ ప్రయత్నం విజయం కోసమే అయితే అన్నిసార్లు విజయం సాధిస్తాం అని చెప్పలేం అయితే ఏదో ఒక రోజు విజయం మన పరం అవుతుంది. ఈ లోపు మనంనిరాశతో నిండు ప్రాణాన్ని బలితీసుకోవడం అవివేకం అవుతుంది.సమాజంలో అట్టడుగుస్థాయికి దిగజారి కూడా పోరాడి అత్యున్నత శిఖరాలు అందుకున్న స్ఫూర్తిదాతలు గురించి చదివితే మనంలో అద్భుతమైన ఆత్మస్థైర్యం మనపరం అవుతుంది. చాలా విషయాలను ఒత్తిడులను కుటుంబ సభ్యులతో కూడా పంచుకోలేం. అటువంటి సందర్భంలో పంచుకునే ఆత్మీయులు లేనివారే ఒత్తిడి తీవ్రమై ఇటువంటి వాటి అఘాయిత్యాలకు సిద్ధపడతారు. కుంగిన హృదయాల్ని స్వాంతన వచనాలతో సేదతీర్చే ఆత్మీయులైన సహోద్యోగులు బంధువులు స్నేహితులు కలిగి ఉన్నవాళ్లు ఎప్పటికి ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడరు. సకాలంలో వీరికి ఉపశమనం ఇవ్వగలిగితే దాదాపు 90శాతం ఆత్మహత్యలను నివారించవచ్చునని మానసిక వైద్యులు చెబుతున్నారు. దీనికి ఆ తరహా ఆలోచనలు వచ్చినవారిని గుర్తించాలి. ఆత్మహత్య చేసుకోవాలి అనేఆలోచన వచ్చిన వారి లక్షణాలు భిన్నంగా ఉంటాయి. నలుగురికీ దూరంగా కాలక్షేపం చేయడం, గదిలో ఒంటరిగా తలుపులు వేసుకుని కూర్చోవడం, చావుగురించో, ఆత్మహత్య ప్రయత్నాల గురించో మాట్లాడడం, ఇంకేమీ లేదనే నిరాశావాదం, మత్తుపదార్థాలకు బానిస కావడం, చేస్తున్న వృత్తి, ఉద్యోగాల్లో ఆసక్తి తగ్గిపోవడం, ఇవన్నీ ఆత్మహత్య చేసుకోవాలనుకునే వ్యక్తుల లక్షణాలు కాకపోయినా వీటిలో కొన్నింటినైనా ప్రదర్శించడం అలాంటి వాళ్ల సహజ లక్షణం. నాకు బతకాలని లేదు. చస్తే తప్ప నా సమస్యకు పరిష్కారం లేదనుకునే వాళ్ల ఏదో సందర్భంలో మాటలు,తమ చేతల ద్వారా వాళ్ల ఆలోచనను బయటపెడుతుంటారు. ఆత్మీయులు వీటిని పసిగట్టాలి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవాలి. మేమున్నామన్న భరోసా వారికి ఇవ్వగలిగిన నాడు తప్పక బలవన్మరణాలను ఆపవచ్చు. అవగాహన బలమైన ఆయుధం. ఆత్మహత్యల నివారణకు వాటిపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం ఒక్కటే బలమైన ఆయుధం. నేడు పోటీ ప్రపంచంలో చదువుతోపాటు సామాజిక జీవనం విలువలు గురించి బోధించే అవకాశమే లేకుండాపోయింది. డిప్రెషన్ ఎదురైనప్పుడు దానిని ఏ విధంగా ఎదుర్కోవాలి అని విశ్లేషించే పాఠ్యాంశాలను తప్పనిసరిగా బోధనలో చేర్చాలి. మానసిక వ్యాధులు, వాటికి కారణాలు నివారణకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు సంపూర్ణ అవగాహన కలిగించాలి. అప్పుడే ఆత్మహత్యలను చాలా వరకు అరికట్టవచ్చు. మానసిక సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున మద్దతు కావాల్సి ఉన్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు వైద్య ఆరోగ్యరంగానికి చేసే ఖర్చులో 2.1 శాతం మాత్రమే ఇందుకోసం కేటాయిస్తున్నాయి. కొన్ని పేద దేశాలు ఒక్కో వ్యక్తి కోసం రూ.75 కంటే తక్కువ మొత్తం ఖర్చు చేస్తున్నాయి. ఆర్థిక సమస్యలు, బంధాలు ఇబ్బందులు, వైఫల్య భారాలు వైకల్యాలు,రుగ్మతలు, ఏవైనాసరే,సమస్య అనేవృత్తంలో ఒక శాతమే. మిగతా తొంభైతొమ్మిది శాతాన్ని భయమే ఆక్రమిస్తుంది.ఆ భ్రమల అద్దాల్ని బద్దలుకొడితే చాలు కొండంత సమస్య గోరంత అయిపోతుంది. సమస్య చిటికెలో పరిష్కారం అయిపోతుంది. డిప్రెషన్ పారిపోతుంది. ●

# అమరావతి వార్త

## పనిచేసేవారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది

### - మాజీ సీఎం చంద్రబాబునాయుడు

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో కష్టించి పనిచేసేవారికి ఎల్లప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని తెదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెదేపా గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు శనివారం చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయమన్నారు. వైకాపా తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడాల్సిన అవసరంలేదని పేర్కొన్నారు. అధికారపార్టీ నుంచి ఎన్ని అడ్డంకులు ఎదురైనా అన్న క్యాంటిన్లను విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం తెదేపా పక్షాణ ఉన్నారని, తమ పార్టీ గెలుపును ఎవ్వరూ అడ్డుకోలేరని చంద్రబాబునాయుడు చెప్పినట్లు కల్లూరి వివరించారు.



## రూ.2.41 లక్షలు పలికిన గణపతి లడ్డు

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** గుంటూరు రూరల్ మండలం చల్లావారిపాలెం శ్రీపుట్టలమ్మతల్లి ఆలయంలో ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డు వేలం శనివారం పోటాపోటీగా సాగింది. చల్లావారిపాలెంకు చెందిన ప్రముఖ మిర్చి వ్యాపారి శిరసాని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు వేలంలో రూ.2.41 లక్షలకు లడ్డును కైవసం చేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా లడ్డు వేలం పోటాపోటీగా సాగడం విశేషం. వేలం అనంతరం స్వామివారి ప్రసాదాన్ని శ్రీనివాసరావు కుమారులు రాజేష్, రాజీవ్‌లు స్వీకరించారు. అనంతరం పుట్టలమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనోత్సవ వేడుకను కోలాహలంగా కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వినాయకుని లడ్డు ప్రసాదం దక్కడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయం ప్రధాన అర్చకులు దెందుకూరి రాంబాబు శాస్త్రి, సూదా పిచ్చియ్య, దేవగిరి జా నేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాలల పరిరక్షణ కమీటీలను ఏర్పాటు చేయాలి

**పెదనందిపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

బాలల స్నేహపూర్వక గ్రామాలు అనే అంశంపై శనివారం పెదనందిపాడు పిఎస్ డిగ్రీ కాలేజీలో నిర్వహించారు.కార్యక్రమానికి బి.మనోరంజని ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ గుంటూరు అధ్యక్షత వహించారు.ప్రాజెక్టు డైరెక్టర్ క్షేత్రస్థాయిలో ఉన్న గర్భవతులు,బాలింతలు మరియు 6-3సంవత్సరాల పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించి,వారి యొక్క వివరాలు తెలియజేసిన ఎడల వారిని డిపార్టుమెంట్ నుండి తగిన సేవలు అందించవచ్చని అందరూ



సమన్వయంతో పనిచేయాలన్నారు.క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ స్వామి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదేశాల మేరకు ప్రతినెల 3వ తేది గర్భవతులందర్నీ హాస్పటల్‌కు తీసుకొని వచ్చి వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి,రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ టాబ్లెట్లు ఇంజక్షన్లు చేయిండం జరుగుందని తెలిపారు.అనంతరం బాలల స్నేహపూర్వక సమాజాన్ని నిర్మూలిద్దాం బాలల పరిరక్షణ కమిటీ కరపత్రాలను ఆవిష్కరించారు.పారా స్వచ్ఛంద సంస్థ వారు బడి బయట ఉన్న పిల్లలందర్నీ స్కూల్‌లో చేర్పించాల్సిందిగా ఈ శిక్షణ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ తెలియజేశారు.విజయ్‌కుమార్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి గ్రామాల్లో వార్డుల్లో ఉన్న ఎడ్యుకేషన్ సెంటర్లు 13-18సంవత్సరాల్లోపు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి,గృహ సందర్శనాలు చేసి వారిని బడిలో చేరి ంచడం గానీ,వృత్తివిద్యా శిక్షణ ఇప్పించడంలో బాధ్యత తీసుకోవలసిందిగా తెలియజేశారు.మరియు ఈ కార్యక్రమం చేయడం ద్వారా బాలల వివాహాలు లైంగిక దాడులు నిలుపుదల చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది సుజాత సిడిపిఓ ప్రత్తిపాడు మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.పెదనందిపాడు మండలంలో వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమం వార్డు సచివాలయం సెక్రటరీలు,గ్రామ సచివాలయం సెక్రటరీలు ఎడ్యుకేషన్ సెక్రెటరీలు ఏఎన్ఎంలు,వీఆర్వోలు, అంగన్‌వాడీ వర్కర్లు మహిళా సంరక్షణ కార్యదర్శులు హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఆత్మహత్యలకు దారితీస్తాయి

**గుంటూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు ఆత్మహత్యలకు దారితీస్తాయని,ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవచ్చని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చంద్రికారెడ్డి పేర్కొన్నారు.శనివారం పొత్తూరలోని కేర్ డెంటల్ కాలేజీలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా స్పందన ఈదా ఫౌండేషన్



ఆత్మహత్యల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రికారెడ్డి

ఆధ్వర్యంలో పాజిటివ్ అటిట్యూడ్,బలవన్మరణాలపై విద్యార్థులకు అవగాహన కలి ంచారు.ఈ సందర్భంగా ఈదా ఫౌండేషన్ సంస్థ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల సమస్యల కారణంగా నేటి సమాజంలో అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనౌతున్నారన్నారు.పరీక్షల్లో ఫైయిల్ అయినవారు తమ జీవితం ఇక ముగిసిందని భావించి క్షణికావేశంలో చనిపోవాలనే కఠిన నిర్ణయాలు తీసుకోవడం శోచనీయమన్నారు.అలాంటి అనాలోచిత నిర్ణయాల వల్ల తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతోందన్నారు.నేటి యాంత్రిక జీవనంలో ప్రతి ఒక్కరూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనౌతున్నారన్నారు.దీన్ని అధిగమించేందుకు యోగా,వ్యాయామం,ధ్యాన్యం వంటి సాధనాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.ఆత్మహత్యలకు అవకాశమున్న వారికి మానసిక వైద్యుని కౌన్సిలింగ్,మందులతో పాటుగా కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఎంతో ఆవశ్యకమన్నారు.నేరు ్,ఓర్పు,పాజిటివ్ ఆలోచలతో ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని గ్రహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేర్ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ హుస్సేన్,ఫౌండేషన్ కార్యదర్శి శ్రీనివాసమూర్తి,డాక్టర్ కృష్ణభరత్, బోధనా సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గొల్లా కృష్ణచైతన్యకు నగర బహిష్కరణ

### నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఉత్తర్వులు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

నగరంలో శాంతి భద్రతలకు,సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కల్గిస్తూ అవాంఛనీయ సంఘటనలకు,అల్లర్లకు పాల్పడి,సమాజంలో అలజడి సృష్టిస్తున్న,భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చెందిన గొల్లా కృష్ణచైతన్యను నగరం నుండి బహిష్కరిస్తూ విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. విధ్యాధరపుం,కుమ్మరి వీధికి చెందిన చైతన్య వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంఈతరం కూడ తమ నేర ప్రవృత్తిని మార్చుకోక పోవడం వలన బహిష్కరిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## కొండలమ్మ ఆలయంలో ఘనంగా చండీ హోమం

**గుడ్లవల్లేరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**

మండలంలోని వేమవరంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ ఆలయంలో భాద్రపద మాస పౌర్ణమి సందర్భంగా అమ్మవారి సన్నిధిలో చండీ హోమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకుడు, గుడివాడ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్ల శ్రీనివాసరారవు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఛండీ హోమంలో పాల్గొన్నారన్నారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన ధాన్యాన్ని అమ్మకానికి ఆలయంలో వేలం పాట నిర్వహించగా, రెడ్డిపాలెం గ్రామానికి చెందిన మొదుగుమూడి కోటేశ్వరరావు(తండ్రి)రాముడు బస్తాకు(76కేజీలు) ఒక్కంటికి అత్యధిక పాటరూ.1410లు చొప్పున చెల్లించుటకు పాట పాడుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తనిఖీ అధికారి కె.శ్రీనివాసరావు, ఆలయ ధర్మకర్తలి మండలి చైర్మన్ కనుమూరి రామిరెడ్డి, మండలి సభ్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు భాధితులకు సహాయ చర్యలు చేపట్టాం

### +సెంట్రల్‌లో 14 గృహాలు,తూర్పులో 12 ఇళ్ళు వరద నీటితో దిగ్బంధం

**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజికు బారీ స్థాయిలో వరద నీరు చేరుకుంటుందని బ్యారెజి నుండి దిగువకు 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో కృష్ణలంకలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు హుటాహుటిన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణలంక రణధీవెనగర్,సత్యంగారి దొడ్డి,సాయిబాబా గుడి సమీపంలో ముంపుకు గురైన గృహాలను ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా పులిచింతల నుండి వరద నీటిని ప్రకాశం బ్యారేజికు విడుదల చేశారని తెలిపారు. సుమారు నాలుగు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజ్‌కు చేరుకోవడంతో అన్ని గేట్లను ఎత్తివేసి 4.3 లక్షల క్యూసెక్కులను దిగువ ప్రాంతానికి విడుదల చేసామన్నారు. ఈ కారణంగా దిగువనున్న కృష్ణానది పరివాహక ప్రాంతమైన కృష్ణలంక ప్రాంతంలో కొన్ని గృహాలు వరద నీటి ముంపుకు గురయ్యాయన్నారు. సెంట్రల్ మండలంలో 14 గృహాలు,తూర్పు మండల పరిధిలో 12 గృహాలు ముంపుకు గురైనట్లు అధికారులు గుర్తించారన్నారు. మరో 20 గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసామన్నారు. వరద తగ్గుముఖం పడితే గృహాల్లో చేరిన నీటిని తోడేందుకు ఆయిల్ ఇంజన్లను సిద్ధం చేసామన్నారు. ముంపుకు గురైన గృహాలకు చెందిన భాధితులను కృష్ణలంక లోని పొట్టి శ్రీరాములు నగరపలక సంస్థ హైస్కూలు నందు పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అవసరమైతే మరిన్ని గృహాలను ఖాళీ చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఆయన సూచించారు. భాధితులకవసరమైన సహాచర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులను ఆయన ఆదేశించారు.ప్రస్తుతం వరద నీరు నిలకడగా ఉందని,వరద మరింత పెరిగినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామన్నారు. రెవిన్యూ,పోలీస్,ఇరిగేషన్, మత్స శాఖ అధికారులు గస్తీ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించామన్నారు. ఆయనతో పాటు స్థానిక తహశీల్దారు వెన్నెల శ్రీనివాస్,రెవిన్యూ ఇనస్పెక్టర్ నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.



కృష్ణలంక వరద ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

## పిల్లలపై చదువుల ఒత్తిడి తగ్గించే విధంగా కృషి చేయాలి

### 8 నుండి 10వ తరగతి విద్యార్థులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు : డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

డిప్రెషన్,సైక్రియాట్రిక్ ప్లాబ్రమ్స్ ఉన్న వారిని గుర్తించి, వారికి కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి వారు ఆత్మహత్యకు పాల్పడకుండా రక్షించుకునే అవకాశం ఉందని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర ్ంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ వారి అధ్వర ్యంలో సంయుక్తంగతా విజయవాడ బెంజి సర్కిల్ వద్ద నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి,నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు ఆత్మహత్యలను నివారించడానికి,ప్రజల్లో చైతన్యం కల్పించడానికి బెజవాడ బెంజి సర్కిల్ ద్ద పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ అనంతరం బెంజి సర్కిల్ వద్ద జెండా ఊపి వారు ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణ దినం జరుగుతుందన్నారు. లక్ష మందిలో 30-35 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని,మన దేశ గణాంకాల ప్రకారం లక్ష మందిలో 12-15 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, ముఖ్యంగా 15 నుండి 35 సంవత్సరాల వయస్సు వారిలో ప్రతి మూడు కారణాలలో ఒక కారణంచే ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఒకపు ఊపడు రైతుల ఆత్మహత్యలుండేవని,అలాంటిది ఇప్పుడు అన్ని వర్గాల వారిలో ధనికులు,పేదలు అనే తేడా లేకుండా,వృత్తితో సంబంధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతోందన్నారు. ఎక్కువగా 8 నుండి 12వ తరగతి విద్యార్థులు చదువుల వల్ల డిస్టర్బ్ అవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై చదువుల ఒత్తిడిని తగ్గించే విధంగా చేయాలని, ఇప్పటికే క్వాలిటీ ఎడ్యుకేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా మార్పులు తెచ్చిందని, యువతీ యువకులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తూ ఉండాలన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్సల్టింగ్ బిహేవియర్ ఉండకూడదని చెబుతూనే ఉంటానని తెలిపారు తల్లిదండ్రులు గొడవలు పడుతుంటే సైక్రియాట్రిస్ట్‌ల దగ్గరికి వెళా ్లని పిల్లలు చెప్పాలని, ఆత్యహత్యలను నివారించడానికి ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకునే వారిలో రెండు రకాలుగా చేసుకుంటూ ఉంటారని,కొంతమంది క్షణికావేశంతో చేసుకుంటారని, వ్యక్తిత్వంలో మార్పులను గమనిస్తే వాళ్ళను రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేవారిని ఆపగలిగితే తర్వాత వారే అనవసరంగా ఇలా చేశానని భాధపడతారన్నారు.డిప్రెషన్,సైక్రియాట్రిక్ ప్రాబ్లమ్స్ ఉన్న వారిని గుర్తిస్తే కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి రక్షించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని ఆత్మహత్యలను ఆపలేకపోయినా ఎన్నో కొన్ని ఆపడానికి అవకాశం ఉంటుందనే ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు.వ్యక్తిగతంగా కూడ ప్రతి ఒక్కరు వారి వారి సమస్యల నుండి మానసికంగా శారీరకంగా ధైర్యం తెచ్చుకొని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని, ఏ విధంగా సమస్యను పరిష్కరించుకోవాలని,దృష్టి పెట్టి జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అనంతరం ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ లోని పలు అంశాల గురించి,ఆత్మహత్యల నివారణ కోసం ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్న విషయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి రాజశేఖర్‌బాబు,డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని,మేరీ ప్రశాంతి,ఇతర పోలీస్ అధికారులు,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీకి చెందిన డాక్టర్ వై.ప్రభాకర్,డాక్టర్ ఐవిఎల్ నర్సింహారావు,డాక్టర్ జివిఎస్ మూర్తి,డాక్టర్ రామసుబ్బారెడ్డి,డాక్టర్ పి.సుధాకర్,ఇతర డాక్టర్లు,సిబ్బంది,ఎన్టీఆర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 1400 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

## జాతీయోద్యమ స్పూర్తిని ప్రతిబింబించే విధంగా కళాశాల విద్యార్థుల ప్రదర్శనలున్నాయి

**విజయవాడ ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

జాతీయోద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా కళాశాల విద్యార్థుల ప్రదర్శనలున్నాయని జిల్లా కలెక్టర్ యస్ ఢిల్లీ రావు అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆగస్టు 15 వరు జిల్లాలో ఘనంగా నిర్వహించిన అజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాల్లో పాల్గొని వివిధ కేటగిరీల్లో గెలుపొందిన విద్యార్థులకు నగరం లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆయన జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలను అందచేసి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో ఇనుమడించే విధంగా పలు కార్యక్రమాల ద్వారా ప్రజలను ఆకట్టుకున్నారన్నారు ముఖ్యంగా షాపింగ్‌మాల్స్‌లో ఫ్లాష్ మాబ్స్,కృష్ణానదిలో



జాతీయోద్యమ స్పూర్తిని ప్రతిబింబించే విధంగా కళాశాల విద్యార్థుల ప్రదర్శనలున్నాయి

స్కైలాంప్,నగరం లోని నాలుగువైపుల నుండి వారసత్వం నడక,శకటాలతో కలిసి కార్నివాల్ వంటి పలు కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విధంగా ప్రదర ్నలు చేశారని ఆయన ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు.కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్రోద్యమ,సాంస్కృతిక కార్యక్రమాలలో నలంద డిగ్రీ కళాశాల ప్రదర్శన ప్రథమంగాను,పిబి సిద్ధార్థ డిగ్రీ కలాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం లోను,శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం లోను నిలిచి జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలను అందించి దుస్సాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కె.మోహన్ కుమార్,డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ పివి రమేష్‌కుమార్,డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు,జిజ్ఞాస ఎంటర్‌ప్రైజెస్ డైరెక్టర్ భార్గవ్,సీఈఓ గాయత్రి,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలకు పాల్పడటంతో కుటుంబాలు చిన్నాభిన్నం

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

వివిధ కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యలకు పాల్పడటం వల్ల ప్రాణాలు పోవడంతోపాటు ఆయా కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ అన్నారు.శనివారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా గుంటూరు ప్రభుత్వ ఆస ్త్రిలో మానసిక వైద్యుల విభాగం,పోలీసుశాఖ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాలేదని,అనుకున్నది సాధించలేక పోయామని,ఉద్యోగం రాలేదన్న కారణాలతో మానసిక ఒత్తిళ్ళకు గురికావద్దని ఆయన సూచించారు.కృష్టాలు ఇబ్బందులు ఎదురైనప్పుడు మానసికంగా దృఢంగా ఉండాలని ఆయన సూచించారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ మానసిక ఒత్తిళ్ళ వల్ల ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు.ముఖ్యంగా యువకులు బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆమె సూచించారు.వైద్యుల సలహాలు తీసుకొని మానసిక ఒత్తిళ్ళను తగ్గించుకోవాలని ఆమె అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం,పోలీసులు,వైద్యులు ఆత్మహత్యలకు గురైన వారినీ ఆదుకుందామనే తెలియజేసే పోస్టర్లను వారు ఆవిష్కరించారు.మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఫణిభూషణ్ ఆత్మహత్యలు చేసుకోరాదని నివారణకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఎస్పీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ ఆస్పత్రినుంచి ప్రారంభమై రైల్వే స్టేషన్,ఎసీ కళాశాల,ప్రభుత్వ మహిళా కళాశాల,ఉల్ఫ్‌హాల్ మీదుగా ఆస్పత్రికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు,మానసిక విభాగం హెచ్ఓడి ఎన్ ఉమాజ్యోతి,సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్‌కుమార్,మానసిక విభాగం వైద్యులు డాక్టర్ వివి కిరణ్,డాక్టర్ సాయికిరణ్,డాక్టర్ శ్రీలక్ష్మీ,డాక్టర్ నిమిషా,డాక్టర్ తార,డాక్టర్ శ్రీవిద్య ఏ.ఆర్.అదనపు ఎస్పీ కోటేశ్వరరావు,డిఎస్పీలు సీతారామయ్య,శ్రీనివాసరావు,సిఐలు శ్రీనివాసులు రెడ్డి,ప్రభాకర్,వాసు హైమారావు,సురేష్‌బాబులు పాల్గొన్నారు.



# కృష్ణానదికి వరద ఉధృతి పెరుగుతోంది..
## అప్రమత్తంగా ఉండాలి

**కొల్లిపర,సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు. శనివారం కృష్ణానది వరద ఉధృతిని ఆయన పరిశీలించారు. ప్రస్తుతం నదిలో 4 లక్షల 50 వేల క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. వరద ప్రవాహం రోజు రోజుకు పెరుగుతున్న నేపధ్యంలో లంక గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులు



వరద ఉధృతిని పరిశీలిస్తున్న తహశీల్దార్ నాంచారయ్య

దగ్గరలో ఉంచుకోవాలన్నారు. వరద ఉగ్రరూపం దాల్చుతున్న నేపద్యంలో లంక గ్రామాల ప్రజలు ఎలాంటి పరిస్థితిల్లోనూ నదిలో దిగవద్దని హెచ్చరించారు. లంక గ్రామాల ప్రజలకు అత్యవసర పరిస్థితులు తలెత్తితే పడవల ద్వారా ప్రయాణం చేయాలన్నారు. లంక గ్రామాల అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థిని సమీక్షించాలన్నారు.

# 'మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు'

**నిజాంపట్నం, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః**



మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండలంలోని అడవులదీవి ఎస్ఐ రమేష్ అన్నారు. శనివారం కూచినపూడి సెంటర్లో ఆయన వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుపడితే రూ.10వేల జరిమానాతోపాటు, జైలు శిక్ష ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే ఇచ్చినవారిపై కేసు నమోదు చేస్తామన్నారు. నాటుసారా తయారీ, అమ్మకాలకు పాల్పడితే పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. కోడిపందాలు, జూదం, పేకాట, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై నిత్యం దాడులు చేస్తున్నామన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# 'నేత్రాలు ప్రధానమైనవి'

**కొల్లూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః**
శరీర అవయవాలన్నింటిలో కళ్ళు ఎంతో ప్రధానమైనవని కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ అన్నారు. మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా



ఉచిత మెగా కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ మాజీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ

ఆనందబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండలంలోని క్రాపలో ఉచిత మెగా కంటి వైద్యశిభిరాన్ని ఏరా ్పటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్యులు కంటి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రాప మునెమ్మ గోపయ్య, క్రాప టిడిపి అధ్యక్షుడు కొత్తపల్లి మధుసూధనరావు, పెద్దలు కోగంటి హరిప్రసాద్, జొన్నలగడ్డ ధనుంజయ్, బాపట్ల పార్లమెంట్ ఎస్‌సి సెల్ ప్రధానకార్యదర్శి బుర్రి జగన్, మున్నంగి విజయ్, గ్రామస్థులు, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట అన్నక్యాంటీన్‌లో అన్నదానం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
అన్న, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకునే పట్టణంలోని సీతారామపురంలో అన్నక్యాంటీన్‌లో 61వ రోజు శనివారం కార్మికులు, పేదలు, కూలీలకు అన్నదానం నిర్వహించారు. కళ్యాణం కృష్ణారావు, మురళీ, ధనలక్ష్మి గార్ల తల్లి కళ్యాణం సుశీల జ్ఞాపకార్ధం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీమంత్రి, విజయవాడ పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, మాజీ ఎంఎల్ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం ధనుంజయ, నెట్టెం శివరామ్, గింజుపల్లి రమేష్, కళ్యాణం కోటేశ్వరరావు, మైనేని రాధాకృష్ణ, అట్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ న్యాయవాది కొల్లి మార్షల్‌స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ, హైదరాబాద్‌లకు జగ్గయ్యపేట నుండి రెండు కొత్త ఆర్టీసి బస్సులు ప్రారంభం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
జగ్గయ్యపేట ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో నుండి విజయవాడ, హైదరాబాద్‌లకు ఏర్పాటుచేసిన రెండు కొత్త ఆర్టీసి బస్సులను ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్ఏ సామినేని ఉదయభాను శనివారం ప్రారంభించారు. ఏపిఎస్ ఆర్టీసి జోన్‌ఛైర్‌పర్సన్ తాతినేని పద్మావతి ఈకార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రయాణీకుల అవసరాలు గుర్తించి ఈ కొత్త బస్సులను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. జగ్గయ్యపేట-విజయవాడ పల్లెవెలుగు సర్వీస్, త్వరలో ప్రారంభం కాబోతున్న జగ్గయ్యపేట-మియాపూర్ కు సూపర్ లగ్జరీ సర్వీసులను ప్రారంభించారు. సిఎం జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ మేరకు 52 వేల మంది ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలోకి తీసుకున్నారని, గతంలో కోట్లాది రూపాయల నష్టాల్లో నడిచిన ఆర్టీసి నేడు లాభాలబాటలో నడుస్తోందన్నారు. అదే విధంగా అటు ప్రయాణీకులకు, ఇటు కండక్టర్లకు సులభతరంగా ఉండేందుకు యుటిఎస్ ట్రిమ్‌ను కూడా ప్రారంభించారు. దీని ద్వారా ప్రయాణీకులు ఏటిఎం కార్డు, ఫోన్‌పే, గుగుల్‌పే వంటి వాటిని ఉపయోగించి బస్సు టిక్కెట్లు పొందవచ్చునన్నారు. కాగా ఈకార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మున్సిపల్ వైస్-ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, నాయకులు కఠారి హరి, సిహెచ్ శ్రీను, ఆర్టీసి జిల్లా డిప్యూటి సిటిఎం జాన్‌సుధాకర్, డిపో మేనేజర్ ఎంవి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ జాగరణ సమితి సామూహిక కుంకుమార్చన

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
పట్టణంలోని తొర్రగుంటపాలెంలో పదవ వీధిలో ఏర్పాటుచేసిన గణపతి మండపంవద్ద ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమార్చనను వైభవంగా నిర్వహించారు. దివంగత ఆధ్యాత్మికవాది పెనుగొండ బదరినారాయణ జ్ఞాపకార్ధం వారి కుమార్డు పెనుగొండ వెంకటరాజీవ్ దంపతుల సౌజన్యంతో భక్తులకు పూజాసామగ్రి, లక్ష్మీదేవి రూపులను ధర్మజాగరణ సమితి ప్రతినిధులు అందజేశారు. 120 మంది మహిళలు ఈకుంకుమార్చనలో పాల్గొన్నారు. కాగా కార్యక్రమంలో ధర్మజాగరణ మండల ధర్మప్రచారక్ రామిశెట్టి వెంకటేశ్వరరావు-త్రివేణి దంపతులు, గణేష మండప నిర్వాహకులు నాని, పూర్ణచంద్రరావు, దేవ, పున్నా రవి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా రాజావాసిరెడ్డి సుధా స్వరూప్

**పొన్నూరు, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**
పట్టణంలో అతిపురాతనమైన, అతి మహిమాన్వితమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా దేవాలయం అనువంశిక ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధా స్వరూప్‌ను నియమిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శనివారం సుధా స్వరూప్ దేవాలయానికి



ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజావాసిరెడ్డి సుధా స్వరూప్

వచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సరిగ్గా 10.30నిముషాలకు దేవాలయ ముఖ మండపంలో అర్చకులు, దేవాదాయశాఖాధికారుల సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. దేవాలయం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అసిస్టెంట్ ఛైర్మన్ ఆర్.రవణమ్మ, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, అర్చకులు గోవర్ధనం రామకృష్ణ, పరాశరం రఘునాధబాబు, సుధా స్వరూప్ బంధువులు, ఆప్తులు, మిత్రులు పాల్గొన్నారు.

# భవిష్యత్ సివిల్ ఇంజనీరింగ్‌దే!!
### - మద్రాసు ఐఐటీ ప్రొఫెసర్ జి.అప్పారావు

**పొన్నూరు, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:**
రాబోయే కాలంలో సివిల్ ఇంజనీరింగ్ చదివిన విద్యార్ధులకు మంచి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మద్రాస్ ఐఐటి ప్రొఫెసర్ జి.అప్పారావు తెలిపారు. చేబ్రోలు మండల పరిధి వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నోవెల్ ఇన్నోవేషన్స్ అండ్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి కాన్ఫరెన్సును శనివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

మద్రాస్‌లోని ఐఐటీ ప్రొఫెసర్ జి.అప్పారావు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలియజేశారు. ఇంజనీరింగ్ విభాగాలలో అతిపురాతనమైనది, మూలమైనది సివిల్ ఇంజనీరింగేనని పేర్కొన్నారు. అలాగే కట్టడాలలో ఉపయోగించే క్వాలిటీ, డిజైనింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన మెలుకువలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ భవిష్యత్‌లో పర్యావరణానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే నిర్మాణాలు మాత్రమే చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఏపి ప్రభుత్వ సీఆర్‌డిఎ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.హేమంబరరెడ్డి మాట్లాడుతూ రియల్ సైట్‌లో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్ళను, వాటికి కావాల్సిన పరిష్కారాలు, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. తక్కువ బడ్జెట్ మేనేజ్‌మెంట్, టెక్నికల్, నాన్‌టెక్నికల్ అంశాలను వివరించారు. కార్యక్రమంలో సివిల్ డిపార్టుమెంట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసి స్థలం లీజుకు

**పొన్నూరు, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** పొన్నూరు ఆర్టీసి డిపోకు సర్వహక్కులు కలిగిన డిపో పక్కనున్న ఖాళీ స్థలాన్ని లీజుకు ఇవ్వనున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిపోకు చెందిన ఒక ఎకరం ఐదు సెంట్ల ఖాళీ స్థలాన్ని 15సంవత్సరాల కాలానికి లీజుకు ఇచ్చేందుకు ఉన్నతాధికారులు నిర్ణయించడం జరిగిందన్నారు. ఔత్సాహికులైన వ్యాపారవేత్తలు డిపో కార్యాలయంలో సంప్రదించవచ్చని కోరారు. వివరాలకు డిపో మేనేజర్ సెల్:9959225267. డిఇ సివిల్ సెల్:9959223510కు సంప్రదించాలని కోరారు.

# 'ఓటర్ల జాబితాలో అక్రమాలు సహించేది లేదు'

**చిలకలూరిపేట, సెప్టెంబరు10,ప్రభాతవార్త:**
ఓటర్ల లిస్ట్‌లో అక్రమాలను సహించేది లేదని, అక్రమాలు జరిగితే ఎలాంటి చర్యలకైనా వెనుకాడే ప్రసక్తిలేదని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ రూరల్ మండలం, చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్లస్టర్




సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు,యూనిట్ ఇన్‌చార్జిలు, మరియు బూత్‌లెవల్ కన్వీనర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 239 బూత్‌లలో 2019 నుండి ఇప్పటివరకూ జరిగిన ఓటర్ల నమోదు, తీసివేతల ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నికైన ఆయా బూత్‌ల కన్వీనర్లు అప్రమత్తమై ఓటర్ల లిస్టలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమాలు జరిగితే తన దృష్టికి తీసుకురావాలని, అధికార పార్టీకి తొత్తులుగా మారి ఏకపక్షంగా వ్యవహరిస్తున్న అధికారులు ఎవరైనా ఉన్నా తనకు తెలియపరిస్తే అలాంటి వారికి ఉపేక్షించేది లేదని తెలిపారు. యూనిట్ ఇన్‌చార్జిలుగా, క్లస్టర్ ఇన్‌చార్జిలుగా కష్టపడిన వారికే రేపు తాము అధికారంలోని వచ్చిన తరువాత అధిక ప్రాధాన్యత ఉంటుందని అవగాహనా సదస్సులో ప్రత్తిపాటి తెలియచేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు పొంది వైసిపితో అంటకాగుతున్న వారిని కూడా చూస్తూ ఊరుకోబోమని, అలాంటివారు ఎవరైనా ఉంటే తమ పదవులు విడనాడాలని ప్రత్తిపాటి కోరారు. తాను గతంలోలా ఉండనని కష్టపడి పనిచేసేవారిని గుర్తిస్తానని, పార్టీలోనే ఉంటూ గతంలో లా వెన్నుపోటు పొడిచిన వారిని సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం ఓటర్ల నమోదులోనూ, తీసివేతలలోనూ జాగ్రత్తలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి వచ్చిన కోనేరు సురేష్, చౌదరి తదితరులు బూత్ కన్వీనర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్‌లెవల్ కన్వీనర్స్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# నందిగం కృష్ణకు ఘననివాళి

**నాదెండ్ల, సెప్టెంబరు10, ప్రభాతవార్త:**



మండలంలోని సాతులూరు గ్రామంలో టిడిపి నాయకుడు నందిగం కృష్ణ మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం వారి స్వగృహనికి వెళ్లి నందిగం కృష్ణ భౌతికదేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా సాతులూరు యస్‌టి కాలనీలో టిడిపి నాయకురాలు పగడాల నారాయణమ్మ మృతి చెందారు. కాగా మాజీమంత్రి ప్రత్తిపాటి శనివారం ఆమె నివాసానికి వెళ్లి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాదెండ్ల మండల అద్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, 6వ వార్డు టిడిపి అధ్యక్షుడు ఆరే మల్లిఖార్జునరావు, తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణతోనే మానవ మనుగడ

**పొన్నూరు, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** పాల నుండి పడుకున పరుపుల వరకు నిత్యం మనం ఉపయోగిస్తున్న ప్లాస్టిక్, దాని వ్యర్థాలు చేస్తున్న కీడు అంతా ఇంతా కాదని ప్లాస్టిక్ నివారణతోనే మానవ మనుగడ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధి కసుకర్రు గ్రామంలో కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ బిఏ సివిల్స్ ఓరియంటేషన్ విద్యార్థులు పర్యావరణంపై గ్రామంలో అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా జక్కా మాట్లాడుతూ




ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ జలమయమవుతున్నాయన్నారు. మరోవైపు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు రోజుల తరబడి నీళ్ళలో గడపాల్సి వస్తుందన్నారు. ఎన్నో ప్లాస్టిక్ ఆవిష్కరణలకు చదువు, యువతే కారణమని, ఆ యువతే ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాన్ని కనుగొనాలని సూచించారు. గ్రామంలో పర్యటించి ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షేక్ యాసిన్‌బాబా, కెయల్‌యు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'ఆకు కూరల్లో పోషక విలువలు'

**కొల్లూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్తః** పోషణ మహోత్సవ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, రక్తహీనత కలిగిన తల్లుల గృహాలు సందర్శించామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ శనివారం తెలిపారు. కొల్లూరులోని లబ్ధిదారులతో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పోషకాలు గుడ్లు, పాలు, పప్పుచెక్క, అటుకులు, రాగిపిండి, సజ్జపిండి, బెల్లం, ఎండు ఖర్జూరాలను ప్రభుత్వం అందిస్తున్నదని వాటిని లబ్ధిదారులు తీసుకుని రక్తహీనతను తగ్గించుకోవాలని సూచించారు. ములగాకులవల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు చైతన్య, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు వనజ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో దేవాలయాన్ని అభివృద్ధి చేద్దాం

**పొన్నూరు, సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** పట్టణంలోని అతి పురాతనమైన సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయాన్ని ధర్మకర్తల మండలి సభ్యులందరి సమిష్టి కృషితో అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగుదామని అనువంశిక ధర్మకర్త, ధర్మకర్తల మండలి ఛైర్మన్ రాజావాసిరెడ్డి సుధా స్వరూప్ అన్నారు. స్థానిక దేవాలయంని ధర్మకర్తల మండలి సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటైన ధర్మకర్తల మండలి ప్రథమ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సుధా స్వరూప్ మాట్లాడుతూ దేవాలయం ఒకప్పుడు ఎంతో వైభవంగా వెలిగిందన్నారు. ప్రస్తుతం దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు నిధుల కొరత వెంటాడుతుందన్నారు. ధర్మకర్తల మండలి సభ్యులంతా ఐకమత్యంతో దాతల సహకారాన్ని తీసుకొని దేవాలయం అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ప్రస్తుతం దేవాలయానికి సంబంధించిన వాస్తు విషయాలపై చర్చించారు.



మాట్లాడుతున్న ఛైర్మన్ రాజావాసిరెడ్డి సుధాస్వరూప్, హాజరైన ధర్మకర్తల మండలి సభ్యులు

మహా కుంభాభిషేకం నిర్వహించేందుకు దాతల సహకారాన్ని కోరాలని తీర్మానించారు. దేవాలయ ఆవరణలోని గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడం వల్ల అందులోని విలువైన పుస్తకాలను సక్రమంగా వినియోగించే సంస్థకు ఇచ్చే విషయాన్ని చర్చించారు. దేవాలయానికి సంబంధించిన 400ఎకరాల ఈనాం భూముల సమస్య పరిష్కారానికి దేవాదాయధర్మాదాయ కమిషనర్‌తో కమిటి ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించడం, తద్వారా దేవాలయానికి ఆదాయాన్ని సమకూర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. అర్చకులు ప్రస్తుతం బాగానే పనిచేస్తున్నారని, అయితే ఇంకా మెరుగ్గా పనిచేసి దేవాలయానికి దాతలు వచ్చే విధంగా, వారి ద్వారా దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కమిటి సభ్యులు దేవాలయం అభివృద్ధిపై దృష్టి పెట్టి మెరుగైన మార్గాలను అన్వేషించాలని సుధా స్వరూప్ కోరారు. దేవాలయానికి సంబంధించిన కార్యాలయ భవనం, దేవాలయంలోని ప్రసాదములు తయారు చేసే తళిహ గది శిథిలావస్థకు చేరాయన్నారు. వాటి గురించి కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని చర్చించారు. అనంతరం దేవాలయానికి సంబంధించిన పరిసరాలను, శిథిలావస్థకు చేరిన గ్రంథాలయం, కార్యాలయం, షాపింగ్ కాంప్లెక్సులను కమిటి సభ్యులు పరిశీలించారు. సమావేశంలో దేవాలయం అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి తుల్లిమిల్లి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు ఇండ్ల వెంకట పార్వతి, కిలారి లక్ష్మీ సరస్వతి, కొల్లిపర రమేష్‌బాబు, తమిర్చి దుర్గారావు, పల్లికల పూర్ణ శ్యాంప్రసాద్, ఆరేటి వరలక్ష్మి, మండ్రు అనిత, ఎక్స్ అఫిషియో సభ్యుడు పరాశరం రఘునాధబాబు పాల్గొన్నారు.

**బొద్దులూరి హాజరుపై పలువురి ఆక్షేపణ:**
సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సమావేశం శనివారం జరిగింది. సమావేశానికి కమిటి సభ్యులు, అధికారుల మాత్రమే హాజరు కావాల్సి ఉంది. అయితే సమావేశంలో వైకాపా నాయకుడు, వ్యవసాయ సలహా మండలి జిల్లా డైరెక్టర్ బొద్దులూరి రంగారావు పాల్గొనడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# మండలంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటన

**అచ్చంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
మండలంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శనివారం పర్యటించారు. గడపగడపకు కార్యక్రమాన్ని చల్లగరిగ సచివాలయ పరిధిలో నిర్వహించారు. వర్షం లోనూ ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మహిళలకు అమ్మఒడి పథకం అందిందో లేదో



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వాలంటీర్ సేవలను ఆరా తీశారు. ప్రభుత్వ లబ్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. చల్లగరిగ గ్రామంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివిధ పథకాల ద్వారా జరిగిన లబ్ధిని తెలియజేశారు. రూ.6.75 కోట్లతో గడిచిన మూడేళ్ళలో అభివృద్ధి జరిగిందన్నారు. రూ.35 లక్షలతో సచివాలయం, రూ.17.50 లక్షలతో హెల్త్ క్లినిక్, రూ.22 లక్షలతో గ్రావెల్ రోడ్లు, రూ.10 లక్షలతో సి.సి. రోడ్లు, రూ.20 లక్షలతో సి.సి.డ్రైన్లు, రూ.30 లక్షలతో పాఠశాల అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు వారి ఖాతాలలో రూ.5 కోట్ల 30 లక్షలు ఇచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 'గ్యాస్ కనెక్షన్ ఐదేళ్లకోసారి తనిఖీ తప్పనిసరి'

**పెదకూరపాడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
గ్యాస్ కనెక్షన్‌ను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తనిఖీ చేయించుకోవాలని ఇండియన్ గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్యాస్ కనెక్షన్‌ను సిబ్బందితో తనిఖీ చేయించుకుంటే ప్రమాదాలను, నష్టాలను నివారించవచ్చన్నారు. ఫైబర్ సిలెండర్ వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ప్రమాదవశాత్తు పేలితే రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా పరిహారం ఉంటుందన్నారు. సురక్ష రబ్బర్ ట్యూబ్‌ను వాడాలన్నారు. 15 కేజీల బరువుతో మాత్రమే ఉండే ఫైబర్ సిలెండర్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. డెలివరీ బాయ్‌లకు అదనపు డబ్బులు చెల్లించవద్దని, రశీదుపై ఉన్న ధరను మాత్రమే చెల్లించాలని రాజేంద్రప్రసాద్ కోరారు.



# విఆర్ఏ సంఘం అధ్యక్షునిగా బందగీ సాహెబ్



**పెదకూరపాడు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా విఆర్ఏ సంఘం అధ్యక్షునిగా బందగీ సాహెబ్ ఎంపికయ్యారు. శనివారం గుంటూరులోని సిఐటియు కార్యాలయంలో జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ప్రధాన కార్యదర్శి బాలకాశీ పాల్గొన్నారు. సిఐటియు కార్యదర్శి నాయక్ అధ్యక్షతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నికల్లో బందగీ సాహెబ్‌తో పాటు ప్రధాన కార్యదర్శిగా వెంకటరత్నం ఎన్నికయ్యారు.

# ముప్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అచ్చంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
ముప్పు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ. సి.హెచ్.మణికృష్ణ శనివారం సూచించారు. స్థానిక స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ రాబోయే మూడు రోజుల్లో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. పులిచింతల ప్రాజెక్ట్‌కు సాగర్ నుండి వచ్చే రెండు లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు వదలడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అచ్చంపేట మండలం నది పరివాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులు, పిల్లలు లోతట్టు ప్రాంతాలలోకి వెళ్లవద్దన్నారు. కృష్ణానది సమీపంలోని నీటి ప్రవాహాల వద్దకు వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే అచ్చంపేట పోలీసులకు, రెవిన్యూ సిబ్బందికి తెలియజేయాలని ఎస్.ఐ.మణికృష్ణ తెలియజేశారు.

# 'మోడరన్ స్టెల్లార్'లో పేరెంట్స్ డే

**చిలకలూరిపేట, సెప్టెంబరు10,ప్రభాతవార్త:**
పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ స్కూల్‌నందు శనివారం గ్రాండ్ పేరెంట్స్‌డే వేడుకలు ఘనంగా



తాతయ్యల, అమ్మమ్మల, నాయనమ్మల పాదాలకు పూజచేస్తున్న చిన్నారులు

నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్ధినీలు వారి తాతయ్య అమ్మమ్మలను,నానమ్మలను సన్మానించి, వారి పాదాలను పూలతో పూజించి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపల్ ఫణికుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం, విద్యతో పాటు వినయం నేర్చుకోవడం ద్వారా భవిష్యత్‌లో సమాజానికి దిశా నిర్దేశం చేసే స్థాయికి విద్యార్థులు ఎదుగుతారని, ప్రతి ఒక్కరూ వారింట్లో పెద్దలను గౌరవించుకోవడం ద్వారా వృద్ధాశ్రమాలు లేని సమాజం కోసం పాటుపడిన వారవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, నాయనమ్మలు, అమ్మమ్మలు, తాతయ్యలు, మోడరన్ విద్యాసంస్థల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పండరీపురం రోటరీక్లబ్ మెగా వైద్య శిబిరం

**చిలకలూరిపేట, సెప్టెంబరు10,ప్రభాతవార్త:**
పండరీపురం రోటరీక్లబ్, మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో నేడు స్థానిక నరసరావుపేట సెంటర్‌లోగల సాధినేని చౌదరయ్య స్కూల్‌నందు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య శనివారం తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని, నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మరియు మహాత్మాగాంధీ హస్పిటల్ ఛీఫ్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంబిస్తారని తెలిపారు. ఈ శిబిరం ఉదయం 8గంటలకు ప్రారంభం అవుతుందని, శిబిరంనందు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుండెజబ్బులు, ఛాతినొప్పివంటి చికిత్సలకు, డాక్టర్ ప్రదీప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెదడు, తలనొప్పి, పార్శపునొప్పులు, మూర్ఛలు, పక్షవాతం వంటి వ్యాధులకు, డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మూత్రపిండాలకు సంబందించి వైద్య సేవలు, డాక్టర్ ఎరువాక గాయత్రి ఆధ్వర్యంలో చర్మవ్యాధులు, మొటిమల చికిత్సలు సంబందిత సమస్యలకు చికిత్సలు ఉచితంగా అందచేస్తారని, బిపి, షుగరు జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందచేయడం జరుగుతుందని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆయన కోరారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రొంపిచర్లలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**రొంపిచర్ల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
మండలంలో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో సైన్స్, తెలుగు సబ్జెక్ట్‌లపై చర్చించి



తనిఖీ నిర్వహిస్తున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

జవాబులు అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్ గ్రామర్ పై విద్యార్థులు వెనుకబడి ఉన్నారని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్ళాలన్నారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలిచ్చారు. ఆరోగ్య కేంద్రానికి వెళ్ళే దారి సక్రమంగా లేకపోవడంతో బాగు చేయాలని సూచించారు. హాస్పటల్‌లో విధుల్లో ఉండాల్సిన డాక్టర్ స్వాతి, డాక్టర్ హారికలు విధులకు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేసి షోకాజు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలశౌరి, వైద్య సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# రూ.10 కోట్లతో చిన్నతురకపాలెంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని చిన్నతురకపాలెంలో గ్రామంలో రూ.10 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

తెలియజేశారు. శనివారం గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటికి వెళ్ళి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. అదే విధంగా గ్రామంలో నివాసితులకు రూ.8.50 కోట్ల నిధులను అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, ఆసరా పథకం, డ్వాక్రా పథకం, రైతు భరోసా ద్వారా అందించడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.40 లక్షలతో సచివాలయం, రూ.20 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.57 లక్షలతో సి.సి.రోడ్డు, రూ.15 లక్షలతో డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. ప్రధానంగా మంచినీటి సమస్యను పూర్తిగా పరిష్కరించేందుకు, ఇంటింటికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేసేందుకు జలజీవన్ పథకం ద్వారా రూ.37 లక్షలతో పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నామని, చెరువును నింపే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

**నరసరావుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
మండలంలోని కేసానుపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారునికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో శనివారం సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన



సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

మాట్లాడుతూ భీమవరపు వెంకటకోటమ్మకు రూ.65 వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కావడం జరిగిందన్నారు. శస్త్ర చికిత్స అనంతరం రోగులు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఆర్థికంగా వారికి భారం కాకుండా ఉండేందుకు సిఎం జగన్ పెద్ద మనస్సుతో తన నిధుల నుండి ఈ మొత్తాన్ని అందించడం జరిగిందన్నారు. రోగులు త్వరగా కోలుకొని సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. గ్రామ పెద్దలు మారూరి శివారెడ్డి, వెంకటకోటమ్మ కుటుంబసభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# గణనాధునికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పర్యటించారు. గ్రామంలో కుల,మతాలకు అతీతంగా ఏర్పాటు చేసిన భారీ గణనాధుని విగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు ఐకమత్యంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషమన్నారు. గత వారం రోజులకు పైగా విగ్రహం వద్ద జరుగుతున్న పూజలు, ప్రసాద వితరణ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను కమిటీ సభ్యులు వివరించారు. అనంతరం లక్కీడ్రాలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి బహుమతులను అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి, శనివారపు సుబ్బారెడ్డి, వడ్ల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాభివృద్ధికి సిఎం జగన్ నిరంతర కృషి

**నూజెండ్ల, సెప్టెంబర్10, ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ



ప్రభుత్వ పథకాలు ఎటువంటి వివక్ష లేకుండా నూటి నూరు శాతం అందిస్తున్నామని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేస్తే తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినుకొండ నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, మండల వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ సచివాలయం భవనం ప్రారంభం:-** మండలంలోని ముక్కెళ్ళపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై నుంచి ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శకంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సర్వీసు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు వేగంగా చేరుతున్నాయని తెలిపారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఎటువంటి మధ్యవర్తి సిఫార్సులు, లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గత టీడీపీ హయాంలో ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే జన్మభూమి కమిటీల చుట్టు పేదలు కాళ్ళు అరిగేలా తిరగాల్సి ఉండేదన్నారు. సచివాలయ వ్యవస్థతో ఎలాంటి అవినీతికి తావివ్వని సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించి సచివాలయ ఉగ్యోగులు, వాలంటీర్లు ప్రజాభిమానం పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైకాపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై దాడి కేసు నమోదు

**గురజాల సెప్టెంబరు 10,ప్రభాతవార్త,** వ్యక్తి పై దాడి చేసిన సంఘటన శుక్రవారం గురజాల పట్టణ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని పులిపాడు గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ళ నాగరాజు,తన బావ ఆయిన వెంకట నారాయణ నుతన పొలానికి వచ్చిన కూలీలకు సరిగా డబ్బులు ఇవ్వడు అని అందరి ముందు అన్నాడు అని మనసులో పెట్టుకుని వెంకట నారాయణ,మరియు అతనిముగ్గురు కొడుకులు తమ్మిశెట్టి శ్రీను,శ్రీహరి,వెంకట్రావు,దుర్గాప్రసాద్,పుల్లయ్య,మరియు కొండలు అనువారు పిర్యాదు దారుడైన నాగరాజు ను కర్రలు,రాడ్లు తో తల పై కొట్టడంతో తలకు గాయమై రక్తం అయినట్లు అక్కడ ఉన్న స్దానికులు కొంత మంది గాయాలైన నాగరాజును కాపాడి హస్పటల్ కి చేర్పించారు.వైద్యులు వైద్యం చేసినట్టు గురజాల పోలీసులు విచారించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నాటుసారా తయారీ బట్టీలపై పోలీసుల దాడి

## ఇద్దరు అదుపులో...5 లీటర్ల సారా స్వాధీనం

**దుర్గి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
నెహ్రూనగర్‌తండా అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీ కేంద్రాలపై దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ శనివారం దాడులు చేశారు. సారా తయారీ చేస్తున్న తండాకు చెందిన భార్య,భర్తలు వాంకాడావత్ బాలునాయక్, కేవిభాయిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. సారా బట్టీని, 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు.



# రెడ్‌క్రాస్ ప్రపంచ ప్రాథమిక చికిత్స దినోత్సవం

**నరసరావుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రాథమిక దినోత్సవం శనివారం




మాట్లాడుతున్న డాక్టర్ చెన్నారెడ్డి

నిర్వహించారు. పల్నాడు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణవేణి నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నర్సింగ్ కళాశాలలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రథమ చికిత్స అంటే ఏమిటి, దాని ప్రాముఖ్యత, అనుసరించాల్సిన సూత్రాలను విద్యార్థులకు వివరించారు. ప్రమాదాలలో గాయపడిన వారికి ఏ విధంగా ప్రథమ చికిత్స చేయాలి, వారికి ఏ విధంగా కట్లు కట్టాలి, రోగులను షిఫ్ట్ చేసే విధానం, రక్తస్రావాన్ని ఏ విధంగా నియంత్రించాలి, సిపిఆర్ చేసే విధానం మొదలైన అంశాల గురించి డాక్టర్ చెన్నారెడ్డి ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోత్స్న, శ్రీనివాసగుప్తా, పి.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల పాదయాత్రకు కోర్టు గ్రీన్ సిగ్నల్ పట్ల హర్షం

**నకరికల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
అమరావతి రైతుల పాదయాత్రకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ పౌరుల స్వేచ్ఛ హక్కులు, రైతుల ఉద్యమానికి కోర్టులు అండగా నిలవడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. వైకాపా నాయకులు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాజధానిగా అమరావతే ఉంటుందని పలుమార్లు ప్రకటించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. అయితే అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీని మర్చిపోయి మూడు రాజధానులు అంటూ అమరావతి రైతులకు నష్టం కలిగిస్తూ వారి త్యాగాలను అపహాస్యం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. అమరావతి రైతులు శాంతియుత మార్గంలో పాదయాత్ర చేసుకుంటామంటే దానికి సైతం అనుమతి ఇవ్వకపోవడం, చివరకు న్యాయం కోసం పాదయాత్ర చేస్తుంటే రైతులను అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. శాంతిభద్రతల పేరిట కార్యక్రమాలను నిరాకరించడం శోచనీయమన్నారు. అమరావతి టూ అరసవిల్లి యాత్రకు కోర్టు జోక్యంతో లైన్ క్లియర్ కావడం సంతోషమని ఈ సందర్భంగా నాగోతు శౌరయ్య అన్నారు.

# ఎన్ఇసి కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**
నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో సిరి డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో 320 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలను శనివారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసకుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. డాక్టర్ ఎన్.తేజస్విని, డాక్టర్ అనూరాధ శిబిరంలో పాల్గొని విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. నోటి దుర్వాసన, పళ్ళు పుచ్చిపోవడం, నోటి క్యాన్సర్, నాలుకపై బ్యాక్టీరియా ఏర్పడటం తదితర సమస్యలకు వైద్యులు సూచనలు చేశారు.

# మండలంలో భారీ వర్షం

**నిజాంపట్నం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**
మండలంలో భారీ వర్షం కురిసింది. శనివారం ఉదయానికి 4 సెం.మీ వర్షపాతం నమోదైందని రెవెన్యూ వర్గాలు తెలిపాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం కారణంగా గత రెండు రోజులుగా మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర ్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపైనే వర్షపు నీరు నిలవటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్నది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని పల్లపట్ల, పుర్లమెరక, ఆముదాలపల్లి, నిజాంపట్నంలోని సినిమాహాల్ సెంటర్, అచ్చుతపురంలలో నిజాంపట ్నం– రేపల్లె ప్రధాన రహదారిపై అడుగులోతు నీరు నిలిచింది. చీకటిగా ఉండటం, విద్యుత్ సరఫరా నిలిపివేయటంతో వాహన చోదకులు, పాదచారులు అనేక ఇక్కట్లు పడ్డారు. నీటిలో వాహనాలు ఆగిపోవటంతో వాహన చోదకులు వాహనాలను చీకట్లోనే నెట్టుకుంటూ గుంటలలో పడుతూ లెగుస్తూ తమ ప్రయాణం సాగించారు. అనేక మంది వాహనాలు మొరాయించాయి. చేసేది లేక వాహన చోదకులు తమ వాహనాలను నెట్టుకుంటూ గమ్యస్థానాలకు చేరారు. మరికొందరైతే ఆటోలను మాట్లాడుకుని వాహనాలను తమ ఇళ్ళకు చేర్చుకున్నారు. నిజాంపట్నం – రేపల్లె ప్రధాన రహదారిపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నా అధికారులకు పట్టటంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.



# ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాం

## : ప్రభుత్వ విప్ పిన్నెల్లి

**విజయపురిసౌత్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల మండలం విజయపురిసౌత్ గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ



కార్యక్రమాలు గత 36 నెలల్లో ఏ విధంగా అందాయో తెలియజేశారు. ప్రభుత్వం అందించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. తొలుత వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చుతో పూలతో ఎమ్మెల్యే పిన్నెల్లికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు కోటిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శౌరెడ్డి గోపిరెడ్డి, జిల్లా కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు బాషా, వీరారెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ తంగిరాల రామిరెడ్డి, బూడిద శ్రీను, గొర్రెలు పెంపకందారుల జిల్లా ఛైర్మన్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేదనా నాదం గ్రంథాల ఆవిష్కరణ

**గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
స్థానిక బృందావన్ గార్డెన్ ్స శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా శనివారం సాయంత్రం కళాభూషణ వేదయ్య రచించిన మనమంతా భారతీయులం మరియు వేదనా నాదం గ్రంథాల అవిష్కరణ సభ కళాసౌధ గుంటూరు వారి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, సీనియర్




సిటిజన్స్ గౌరవాధ్యక్షులు నూతలపాటి తిరుపతయ్య, విశిష అతిధులుగా ప్రముఖ వాస్తు సిద్ధాంతి తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, కళాపోషకులు గాదె రత్నారెడ్డి, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, కన్నా విద్యాసంస్థ అధినేత కన్నామాస్టారు, ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, ఆత్మీయ అతిధులుగా భూసురపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభాధ్యక్షులు కళాభూషణ వేదయ్య తొలిపలుకులు వెంటనే అతిధులు గ్రంధాలను ఆవిష్కరించారు. అతిధులు మాట్లాడుతూ వేదయ్య రచనా శైలిని కొనియాడారు. వారు కళలకు, కళాకారులకు చేస్తున్న సేవలు మరవలేనివన్నారు. 8గంటలకు ప్రత్యేకాకర్షణగా శ్రీకృష్ణుడుగా ఎస్. కె. సైదులు, అర్జునుడిగా ముప్పా పెదబాపిరెడ్డి, ధుర్యోధనుడిగా ఆట్ల రామకృష్ణారెడ్డి లతో శ్రీకృష్ణరాయభారము లోని ఘట్టాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం ప్రారంభంలో నాట్యాచార్య కాజా వెంకట సుబ్రహ్మణ్యం వారి శిష్య బృందంచే నృత్య ప్రదర్శన జరిగింది. సాహిత్యాభిలాషులు, కళాకారులు, ప్రేక్షకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. చివరగా కళాకారులను, అతిధులు సంస్థ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమాలను సంస్థ ప్రధాన కార్యదర్శి పి.సిద్దయ్య మరియు కార్యవర్గం పర్యవేక్షించారు.

# వైకాపాలో పోలీసుల చర్యలు హిందువుల మనోభావాల దెబ్బ

**ఎ కొండూరు, సెప్టెంబరు 10, ప్రభాత"వార్త" :**
ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం చీమలపాడు గ్రామంలో గజకర్ణ కమిటీ ఆధ్వర్యంలో వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా 11వ రోజు శనివారం నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంపై పోలీసుల ఆంక్షలు, కేసులు పెడతామని బెదింపుల వల్ల వైసిపి ప్రభుత్వంలో పోలీసుల చర్యలు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్ శనివారం ప్రెస్‌మీట్‌లో పోలీసుల వైఖరిని ప్రభుత్వ తీరును విమర్శించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో ఈ గ్రామంలో అంకమ్మ, మహాలక్ష్మమ్మ తిరునాళ్ల సందర్భంగా పోలీసులు ఎన్నో ఆంక్షలు పెట్టి ఇబ్బందులకు



గురిచేశారని, అలాగే ఈ వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక చవితి మండపాల ఏర్పాటు, విద్యుత్ మైక్‌సెట్‌ల ఏర్పాటులో పోలీసులు చలాన్‌లు కట్టాలని అనుమతుల పేరుతో ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని శనివారం వినాయక నిమజ్జనం ఊరేగింపులో డిజె మైక్‌సెట్‌లు, ఊరేగింపులు వద్దని, కమిటీ వారిని ఉదయాన్నే పోలీసులు స్టేషన్‌కు పిలిపించి సంతకాలు పెట్టించి బైండోవర్ చేసుకొని, కమిటీవారు ఇళ్ల నుండి బైటకు రావద్దని, బైటకు వస్తే అరెస్ట్‌లు చేసి కేసులు నమోదు చేస్తామని బెదిరించడంతో ఆంతర్యమేమిటని శంకర్ ప్రశ్నించారు. గతంలో ఏ ప్రభుత్వంలో లేని ఈ ఆంక్షలు వైసిపి ప్రభుత్వంలో పెట్టడం దానికి పోలీసులు వత్తాసు పలికి, ఇబ్బందులకు గురిచేయడం వల్ల హిందువులు పండుగలు జరుపుకోవాలా, వద్దా అన్ని నిర్ణయాన్ని ప్రభుత్వం ప్రకటించాలని లేని పక్షంలో ఈ ప్రభుత్వంలో ఈ ఆంక్షలు కేసుల బెదిరింపులతో హిందూ మతస్తుల మనోభావాలు దెబ్బతిని, దేశ సంస్కృతి, సాంప్రదాయాలకు తీవ్ర విఘాతం ఏర్పడుతుందని ఈ సమావేశంలో శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలో పోలీసుల చర్యలను శంకర్ తీవ్రంగా ఖండించారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, మేకల జాన్ రామారావు, పంబా గిరిబాబు టిడిపి ప్రధాన కార్యదర్శి జంగా కిషోర్, ఆదాం షరీఫ్ తదితరులు పాల్గొని ప్రభుత్వ, పోలీస్ చర్యలను ఖండించారు.

# ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు

**గుడివాడ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**
ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(నాని) ఆధ్వర్యంలో స్థానిక శరత్ ధియేటర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుగుతున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో కొడాలి చిన్ని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీకృష్ణవాకర్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాలు

**గుడివాడ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**
శ్రీ కృష్ణ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేడు ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు స్థానిక ఆర్డీవో గ్రౌండ్‌లో అసోసియేషన్ సభ్యులు కంచనపల్లి సుబ్రహ్మణ్యం, ఎన్‌వి.చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఎం.సత్యనారాయణ, కె.శివరామకృష్ణ, ఎన్.శ్రీనివాసరావు, జి.కృష్ణమోహనరావు, మాచర్ల రామకృష్ణలను సత్కరిస్తున్నట్లు తెలిపారు.

# మూర్ఛవ్యాధితో కాలువలో పడి వ్యక్తి మృతి

**నందివాడ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**
మూర్ఛవ్యాధితో కాలువలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మండల ఎస్‌ఐ చిరంజీవి కథనం ప్రకారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన దోనే క్రాంతిప్రసన్న(28)తండ్రి నతానియేలు మండవల్లి గ్రామంలో రక్షణ సైన్యం చర్చిలో ఫాదర్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇతనికి మూర్ఛవ్యాధి ఉందని, వాటికి సంబంధించి మందులు వాడుతున్నట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే మండవల్లి వెళ్ళి స్వగ్రామానికి రుద్రపాక నుండి అనమనపూడి వస్తున్న డొంకరోడ్డులో బహిర్భూమికి వెళుతున్న సమయంలో మూర్ఛవ్యాధి రావడంతో మురుగు కాలువలో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చిరంజీవి తెలిపారు.

# ఎస్‌సి వర్గీకరణ బిల్లు జాప్యంపై 30న విస్తృత సమావేశం

**విజయవాడ, సెప్టెంబరు 10, ప్రభాత'వార్త' :**ఎన్నికలు వస్తున్న తరుణంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో మరో రాజకీయ కుట్రకు మందకృష్ణ తెరలేపుతున్నారని, ఎస్‌సి వర్గీకరణ బిల్లు జాప్యంపై ఈ నెల 30న విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో విస్తృత సమావేశం తలపెట్టామని పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ తెలిపారు.



శనివారం గాంధీనగర్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతి ఉద్యమంపై ఉక్కుపాదం మోపిన మందకృష్ణ మాదిగ, అసెంబ్లీలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడినా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించినా, 27 సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసినా, క్రిష్టియన్ ఎయిడెడ్ స్కూల్స్ తీసివేసినా, దళితులపై దాడులు జరుగుతున్నా మంద కృష్ణ మాదిగ వైఎస్ జగన్‌పై ఎందుకు నోరు మెదపలేదని ఎంఆర్‌పిఎస్ తెలుగు రాష్ట్రాల ఛైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు ఘాటుగా ప్రశ్నించారు. లిడ్‌క్యాప్‌ను మాదిక కార్పోరేషన్‌లో విలీనం చేసి నిధులు కేటాయించాలనే తదితర అంశాలపై చర్చ ఈ నెల 30న కార్యచరణ చేస్తున్నామన్నారు.

# చిన్న ఉద్యోగులపై అధికారుల ఆగడాలు

**విజయవాడ, సెప్టెంబరు 10, ప్రభాత"వార్త" :**చైతన్యభారతి సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్న ఉద్యోగులపై అధికారుల ఆగడాల విషయమై బిట్రగుంట రైల్వేలో గ్యాంగ్‌మెన్‌గా పనిచేస్తున్న దళిత ఉద్యోగి యు.మాధవరావు రైల్వే అధికారులకు వినతి పత్రం అందచేస్తానన్నారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో చైతన్యభారతి ప్రెసిడెంట్ చిట్టిరాజు మాట్లాడుతూ వినతి పత్రంలోని వివరాలు వెల్లడిస్తున్నామన్నారు. రైల్వే లైన్‌లో పనిచేస్తున్న కార్మికులకు ఎడతెరిపిలేని డబల్ డ్యూటీలు వేసి, ఆదేశాలు చేస్తున్నారని, డ్యూటీ చేస్తున్న గ్యాంగ్‌మెన్‌లచే వారి ఇళ్లలో పని చేయించు కుంటున్నారని, ఈ విషయమై ఎస్డి. డిజిఎం విజిలెన్స్ వారికి డిఆర్‌ఎమ్‌'కి కంప్లయింట్ చేశాడనే నెపంతో అధికారులు చార్జ్‌షీట్ ఇచ్చి ఉద్యోగం నుంచి తొలగించామని ఆదేశాలు జారీ చేస్తున్నారని తెలుసుకున్న యు.మాధవరావు చైతన్య భారతి సర్వీస్ ఆర్గనైజేషన్‌ను సంప్రదించగా, ఒక దళిత ఉద్యోగిని వేధింపులకు గురిచేయడం ఎంతవరకు సబబు అని, మా ఆర్గనైజేషన్ తరపున ఖండిస్తున్నామని, విజయవాడ డిఆర్‌ఎం స్పందించి రైల్వే గ్యాంగ్‌మెన్ మాధవరావుకు న్యాయం చేయాలని మీడియా సమావేశంలో రైల్వే అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

## -ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అందవచ్చిన ఫిర్యాదులపై అక్కడికక్కడే వాటిని అధికారుల చేత పరిష్కారింపజేస్తున్నట్లు ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం కె అగ్రహారం గ్రామంలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభాను ప్రజలను కలుసుకుంటూ వారి సాదకబాధలను అడిగి తెలుసుకుని అక్కడి కక్కడే పరిష్కరిస్తున్నారు. కాగా ఈకార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఆవుల శ్రీను, మాజీ సర్పంచ్ ఐదుమళ్ళ నాగేశ్వరరావు, గ్రామ వైసిపి అధ్యక్షులు ఎం నాగయ్య, పార్టీ నాయకులు బత్తుల



రామారావు, పసుపులేటి శ్రీనివాసరావు, కృష్ణ, తిరుపతిరావు, జ్వాల, వీరబాబు, గోవింద్, మేకపోతుల సత్యం, పెరిక రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన చింతల రమ్యకు మంజూరైన సిఎం సహాయ నిధి చెక్కును ఉదయభాను ఆమెకు అందజేశారు.

# తెదేపా ఇన్‌చార్జ్ వైఖరిపై ఎస్టీ సెల్ గిరిజన నేతల ఆగ్రహం..

**ఎ కొండూరు, సెప్టెంబరు 10, ప్రభాత"వార్త" :**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో అనేక గిరిజన లంబాడా తండాల్లో కిడ్నీ మహమ్మారి సోకి అనేక మంది గిరిజనులు మృత్యు ఘటికలు మోగిస్తున్నా కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించే సమయం దొరకడం లేదా అని టిడిపి మండల పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌పై పలువురు గిరిజన కార్యకర్తలు, నాయకులు మమేకమై మనోధైర్యం నింపాలని, లేకపోతే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు పార్టీ పటిష్టతకు, అభివృద్ధికి సహకరించే పరిస్థితి మృగ్యమని పలువురు భావిస్తున్నారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదులో కూడా పార్టీ తండాల్లో వెనుకబడి ఉందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు దోహదం చేయాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో ఉన్న విభేదాలను రూపుమాపి, కార్యకర్తలను, నాయకులను సమన్వయం చేస్తూ పార్టీని విజయపదం వైపు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని 4 మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు

# క్రేన్‌పై నిమజ్జనానికి బయలుదేరిన శాంతినగర్ గణనాధుడు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
జగ్గయ్యపేట పట్టణంలోని శాంతినగర్ శ్రీచింతామణి అభయాంజనేయస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకలు వైభవంగా దిగ్విజయం కాగా శనివారం క్రేన్ సహాయంతో విగ్రహాన్ని ఊరేగిస్తూ నిమజ్జనానికి తరలించారు. వినాయక నవరాత్రుల్లో నాణాలతో మహాలక్ష్మి తులాభారం వేడుక, శ్రీమహాలక్ష్మి అమ్మవారికి సహస్ర తులసీ దళార్చన, సామూహిక కుంకుమార్చనలు, అభిషేకాది ప్రత్యేక పూజలను అర్చకులు పరాశరం సురేష్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో కమిటి సభ్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించారు.

# కొడాలి నాని వ్యాఖ్యలను ఖండించిన తెదేపా

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**
మాజీ సిఎం చంద్రబాబునాయుడు, మాజీమంత్రి నారా లోకేష్‌లపై మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని) చేసిన వ్యాఖ్యలను టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), టిడిపి నాయకులు ఖండించారు. శనివారం తన నివాసంలో



ఏర్పాటుచేసిన విలేకరుల సమవేశంలో రాజగోపాల్ మాట్లాడుతూ కొడాలి నాని ఇంకా క్లీనర్ భాషను మార్చుకోలేదని, ఎంఎల్‌ఏ, మంత్రి పదవులు చేసినా ఉన్నత స్థానాన్ని దిగజార్చుకుంటూ క్లీనర్‌స్థాయి నుండి బయటకు రావటంలేదని ఎద్దేవాచేశారు. భాష, సంస్కృతి కలిగివుండాల్సిన ఒక ప్రజాప్రతినిధికి ఉండాల్సిన లక్షణాల్లో ఏఒక్కటి నానికి లేదన్నారు. నానికి రాజకీయ భిక్ష పెట్టింది ఎవరో గుర్తుచేసుకోవాలన్నారు. మీ ఇంటిలోని మహిళలపట్ల కూడా ఇలాగే వ్యాఖ్యలుచేస్తే నీవు ఎలా స్పందిస్తావు అంటూ ప్రశ్నించారు. తాము మాట్లాడగలమని అయితే సంస్కారం అడ్డువస్తుందని అన్నారు. ఇప్పటికే ప్రజలు ఛీత్కరిస్తున్నారని, ఇలాంటి వ్యక్తికా మేము ఓట్లువేసి గెలిపించింది అని బాధపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో నానికి ప్రజలు ఓట్లతో సమాధి కడతాయని శపించారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, కట్టా వెంకటనరసింహారావు, కొఠారి సత్యనారాయణప్రసాదు, గట్టిడి దుర్గాప్రసాదు, కన్నెబోయిన రామలక్ష్మి, ధూళిపాళ్ళ లక్ష్మణరావు, కానూరి కిషోర్, పొట్టపొంగు బాబూరావు, మాడుగుల సురేష్, ముత్తవరపు వెంకటేష్, పేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, సంగెపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, గొట్టి నాగరాజు, కంచేటి గీతారాణి, యామర్తి బోసుయాదవ్, గోంగూర నాగేశ్వరరావు, పితాని హరినాధ్, గుంజ లక్ష్మణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ ఎత్తున గణేష్ నిమజ్జనాలు

**చాట్రాయి, సెప్టెంబరు10, ప్రభాతవార్త** వినాయకచవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహలను భారీ ఊరేగింపుతో నిమజ్జనాలు చేస్తున్నారు. మండలంలో చీపురుగూడెం గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం నిమజ్జనాన్ని గావించగా భారీ ఎత్తున బాణాసంచా కాలుస్తూ భక్తులు అత్యంత ఉత్సాహంతో ఊరేగింపు చేశారు. శుక్రవారం భారీగా అన్నదానం ఏర్పాటు చేయగా శనివారం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీకటి చెన్నారావు, మందలపు జగదీష్ తదితరులు పాల్గొన్నారు. జనార్దనవరం గ్రామంలో రజక బజారు సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద భారీగా అన్నదానం నిర్వహించి ఊరేగింపుతో నిమజ్జనం గావించారు. అదేవిధంగా చాట్రాయి, పోలవరం, సోమవరం, తుమ్మగూడెం తదితర గ్రామాలలో కూడా అన్నదానాలు నిర్వహించి నిమజ్జనాలు గావించారు.



# విద్యాశాఖ నిర్లక్ష్యానికి 2 పోస్టులు హుళక్కు

**చాట్రాయి, సెప్టెంబరు10, ప్రభాతవార్త**
మండల విద్యాశాఖాధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా నర్సింహారావుపాలెంలో జిల్లా పరిషత్ హైస్కూల్ రెండు ఉపాధ్యాయ పోస్టులకు ఎసరు ఏర్పడింది. సేకరించిన వివరాల ప్రకారం కిలోమీటరు లోపు ఉన్న పాఠశాలలోని పిల్లలను హైస్కూల్‌లో విలీనం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా దీనిలో భాగంగా నర్సింహారావుపాలెం గ్రామంలో రెండు పాఠశాలలు దగ్గరలో ఉండగా ఒక్క పాఠశాలలోని విద్యార్థులను మాత్రమే విలీనం చేశారు. దీనితో సదరు పాఠశాలలో వందలోపు మాత్రమే విద్యార్థులు ఉండటంతో ఆ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడి పోస్టులు హుష్‌కాకి అయ్యాయి. షుమారు 700 మీటర్లు దూరంలో ఉన్న పాఠశాలను విలీనం చేసి 100మీటర్లు దూరంలో పాఠశాలను విలీనం చేయకపోవటం వల్ల ఈ పరిస్థితి దాపురించిందని పోస్టులు పోతే విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఆ గ్రామంలో దగ్గరలో ఉన్న రెండు పాఠశాలలను విలీనం చేస్తే 130మందికి పైగా పిల్లలు అవుతారని అప్పుడు పోస్టులు ఉంటాయని పలువురు తెలియచేస్తున్నారు. అయితే దీనిపై మండల విద్యాశాఖాదికారికి ఎన్ని విధాలుగా చెప్పినా పెడచెవిన పెడుతున్నారని, జిల్లా విద్యాశాఖాదికారి వల్ల కూడా కావటం లేదని కుంటిసాకులు చెపుతున్నారని ఆ గ్రామ ఎం.పి.టి.సి. మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు సోమవారం గ్రామంలో ఆందోళన చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు పలువురు తెలియచేస్తున్నారు. విద్యాశాఖ ఉన్నతాదికారులు ఇప్పటికైనా స్పందించి పోస్టులు పోకుండా తగు చర్యలు తీసుకొని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# వాస్తవాలను వక్రీకరిస్తూ ఆధారాల్లేని వార్తలు ప్రచురిస్తే కఠిన చర్యలు తప్పవు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఎవరైనా వాస్తవాలను వ క్రీకరిస్తూ నిరాధార వార్తలు ప్రచురించినా, ప్రచారంచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పుల్లా చంద్రశేఖర్ హెచ్చరించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వత్సవాయి మండలం మక్కపేటకు చెందిన ఒక వ్యక్తిపై వత్సవాయి పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు గతంలోనే నమోదైవున్నాయని, తాను విలేకరిగా చెప్పుకుంటూ తన బంధువు పేరును దొంగతనం కేసు నుండి ముద్దాయిగా తొలగించాలని అడగటంతో అందుకు వత్సవాయి ఎస్‌ఐ సహకరించలేదని కక్షను పెంచుకుని ఎస్‌ఐ, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ తదితరులపై కోర్టులో ప్రైవేట్ కేసు వేశారని వివరించారు. ఒక కేసులో అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపటం జరిగిందని, అప్పుడు అతడి వంటిపై ఎలాంటి గాయాలు లేవని వైద్యాధికారి సర్టిఫికెట్ జారీచేశారని, కోర్టులో కూడా తనను ఎవ్వరూ కొట్టలేదని చెప్పిన వ్యక్తి రెండవ కేసులో విచారణ జరుగుతుండగా తానే ముద్దాయినని కోర్టులో లొంగిపోవటం కూడా జరిగిందన్నారు. అయినప్పటికీ కోర్టువారి ఆదేశాలతో వేరే ఎస్‌ఐతో కేసు నమోదు చేశామని, కేసు నమోదైనంతమాత్రాన దోషులు కారని అన్నారు. కొందరు విలేకరులు అవాస్తవాలను ప్రచురిస్తున్నారని, అసత్య ప్రచారాలుచేస్తే వారికి నోటీసులు ఇచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పేర్కొన్నారు. కొందరు అక్రిడేషన్ లేని విలేకరులు ఇలాంటి అసత్యవార్తలు ప్రచురిస్తున్నారని, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

VAARTHA CLASSIFIEDS

RECRUITMENT

★ WANTED BRANCH administrator/Product Manager/ HR and Student counselors with knowledge on UPSC-CSE/ Group I, II and other competitive exams.Vijetha IAS Academy Vijayawada 9908408808 vijetha iasacademyvja@gmail.com.
(Ro.No.27750)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# భయపెడుతున్న మహమ్మారి కరోనా

## 61.32 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు - 65.15 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, సెప్టెంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సగటున ప్రతి పదిలక్షల జనాభాలో వైరస్ సోకుతున్న ప్రజానీకం కూడా పెరుగుతున్నారు. శనివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 61.32కోట్లమందికి వైరస్‌సోకి 65.15 లక్షలమంది చనిపోయారు. మరో 41,907 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 59.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.51 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.08 లక్షలమంది చనిపోయారు. మరో 9057 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.73 కోట్లకుపైగానమోదుకాగా మరో 39.96 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.51 కోట్లకు కరోనాకేసులుపెరిగాయి. వాటిలో 15.29 లక్షలవరకూ మరణాలున్నాయి. రికవరీలు 10.91 కోట్లకుపెరిగితే మరో 44.53 లక్షలకేసులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి. ఆసియా దేశాల్లో మొత్తం 18.62 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.72 లక్షలమంది చనిపోయారు. మరో 12,093 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.91కోట్లవరకూ నమోదుకాగామరో 56.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.27 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.19 కోట్లకుపైగా ఉంటే మరో 5.55 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.99 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కేసులునమోదయ్యాయి.

20,030 వరకూ మరణాలుసంభవించాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,65,255 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# దేశం ఎదుగుదలను చూసి గర్వపడుతున్నా



## ప్రధానమంత్రి నరేంద్రమోడీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: దేశంల అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని సైన్స్ సిటీలో రెండు రోజుల సెంటర్-స్టేట్స్ సైన్స్ క్లాన్ కేవ్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 46వ స్థానానికి ఎదిగిందని, 2015లో 81వ స్థానంలో ఉండగా, అతి తక్కువ కాలంలో 25 స్థానాలు ఎగబాకిందని గుర్తుచేశారు. అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందుతున్న తీరు చూసి ఎంతో గర్వపడుతున్నాలన్నారు. శాస్త్రవేత్తలకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించాలని, రాష్ట్రాల్లో అవసరం మేరకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్‌లను నిర్మించడంలో రాష్ట్రాలు తమ వంతు కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కోరారు. రాష్ట్రాల్లోని ఉన్నత విద్యాసంస్థల్లో ఇన్నోవేషన్ ల్యాబ్‌ల సంఖ్యను పెంచాలన్నారు. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక సమస్యలకు సైన్స్ ఆధారిత పరిష్కారాలను కనుగొనాల్సిన అవసరం ఉందన్నారు. 2014 నుంచి సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో గణనీయంగా పెట్టుబడులు పెరిగాయన్నారు. అన్ని రంగాల్లో భారత్‌ను పరిశోధన, ఆవిష్కరణల ప్రపంచ కేంద్రంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పరిశోధనలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. అందరికీ అందుబాటులో గృహాలు, వ్యవసాయం, ఆర్థిక వృద్ధికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించాలన్నారు. జై జవాన్, జై కిషణన, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ అనే నినాదంతో నేటి నయా భారత్ ముందుకు సాగుతుందన్నారు. నేడు భారత్ నాల్గవ పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వస్తోందన్నారు. మన శాస్త్రవేత్తల విజయాలను పండుగగా జరుపుతకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచించారు.

## పాములతో బెదిరిపోతున్న బెంగళూరు వాసులు

**బెంగళూరు, సెప్టెంబరు 10:** భారీ వర్షాలకు డ్రైనేజీలే పొంగిపొర్లి, ముంపునకు గురైన బెంగళూరు వాసులు ఇప్పుడు పాములతో హడలిపోతున్నారు. ఇళ్లను శుభ్రం చేసుకునే క్రమంలో పాములు, ఎలుకలు బయటపడుతున్నాయి. వాటిని బయటకు పంపించేందుకు ఇరుగుపొరుగు, నిపుణుల సాయం కోరుతున్నారు. గత రెండు రోజుల్లోనే నగర వ్యాప్తంగా పాము కాట్ల కేసులు వందల సంఖ్యలో వెలుగు చేసినట్లు బెంగళూరు మిర్రర్ తెలిపింది. బెంగళూరులోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ స్నేక్ వీనమ్ సెరమ్ ఇంజెక్షన్ల నిల్వలు కూడా అయిపోయాయి. ఒకేసారి భారీ సంఖ్యలో పాము కాటు కేసులు రావడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. బాప్టిస్ట్, బౌరింగ్, సెంట్ జాన్స్ హాస్పిటల్స్‌లో యాంటీ స్నేక్ వీనమ్ ఇంజెక్షన్ల నిల్వలు ఎక్కువగా ఉంటుంటాయి. ఈ ఆసుపత్రులు ఎక్కువగా పాము కాటు కేసులను ట్రీట్ చేస్తుంటాయి. ఇక్కడ కూడా ఇంజెక్షన్లు అందుబాటులో లేకుండా పోయాయి. రక్త పింజర, కోబ్రా, కట్ల పాము, కామన్ క్రైట్ రకాలు ఎక్కువగా బెంగళూరులో కనిపిస్తుంటాయి. వర్షపు నీటికి చాలా వరకు కొట్టుకుపోగా, మిగిలిన పాములు, ఎలుకలు ఇళ్లల్లోకి చేరిపోయాయి. కొన్ని రోజులుగా ఆహారం లేకపోవడంతో ఇవి దాడి చేసే గుణంతో ఉంటాయని నిపుణులు అంటున్నారు.



## బ్రిటన్ మహారాణి ఎలిజబెత్-2 నాటి పర్యటనతో చరిత్రలో నిలిచిన దేవరయాంజాల్ గ్రామం

**సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** గత 38సంవత్సరాల క్రితం దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేయటం, ఆ గ్రామం చరిత్రలో నిలిచిందని చెప్పవచ్చు. ఆమె దేవరయాంజాల్‌లో 20నవంబరు1983సంవత్సరంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంను సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకుని ఆమె పూజలు చేశారు. అయితే గురువారం రాత్రి బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ పరమపదించారని ఈ విషయం తెలుసుకున్న దేవరయాంజాల్ గ్రామస్తులు కలత చెందారు. నాడు ఆమె పర్యటించిన స్మృతులను,జ్ఞాపకాలను గ్రామస్తులు, నాయకులు స్మరించుకున్నారు. ఆమె మరణం పట్ల దేవరయాంజాల్ గ్రామం పలువురు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నాడు బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించి దేశంలోనే దేవరయాంజాల్ గ్రామాన్ని చరిత్రకు ఎక్కించారని అప్పటి గ్రామ సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆమె మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపి ఆత్మకుశాంతి కల్గించాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అయితే భారతదేశంలో 10రోజుల పర్యటనలో భాగంగ ఆమె దేవరయాంజాల్ గ్రామాన్ని సందర్శించారు. అయితే దేశంలో హైదరాబాద్ చేరువలో ఒక గ్రామంలో పర్యటించనున్నట్లు నెల రోజుల ముందుగా ఆమె తెలుపటంతో హైదరాబాద్ నగరానికి చేరువలో ఉన్న నాటి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్ గ్రామాన్ని ప్రభుత్వం ఎంపిక చేయటం జరిగింది. దీంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావును కలిసి దేవరయాంజాల్ గ్రామానికి బ్రిటన్ ఎలిజబెత్ రెండవ మహారాణి విచ్చేస్తున్నారని గ్రామాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కలిసి కోరగా 10లక్షల రూపాయలు మంజూరు ఇచ్చారని దేవరయాంజాల్ గ్రామ అప్పటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దేవరయాంజాల్ గ్రామంతో మాజీ సిఎం ఎన్‌టి రామారావుకు సినిమాషూటింగ్‌లతో సంబంధం ఉండి గ్రామానికి కూడ ప్రాధాన్యత ఇచ్చినట్లు కూడ తెలిపారు. వెంటనే గ్రామాన్ని నాటి సిఎస్, జిల్లా కలెక్టర్ గ్రామాన్ని పర్యటించి పనులు వేగవంతంగ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవటం జరిగిందని చెప్పవచ్చు. ఆమె 20నవంబరు 1983లో దేవరయాంజాల్ గ్రామాన్ని క్వీన్ ఎలిజబెత్ రెండవ మహారాణి పర్యటించి గ్రామంలో నిర్మాణాలు జరిగిన వీకర్‌సెక్షన్ కాలనీని, షాపింగ్ కాంప్లెక్స్‌ను, ఎస్సీ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. అదే విధంగ గోబర్‌గ్యాస్‌ను, బయోగ్యాస్‌ను ఎలిజబెత్ రెండవ మహారాణి ప్రారంభించారు. దేవరయాంజాల్ గ్రామంలో అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాల శిలాఫలకాలు ఉండి ఆమె పర్యటన గుర్తింపును ఇప్పటికీ ఇస్తున్నాయి. సుమారు 70ఏళ్ల పాటు ఎలిజబెత్ 2 మహారాణి పాలన కొనసాగటం, ఆమె హయాంలో 1983నవంబరు 20వ తేదీన శామీర్‌పేట మండలంలోని దేవరయాంజాల్‌ను సందర్శించటం చారిత్రాత్మకమని స్థానికులు భావిస్తున్నారు. అయితే దేవరయాంజాల్ గ్రామంలో బ్రిటన్ రెండవ మహారాణి ఎలిజబెత్ మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని నాటి సర్పంచు పీసరి శ్రీనివాస్‌రెడ్డితో పాటు, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డి, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మాజీ ఉసర్పంచు టి.శంకర్‌గౌడ్, నాయకులు పి.లక్ష్మినారాయణ, హరిగోపాల్, పలువురు తెలియజేశారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5552, మృతులు,16

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,44,87,703

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5552కేసులు నమోదయ్యాయి. 16మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,87,703కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,13,294మంది కోలుకోగా 46,270మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందారు.


## పోలీస్‌స్టేషన్‌లోనే సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఎఎస్ఐ ఆత్మహత్య

**చండీఘర్, సెప్టెంబరు 10:** పోలీస్‌స్టేషన్‌లోనే ఒక ఎఎస్ఐ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని చనిపోయిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. పైగా తన చావుకు కారణం తనపై అధికారి మాత్రమేనని ఒక విడియోరికార్డుచేసి అనంతరం కాల్చుకుని చనిపోయినట్లు తేలింది. సతీష్‌కుమార్ అనే ఈ ఎఎస్ఐ హోషియార్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో పోస్టింగ్ పొందారు. తాండా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒ ఓంకార్‌సింగ్ ఒక తనిఖీ సందర్భంగా తనను దూషించినట్లు ఆ విడియోలో వెల్లడించాడు. తనను అలా దూషించి అవమానించడం కంటే తనను ఒక్కసారిగా కాల్చి చంపాలని కూడా చెప్పానని విడియోలో చనిపోయేముందు ఎఎస్ఐ వెల్ల డించాడు. ఎస్‌హెచ్ఒ తాను ఇచ్చిన జవాబు లతో సంతృప్తి చెందకపోవడం వల్లనే ఇలా జరిగిందని స్టేషన్ సిబ్బంది పేర్కొన్నారు. పంజాబ్ హర్యానా హైకోర్టులో ఉన్న కేసుల వివరాలను ఎస్‌హెచ్ఒ కోరారు. తాను వెంటనే ఒక్కకేసు మాత్రమే ఉందని, అంతేకాకుండా ఇతర కేసుల వివరాలను సంబంధిత దర్యాప్తు అధికారులనుంచి తీసుకుంటున్నట్లు చెప్పానన్నాడు. దీనితో వెంటనే తనపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ దూషించాడని, అంతేకాకుండా తనపై రికార్డు బుక్‌లో ఫిర్యాదును నమోదుచేసాడని అన్నాడు. ఈసంఘటనతోనే తాను ఇక చనిపోవాలని భావించానన్నాడు. ఈ సంఘటనతో ఎస్‌హెచ్ఒను దర్యాప్తు నిమిత్తం మరొక పోలీస్‌స్టేషన్‌కు బదలీ చేసారు.

## రాహుల్ ది భారత్ తోడో యాత్ర: బిజెపి ఫైర్

### క్రైస్తవ మతగురువు వ్యాఖ్యలే నిదర్శనం


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** భారత్ బిజెపి సాగిస్తున్న విద్వేష రాకీయాలకు నిరసనగా కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రపై అధికార పార్టీ విమర్శల దాడి సాగిస్తోంది. తమిళనడులో రాహుల్ యాత్రలో భాగంగా ఓ క్రైస్తవ మతగురువు చెప్పిన మాటల్ని లక్ష్యంగా చేసుకుని బిజెపి ఆయన్ను టార్గెట్ చేస్తోంది. భారత్ జోడో యాత్రలో వివాదాస్పద క్రైస్తవ మతగురువు జార్జ్ పొన్నయ్యతో కాంగ్రెస్ ఎంపీ



రాహుల్ గాంధీ సమావేశం కావడంపై బిజెపి విమర్శలు మొదలుపెట్టింది. దీనిపై కాంగ్రెస్ కూడా తీవ్రస్థాయిలో మండిపడుతోంది. విడియోలో క్రైస్తవ గురువు' యేసు నిజమైన దేవుడు..శక్తిలా కాదు' అంటున్న విడియో వైరల్ అవుతోంది. దీంతో బిజెపి విమర్శలు సాగిస్తోంది. రాహుల్ గాంధీ, జార్జ్ పొన్నయ్య టెట్-ఎ-టెట్ విడియోను ట్విట్టర్‌లో షేర్ చేస్తూ బిజెపి అధికార ప్రతినిధి షెహజాద్ పునావాలా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీని కలిసిన జార్జ్ పొన్నయ్య శక్తే కాదు ఇతర దేవుళ్లెవరూ లేరు ఏసు ఒక్కరే దేవుడు' అని చెప్పారు. ఈ వ్యక్తి హిందూ ద్వేషంతో ఇంతకుముందు అరెస్టయ్యాడని బిజెపి ఆరోపిస్తోంది. భారత మాత యొక్క మలినాలు మనల్ని కలుషితం చేయకూడదు కాబట్టి నేను బూట్లు ధరిస్తాను. భారత్ టోడో చిహ్నాలతో భారత్ జోడో? అంటూ పూనావాలా సెటైర్లు వేశారు. దీనిపై స్పందించిన కాంగ్రెస్, ఉద్దేశపూర్వకంగా ఈ విడియోల బిజెపిని తిడుతూ ఆడియో మార్ఫింగ్ చేశారని పేర్కొంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర విజయవంతమవుతుందని భయపడి కాషాయ పార్టీ 'ద్వేషపూరిత కర్మాగారం' 'అపచారం' లో మునిగిపోయిందని ఆరోపించింది. బిజెపి ద్వేషపూరిత కర్మాగారం నుంచి ఒక దారుణమైన ట్వీట్ హాల్ చల్ చేస్తోంది. ఆడియోలో రికార్డయిన దానికి ఎలాంటి సంబంధం లేదు. భారత్ జోడో యాత్ర విజయవంతంగా ప్రారంభించిన తర్వాత ఇంత భారీ స్పందన వచ్చిన తర్వాత మరింత నిరాశాజనకంగా మారిన విలక్షణమైన బిజెపి అల్లరి ఇది అని కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ ట్వీట్ చేశారు.

# మహిళాపోలీస్‌పై కమిషన్ చైర్‌పర్సన్ ఆగ్రహం

**ఛండీఘర్, సెప్టెంబరు 10:** భార్యాభర్తలమధ్య జరిగిన వివాదంపరిష్కారంలో పోలీస్ చర్యలపట్ల తీవ్ర అసంతృప్తిచెందిన హర్యానా మహిళా కమిషన్ ఛైర్మన్ రేణుభాటియా ఒక మహిళా పోలీస్ అధికారిపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఆ అధికారి తన నివేదికను వినిపించబోతుండగా బయటికిపో అంటూతీవ్ర స్వరంతో హెచ్చరించడంతో మహిళా పోలీస్ అధికారి కూడా తామేమీ అవమానం పొందడానికి ఈసమావేశానికి రాలేదని ఎదురుతిరగడంతో పోలీసులు ఆమెను బయటికి పంపించాలంటూ ఆదేశాలు జారీచేసారు. అదే సమావేశానికి హాజరైన కొందరుమహిళా అధికారులు ఆమెకు సర్దిచెప్పి బయటికి పంపించేసారు. అయితే ఈసంఘటన సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో మహిళా కమిషన్ ఛైర్మన్ వివరణ ఇచ్చుకున్నారు. మీరు ఆతడిని మూడుసార్లు కొట్టారు. ఆ యువతిని మీరు మూడుపర్యాయాలుపరీక్షలుజరిపారు. బయటికిపో ఇకపై నువ్వేమి చెప్పినా నేను వినేదిలేదు అంటూ ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. దీనిపై సంబంధిత పోలీస్ అధికారి తీవ్రనిరసన వ్యక్తంచేయడంతో స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆమెను బయటికి తీసుకెళ్లండి ఆమెపై శాఖాపరమైన విచారణచేయండి అంటూ ఆదేశించారు. భార్యాభర్తల వివాదం పరిష్కరించడంలో మహిళా అధికారి



వ్యవహారశైలిపైనే మహిళా కమిషన్‌ఛైర్మన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారని తెలుస్తోంది. అఈనంతరం ఆమె మాట్లాడుతూ ఈకేసులోభర్త భార్యపట్ల కమిషన్, పోలీస్‌ల ఎదుటే అనేకసార్లు అసభ్యంగా ప్రవర్తించాడని, ఆతడు భార్యను వదిలించుకోవాలనిచూస్తున్నాడని, ఆరోగ్యంగా లేదని సాకులు చెప్పాడని భాటియా వెల్లడించారు. ఇద్దరికీ వైద్యపరీక్షలునిర్వహించాలనిచూసామని, మహిలకు మూడుసార్లుపరీక్షలుజరిగినా భర్త పరీక్షలకు రాలేదని తెలిపారు.

విచారణ అధికారి కూడా భర్తను తీసుకురావడంలో విఫలం అయ్యారన్నారు. దీనిపై ఆ మహిళా అధికారిపై శాఖాపరమైన విచారణకు ఆదేశించినట్లు రేణుభాటియా తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థలో నూతన శకం

### 12 నుంచి సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు డివిజన్లలో 130 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తనున్న రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ నెల 12 నుంచి నూతన శకం ఆరంభం కానుంది. రైల్వే పరిశోధన సంస్థ అయిన ఆర్‌డిఎస్ఒ ప్రమాణాలకు అనుగుణంగా రైలు మార్గాన్ని వంతెనలను, సిగ్నల్, టెలికాం, పటిష్టం చేయడంతోపాటు జరమని దేశపు అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో కూడిన కోచింగ్ ( ప్రయాణికుల) రైళ్ల వేగాన్ని గంటకు 130 కిలోమీరట్ల వేగంతో నడిపేందుకు సంబంధించిన ఆదేశాలను ఉన్నతాధికారులు జారీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో.. బల్హార్షా-విజయవాడల మధ్య 451.5 కిలోమీరట్లు, సికింద్రాబాద్-ఖాజీపేటల మధ్య 130.53 కిలోమీటర్లు, విజయవాడ డివిజన్ పరిధిలో గూడూరు-విజయవాడల మధ్య 254.99 కి.మీ., గుత్తి-రేణిగుంటల మధ్య 280.95 కిలోమీటర్ల లోని ఎగువ, దిగువ రైలు మార్గాలపై ఈ నెల 12 సోమవారం నుంచి గంటకు 130 కిలోమీర్ల వేగంతో రైళ్లు పరుగెత్తనున్నాయి. ఇందుకు సంబంధించి రైలు మార్గం, వంతెనలు, సిగ్నల్, టెలికాం, విద్యుదీకరణ విభాగాలలో తీసుకున్న పటిష్టమైన భద్రత చర్యలతో రైల్వే పరిశోధన సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా పటిష్టంగా ఉండటంతో ఈ మార్గాలలో గంటకు 130కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు రైల్వే భద్రతా కమిషనర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఈ మార్గాలలో ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ తొలి సారిగా 130 కిలోమీర్టల వేగంతో రైళ్లను నడుపనుంది. ఇదిలా ఉండగా, మెకానికల్, ఎలక్ట్రికల్, ఇంజినీరింగ్, సిగ్నల్, టెలికాం, లోకో రన్నింగ్, ట్రాఫిక్ రన్నింగ్ తదితర విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది విధుల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించేలా తగు చర్యలు తీసుకుంటూ, పర్యవేక్షించాల్సి ఉంది.

## అక్టోబర్‌లో పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్ ప్రయోగం

### - షార్‌ను చేరుకున్న యూకే ఉపగ్రహాలు

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 10 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి పీఎస్ఎల్‌వీ సీ-54 ఏర్పాట్లు మొదలయ్యాయి. అక్టోబర్‌లో ఈ రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ఇందులో అమర్చి అంతరిక్ష కక్ష్యకు చేరవేస్తారు. ఇటీవల స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ ప్రయోగం విఫలమైన నేపథ్యంలో భారత్‌కు ఎంతో కలిసివచ్చిన పీఎస్ఎల్‌వీ రాకెట్‌ను ప్రయోగించి విజయాన్ని దక్కించుకోవాలని శాస్త్రవేత్తలు ప్రయత్నిస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన 34 ఉపగ్రహాలను భద్రత ఏర్పాట్ల మధ్య షార్‌కు తరలించారు.



## సరిహద్దుల్లో చైనాకు భారత్ షాక్


### దేశ సరిహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడవైన వంతెన

**చైనా, సెప్టెంబరు 10:** అరుణాచల్ ప్రదేశ్ తనదేనంటూ పదే పదే కవ్వింపులకు పాల్పడుతున్న చైనాకు భారత్ ఊహించని షాక్ ఇచ్చింది. 60 టన్నుల బరువుండే భారీ యుద్ధ ట్యాంకులను కూడా తట్టుకొని దేశ సరహద్దులకు సులభంగా చేరుకోవడానికి నీటిలో అతి పొడమైన వంతెనను నిర్మించింది. భారత సైన్యంలో ఉండే టి-72, అర్జున్ లాంటి భారీ యుద్ధ ట్యాంకులను ఈ వంతెన ద్వారా సరిహద్దుల్లోకి సులభంగా తీసుకుపోవచ్చు. కీలకమైన సమయాల్లో సైనికులను తరలించడానికి కూడా ఈ వంతెన ఉపయోగపడుతుంది. మొత్తం 9.15 కిలోమీటర్ల పొడవుంటే ఈ సేతు అస్సాం-అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను కలుపుతోంది. అస్సాంలోని తిన్‌సుకియా జిల్లా దక్షిణ దిక్కులో ఉన్న ధోలా నుంచి ఉత్తర దిక్కులో ఉన్న సాదియా గ్రామాన్ని కలుపుతూ ఈ వంతెనను భారత ప్రభుత్వం నిర్మించింది. బ్రహ్మపుత్ర నదికి ఉపనదిగా ఉన్న లోహిత్‌పై నిర్మించడంలో దీనిని ధోలా సాదియా బ్రిడ్జిగా పిలుస్తారు. నీటిలో స్తంభాలపై నిర్మించిన ఈతి పొడవైన వంతెనగా ఇది రికార్డు సృష్టించింది. దేశ రక్షణకు కీలకంగా ఉండడంతో పాటు రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలకు సమయాన్ని కుదించడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. అస్సాంకు చెందిన రచయిత, నటుడు, నిర్మాత భూపేన్ హజారికా పేరును ఈ వంతెనకు పెట్టారు. భూపేన్ హజారికా సేతుగా నామకరణం చేసింది. హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ వెయ్యి కోట్ల రూపాయల వ్యయంతో దీన్ని నిర్మించింది. 2011 నవంబరులో నిర్మాణాన్ని ప్రారంభించి 2017లో పూర్తిచేసింది. ఈ వంతెన వల్ల అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రకృతి దృశ్యాలను వీక్షించడానికి, బౌద్ధారామాలను చూడాలనుకునేవారు ఈ వంతెన మీదగా ప్రయాణం చేయవచ్చు.

తిన్‌సుకియాకి 17 కిలోమీటర్ల దూరంలోని బెల్ టెంపుల్ ఉంది. ఇక్కడ కొలువైన పరమ శివుడికి ఒక గంట బహూకరిస్తే కోర్కెలు నెలవేరతాయన్నది భక్తుల నమ్మకం. ఇక్కడ ఉన్న పెద్ద మర్రిచెట్టుకు గంటను కట్టి భక్తులు తమ కోర్కెలు ఆ భగవంతుడికి విన్నవించుకుంటారు.

## నకిలీ గేమింగ్ యాప్ ప్రమోటర్ల నుండి రూ.17.32 కోట్లు స్వాధీనం

### కోల్‌కతాలో ఇడి బృందాల దాడుల్లో బయటపడిన ఘరానా దోపిడీ



**న్యూఢిల్లీ, కోల్‌కతా, సెప్టెంబరు 10:** మనీలాండరింగ్ విచారణలో భాగంగా కోల్‌కతాకు చెందిన మొబైల్ యాప్ కంపెనీ ప్రమోటర్ల నుండి శనివారం దాదాపు రూ.17.32 కోట్లు స్వాధీనం చేసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్. ఒక పడకపై రూ.500 నోట్లకట్టలు, విడిగా ఒక కవర్‌లో రూ.2,000, 200 నోట్లు ఉన్న ఒక ఫొటోను ఫెడరల్ ఏజెన్సీ విడుదల చేసింది. ఇ నగ్గెట్స్ పేరుతో గేమింగ్ యాప్ ఆరు ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలిందని ఇడి చెప్పింది. అమిర్‌ఖాన్ అనే అతను మరికొంతమందితో కలిసి ప్రమోటర్‌గా గుర్తించబడుతున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఒక నివేదికలో పేర్కొంది. వీరి వద్ద చేసిన సోదాల్లో దొరికిన రూ.17.32కోట్ల నగదు ఉందని ఇడి చెప్పింది. 2021 ఫిబ్రవరిలో ఈ కంపెనీ, ప్రమోటర్లపై కోలకతా పోలీసులు మనీలాండరింగ్ కేసు పెట్టితో పాటు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫెడరల్ ఏజెన్సీ అధికారులు కోల్‌కతాలోని కోర్టును ఆశ్రయించే ముందు పార్క్‌స్ట్రీట్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. నెసార్ అహ్మద్ ఖాన్ అనే వ్యక్తి కొడుకు అమీర్‌ఖాన్ నగ్గెట్స్ పేరుతో మొబైల్ గేమింగ్ అప్లికేషన్‌ను రూపొందించాడన్నారు. దీంతోనే అతను పబ్లిక్‌ను మోసం చేశాడని ఏజెన్సీ ఆరోపించింది. ఈ యాప్‌లో చేరిన వినియోగదారులు పెట్టుబడిపై కమిషన్ తీసుకోవచ్చని, అదేవిధంగా విత్‌డ్రా కూడా సులువుగా చేసుకోవచ్చని జనాన్ని నమ్మించారన్నారు.

## కేరళలో ప్రవేశించిన భారత్‌జోడోయాత్ర

### తమిళనాడు, కేరళ సరిహద్దుల్లో రాహుల్‌కు ఘనస్వాగతం

**తిరువనంతపురం, సెప్టెంబరు 10:** తమిళనాడులోని కన్యాకుమారినుంచి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడో యాత్ర కేరళలోకి ప్రవేశించింది. కేరళప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కూడా కేరళలోకి ప్రవేశించిన భారత్‌జోడోయాత్రకు ఘనంగా స్వాగతం పలికింది. మిలేకదమ్, జుడే వతన్ నినాదంతో మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పాల్గొంటున్న ఈ యాత్రలో ఇప్పటికి మూడురోజులుపూర్తి అయ్యాయి. రోజుకు సగటున 24 కిలోమీటర్ల మేర యాత్రనునిర్వహిస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు ప్రముఖులందరినీ కలుసుకుంటున్నారు. యాత్రవెంబడి సామాన్యుల ఘోష కళ్లకుకట్టినట్లు విపడుతోందని ఆయన అన్నారు. కేరళ తమిళనాడు సరిహద్దుల్లోని చెరువువరకోణం, పరస్సల ప్రాంతాలకు చేరుకున్న భారత్‌జోడో యాత్రకు కెపిసిసి అధ్యక్షుడు కె.సుధాకరన్, అసెంబ్లీలో విపక్షనేత విడి సతీషన్, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి తారిఖ్ అన్వర్, మాజీ సిఎం ఊమెన్‌చాంది, మాజీ విపక్షనేత రమేష్‌చెన్నితలయుడిఎఫ్ కన్వీనర్ ఎంఎం హసన్ జోడోయాత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ కోడిక్కున్నిల్‌సురేష్ ఇతర కాంగ్రెస్‌నాయకులు ఎదురేగి స్వాగతం పలికారు. కన్యాకుమారినుంచి పాదయాత్రలో ఎఐసిసి కార్యదర్శి కెసి వేణుగోపాల్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే.

కేరళలో ఈ యాత్ర తిరువనంతపురంనుంచి త్రిసూరువరకూ కొనసాగుతుంది. ఏడుజిల్లాల్లో యాత్రకొనసాగించేందుకు రాష్ట్రనాయకులు ఏర్పాట్లుచేసారు. త్రిసూరునుంచి నీలంబూర్‌మీదుగా కొనసాగుతుంది. ఉదయం ఏడు గంటలనుంచి 11 గంటలవరకూ తిరిగి సాయంత్రం నాలుగు గంటలనుంచి రాత్రి ఏడుగంటలవరకూ కొనసాగిస్తున్నారు. యువత, పార్టీ కార్యకర్తలు, రైతులు, వివిధరంగాల కార్మికులతో రాహుల్‌ముఖాముః చర్చలుజరుపుతున్నారు. రాహుల్‌తో మాట్లాడేందుకు ఉత్సాహం చూపించేవారికోసం కెపిసిసి సబ్‌కమిటీలను ఏర్పాటుచేసింది. కెపిసిసి కేంద్ర కార్యాలయంలో 24 గంటలపాటు కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసారు. రిసిప్షన్‌కమిటీలు అన్ని జిల్లాల్లోను ఏర్పాటుచేసారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

# ఆత్మహత్యలు ఆ విద్యార్థుల్లోనే ఎక్కువ : డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

## తల్లిదండ్రులు పిల్లలపై చదువుల ఒత్తిడి తగ్గించే విధంగా కృషి చేయాలన్న వైనం

## కౌన్సిలింగ్, డిప్రెషన్ మెడిసిన్స్‌తో ఆత్మహత్యలను నివారించవచ్చన్న సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** డిప్రెషన్, సైక్రియాట్రిక్ ప్లాబ్రమ్స్ ఉన్న వారిని గుర్తించి, వారికి కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి వారు ఆత్మహత్యకు పాల్పడకుండా రక్షించుకునే అవకాశం ఉందని రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ వారి అధ్వర్యంలో సంయుక్తంగతా విజయవాడ బెంజి సర్కిల్ వద్ద నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి,నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు ఆత్మహత్యలను నివారించడానికి,ప్రజల్లో చైతన్యం కల్పించడానికి బెజవాడ బెంజి సర్కిల్ ద్ద పోస్టర్‌ను ఆవిష్కరించడంతో పాటు, విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ అనంతరం బెంజి సర్కిల్ వద్ద జెండా ఊపి వారు ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఆత్మహత్యల నివారణ దినం జరుగుతుందన్నారు. లక్ష మందిలో 30-35 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని,మన దేశ గణాంకాల ప్రకారం లక్ష మందిలో 12-15 మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని, ముఖ్యంగా 15 నుండి 35 సంవత్సరాల వయస్సు వారిలో ప్రతి మూడు కారణాలలో ఒక కారణంచే ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఒకపు ఊపదు రైతుల ఆత్మహత్యలుండేవని, అలాంటిది ఇప్పుడు అన్ని వర్గాల వారిలో ధనికులు,పేదలు అనే తేడా లేకుండా,వృత్తితో సంబంధం లేకుండా ఆత్మహత్యలకు పాల్పడటం జరుగుతోందన్నారు. ఎక్కువగా 8 నుండి 12వ తరగతి విద్యార్థులు చదువుల వల్ల డిస్టర్బ్ అవుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లలపై చదువుల ఒత్తిడిని తగ్గించే విధంగా చేయాలని, ఇప్పటతికే క్వాలిటీ ఎడ్యుకేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా మార్పులు తెచ్చిందని, యువతీ యువకులకు కౌన్సిలింగ్ ఇప్పిస్తూ ఉండాలన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్సల్టింగ్ బిహేవియర్ ఉండకూడదని చెబుతూనే ఉంటానని తెలిపారు తల్లిదండ్రులు గొడవలు పడుతుంటే సైక్రియాట్రిస్ట్‌ల దగ్గరికి వెళాలని పిల్లలు చెప్పాలని, ఆత్యహత్యలను నివారించడానికి ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకునే వారిలో రెండు రకాలుగా చేసుకుంటూ ఉంటారని,కొంతమంది క్షణికావేశంతో చేసుకుంటారని, వ్యక్తిత్వంలో మార్పులను గమనిస్తే వాళ్ళను రక్షించుకునే అవకాశం ఉంటుందన్నారు. క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడేవారిని ఆపగలిగితే తర్వాత వారే అనవసరంగా ఇలా చేశానని భాధపడతారన్నారు. డిప్రెషన్, సైక్రియాట్రిక్ ప్రాబ్లమ్స్ ఉన్న వారిని గుర్తిస్తే కౌన్సిలింగ్ ద్వారా లేదా డిప్రెషన్ మెడిసిన్స్‌తో నయం చేసి రక్షించుకునే అవకాశం ఉందన్నారు. అన్ని ఆత్మహత్యలను ఆపలేకపోయినా ఎన్నో కొన్ని ఆపడానికి అవకాశం ఉంటుందనే ఈ అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. వ్యక్తిగతంగా కూడ ప్రతి ఒక్కరు వారి సమస్యల నుండి మానసికంగా శారీరకంగా ధైర్యం తెచ్చుకొని సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలని, ఏ విధంగా సమస్యను పరిష్కరించుకోవాలని,దృష్టి పెట్టి జీవితాన్ని కొనసాగించాలని సూచించారు. అనంతరం ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీ అధికారులు మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ లోని పలు అంశాల గురించి,ఆత్మహత్యల నివారణ కోసం ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్న విషయాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఐజి రాజశేఖర్‌బాబు,డిప్యూటీ పోలీస్ కమీషనర్లు విశాల్ గున్ని,మేరీ ప్రశాంతి,ఇతర పోలీస్ అధికారులు,ఇండియన్ సైక్రియాట్రిక్ సొసైటీకి చెందిన డాక్టర్ వై.ప్రభాకర్,డాక్టర్ ఐవిఎల్ నర్సింహారావు,డాక్టర్ జివిఎస్ మూర్తి,డాక్టర్ రామసుబ్బారెడ్డి,డాక్టర్ పి.సుధాకర్,ఇతర డాక్టర్లు,సిబ్బంది,ఎన్టీఆర్ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 1400 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణలంక వరద ముంపు భాధితులకు సహాయ చర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

## సెంట్రల్‌లో 14 గృహాలు, తూర్పులో 12 ఇళ్లు వరద నీటితో దిగ్బంధం



**విజయవాడ,సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రకాశం బ్యారేజికు బారీ స్థాయిలో వరద నీరు చేరుకుంటుందని బ్యారేజి నుండి దిగువకు 5 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో కృష్ణలంకలో వరద ముంపుకు గురైన ప్రాంతాలను శనివారం రాత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు హుటాహుటిన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కృష్ణలంక రణధీవెనగర్,సత్యంగారి దొడ్డి,సాయిబాబా గుడి సమీపంలో ముంపుకు గురైన గృహాలను ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగా పులిచింతల నుండి వరద నీటిని ప్రకాశం బ్యారేజికు విడుదల చేశారని తెలిపారు. సుమారు నాలుగు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజ్‌కు చేరుకోవడంతో అన్ని గేట్లను ఎత్తివేసి 4.3 లక్షల క్యూసెక్కులను దిగువ ప్రాంతానికి విడుదల చేసామన్నారు. ఈ కారణంగా దిగువనున్న కృష్ణానది పరివాహక ప్రాంతమైన కృష్ణలంక ప్రాంతంలో కొన్ని గృహాలు వరద నీటి ముంపుకు గురయ్యాయన్నారు. సెంట్రల్ మండలంలో 14 గృహాలు,తూర్పు మండల పరిధిలో 12 గృహాలు ముంపుకు గురైనట్లు అధికారులు గుర్తించారన్నారు. మరో 20 గృహాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసామన్నారు. వరద తగ్గుముఖం పడితే గృహాల్లో చేరిన నీటిని తోడేందుకు ఆయిల్ ఇంజన్లను సిద్ధం చేసామన్నారు. ముంపుకు గురైన గృహాలకు చెందిన భాధితులను కృష్ణలంక లోని పొట్టి శ్రీరాములు నగరపలక సంస్థ హైస్కూలు నందు పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. అవసరమైతే మరిన్ని గృహాలను ఖాళీ చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలకు ఆయన సూచించారు. భాధితులకవసరమైన సహాచర్యలు చేపట్టాలని రెవిన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రస్తుతం వరద నీరు నిలకడగా ఉందని,వరద మరింత పెరిగినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామన్నారు. రెవిన్యూ,పోలీస్,ఇరిగేషన్,మత్స శాఖ అధికారులు గస్తీ నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించామన్నారు. ఆయనతో పాటు స్థానిక తహశీల్దారు వెన్నెల శ్రీనివాస్,రెవిన్యూ ఇనస్పెక్టర్ నాగమల్లేశ్వరరావు తదితరులున్నారు.



## ఘనంగా ఆచార్య ఉత్సవం

**కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 1 నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజుల పాటు జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. ఈఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి కంకణదారుడైన ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు కంకణ విసర్జన చేసిన అనంతరం వారికి ఆలయంలో ఆచార్య ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మన్, ఈఓ దంపతులను ఆలయంలో అర్చకులు పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆలయంనుండి ఛైర్మన్ మోహన్‌రెడ్డి దంపతులను దేవస్థానం అతిథి గృహం వరకు, ఈఓను కార్యాలయం వరకు మంగళవాయిద్యాలతో తీసుకువెళ్ళి వదిలి పెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఏఈఓలు విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు రమేష్, బాబు, అర్చకులు బాల సుబ్రమణ్యం, బాలాజినాయుడు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు సమాజ మార్పుకు నాంది కావాలి

### - పివోడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** సమాజంలో వైషమ్యాలు సృష్టించి దోపిడీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం కోసం కార్పొరేట్ పెట్టుబడిదారులు మహిళలను తీవ్రంగా దోచుకుంటున్నారని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.పద్మ అన్నారు. శనివారం జంగారెడ్డిగూడెంలో పీవోడబ్ల్యు రాజకీయ శిక్షణా తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి కుర్సం లత అధ్యక్షత వహించారు. పరిణామ క్రమంలో స్త్రీ అనే అంశంపై పద్మ సవివరంగా తెలియజేశారు. చట్టాలు అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా తీసుకొచ్చిన మహిళా చట్టాల పరిరక్షణ కోసం మాట్లాడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా చట్టం ద్వారా పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన రక్షణ మహిళలకు కరువైందని విమర్శించారు. మహిళలకు జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు దాడులను అరికట్టడం కోసం చట్టాలు అమలు కోసం మహిళా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తరగతులు అనంతరం మహిళా సంఘం నాయకులు, మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు, సాంప్రదాయ నృత్యాలు, ఆదివాసీ గిరిజన రేలా పాటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.మణి, నాయకులు వెంకటలక్ష్మి, ఇందిరా రోహిణిదేవి, వెట్టిభారతి, కె.లత, దుర్గ తదితరులు నాయకత్వం వహించారు.

# పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు అయ్యన్నకు లేదు

## డిప్యూటీ సిఎం, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు

**కోటపాడు (విశాఖపట్నం), సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా దేవరాపల్లి ఐ.బి.బంగ్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి టీడీపీ అయ్యన్నపాత్రుడుపై విమర్శలు సంధించారు. పంచాయితీరాజ్ వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక హక్కు అయ్యన్నపాత్రుడుకు లేదన్నారు. అయ్యన్నపాత్రుడుకు ప్రజలు బుద్ధి చెప్పిన మనిషి మారలేదని ఎద్దేవా చేశారు. నర్సీపట్నంలో అయ్యన్నపాత్రుడుకు పట్టిన గతే కుప్పంలో చంద్రబాబుకు పడుతుందని జోష్యం చెప్పారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు బ్యాచ్‌లో అయ్యన్నపాత్రుడు ఒకడు అని అన్నారు. పంచాయితీరాజ్ వ్యవస్థ తీరుపై అయ్యన్నకు బహిరంగ సవాల్ విసిరారు. గతంలో పంచాయితీరాజ్ మంత్రిగా చేసిన నువ్వే వ్యవస్థను నిర్వీర్యం చేసి ఎవ్వరికీ స్వేచ్ఛ లేకుండా చేశావు కదా అని అన్నారు.

గతంలో టీడీపీ నాయకులు జన్మభూమి కమిటీల పేరుతో పంచాయితీ వ్యవస్థ తీవ్ర నష్టం వచ్చిందన్నారు. నీరు చెట్టు కార్యక్రమంలో భారీగా అవినీతి జరిగిందని తెలిపారు.



## సంపూర్ణ స్వాతంత్ర్యం కోరింది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే

### సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** మర్రి విత్తనం చిన్నదే అయినా అది మహా వృక్షంలా సీపీఐ పార్టీ కూడా గొప్పగా పెరుగుతుందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆశా భావం వ్యక్తం చేశారు. తిరుపతి బైరాగి పట్టేడలోని సీపీఐ కార్యాలయంలో రెండో రోజు వర్క్ షాపు ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా శనివారం విచ్చేసిన నారాయణ మాట్లాడుతూ ఈ వర్క్ షాపును చూసిన తరువాత జాతీయ మహాసభలు విజయవంతంగా జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటానికి ముందే పుట్టిన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరింది మాత్రం ఒక్క కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. మీరంతా ఎందుకు సీపీఐలో పనిచేయాలనుకుంటున్నారు, పార్టీలో కష్టాలు తప్ప ఉద్యోగాలు ఇవ్వరు ... ఐనా మీరు ఎర్ర జెండా పట్టుకుని పోరాటం చేస్తున్నారు. భారత దేశాన్ని నడిపంచడానికి ఒక రాజకీయ వ్యవస్థ ఉండాలని చూచించారు. ఆర్ఎస్ఎస్ పుట్టుక మతంతో ప్రారంభమైన అందులో ప్రధానంగా హిందుత్వం అనే పదంతో ప్యూడల్ వ్యవస్థ, భూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలు వచ్చిందన్నారు. 1952 డిసెంబర్ 26న పుట్టింది.

అందరికి భూమి సహజ సిద్ధంగా రాలేదు, దున్నేవానికి భూమికావాలని సీపీఐ పోరాడి భూసంస్కరణలు తీసుకువచ్చి భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. నిజాం నవాబు లక్షల ఎకరాల భూమిని పేదలనవ రానీయకుండా చేశారు. రాజకీయాలలో చాలా మార్పు వచ్చింది.

## ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అదనపు ఎసి బోగీలు

### కోర్బా.. భాగల్పూర్లకు అదనపు స్లీపర్ క్లాస్ బోగీలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రశాంతి, వైన్ గంగా, అంగా ఎక్స్‌ప్రెస్ రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 18463 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 25 నుంచి, బెంగుళూరు నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 18464 ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 26 నుంచి అదనంగా మరో ఎసి మొదటి తరగతికి చెందిన బోగీలను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేశామన్నారు. అలాగే యశ్వంతపూర్ నుంచి కోర్బా వెళ్లే నెంబర్ 1225 వైన్ గంగా బై వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈనెల 13 నుంచి డిసెంబర్ 27 వరకు, కోర్బా నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12252 వైన్‌గంగా బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈ నెల 15 నుంచి 29 వరకు, తాత్కాలిక ప్రాతిపదికన అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీని, ఏర్పాటు చేశామన్నారు. ఎస్ఎంవి బెంగుళూరు నుంచి బాగల్పూర్ వెళ్లే నెంబర్ 12253 అంగా వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 10 నుంచి డిసెంబర్ 24 వరకు, భాగల్పూర్ నుంచి ఎస్ఎంవి బెంగుళూరుకు వెళ్లే నెంబర్ 12254 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తాత్కాలిక ప్రాతిపదికన అదనంగా మరో స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు

### రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వస్తున్నాయని. దేశవిదేశాల్లో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు పేర్కొన్నారు. గోఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం-నెల్లూరుజిల్లా మరియు సింహపురి సేంద్రీయ వ్యవసాయదారుల సంఘం-మత్స్యకార సంక్షేమసమితి ఆధ్వర్యంలో శనివారం నెల్లూరులోని విఆర్ కాలేజీ



గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన సేంద్రీయమేళా-2022 మరియు ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన అనేక సేంద్రీయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి బీదా మస్తాన్‌రావు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయానికి మంచిరోజులు వచ్చాయన్నారు. దేశవిదేశాలలో సేంద్రీయ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్న ఆయన అందుకు అనుగుణంగా రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయాలన్నారు. భారతదేశంలో 28 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సేంద్రీయ వ్యవసాయం విస్తరించివుందన్న ఎంపి నూనెగింజలు, టీ, కాఫీ, సుగంధద్రవ్యాలు, మినుములు, తృణధాన్యాలు, సుగంధద్రవ్యాలు, వరి, పండ్లు తదితరాలు సేంద్రీయ వ్యవసాయం ద్వారా వస్తున్నాయన్నారు. సేంద్రీయ వ్యవసాయానికి ఖర్చు తక్కువగా వుంటుందన్న ఆయన చౌకైన మరియు స్థానికంగా దొరికే ఉత్పాదకాలను వినియోగించి రైతులు సేంద్రీయ వ్యవసాయం చేయవచ్చన్నారు. ఇక సేంద్రీయ వ్యవసాయంలో రసాయనిక ఎరువులు వాడని నేపధ్యంలో తద్వారా వచ్చే ఉత్పత్తులు పోషకవిలువలు కలిగినవిగా, రుచికరమైనవిగా వుంటాయన్నారు.

## బాధిత చిన్నారులకు అండగా ప్రభుత్వం

### ఎంపి విజయసాయిరెడ్డి

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** రాజమహేంద్రవరంలో లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపుల కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఇద్దరు చిన్నారులకు చెరో ఐదు లక్షల రూపాయల వంతున మొత్తం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. లోన్ యాప్ నిర్వాహకుల వేధింపుల కారణంగా దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి సీరియస్‌గా స్పందించారన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్ యువనేత, రాహుల్ గాంధీ 59 ఏసీ కంటైనర్ల కాన్వాయ్‌తో నిర్వహిస్తున్న పాదయాత్ర నుంచి ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా ఉండాలని పిలుపునివ్వడం హాస్యాస్పదంగా ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల ఐకమత్యానికి ఇప్పుడు పిలుపునిచ్చిన పార్టీ ఇటీవల జరిగిన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసే ముందు ఆయా పార్టీలకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ రోజు రోజుకూ పెరుగుతుందని, రానున్న 10, 15 సంవత్సరాల్లో దేశంలో విద్యుత్ డిమాండ్ రెండింతలు పెరుగుతుందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న 13వేల మంది భక్తులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో శనివారం మొత్తం 13 వేల మంది దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారి స్వామివారికి జరిగిన ఆర్జిత సేవల్లో 362 మంది భక్తులు పాల్గొన్నారు. శ్రీ అమ్మవారికి జరిగిన ఖడ్గమాలార్చనలో 18 మంది, చండీహోమంలో 166 మంది, లక్ష కుంకుమార్చనలో 19 మంది, శ్రీ చక్ర నవణార్చనలో 16 మంది, శాంతి కళ్యాణంలో 17మంది, ఇతర ఆర్జిత సేవల్లో 106 మంది, పరోక్ష సేవల్లో 29 మంది పాల్గొనగా, దుర్గమ్మకు 2200 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. అలాగే దుర్గమ్మ మహా ప్రసాదమైన నిత్యా న్నదానంలో 3320 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. దుర్గమ్మను శనివారం ఎమ్మెల్సీ విక్రాంత్ దర్శించుకున్నారు. దుర్గమ్మకు అన్నదాన ట్రస్టుద్వారా రు.6,55,074, విరాళాల ద్వారా రు.7,617, ప్రసాదాల విక్రయం ద్వారా రు.7,29,135, దర్శన టికెట్ల ద్వారా రు.7, 67,000, టోల్‌గేట్ ద్వారా రు.40, 60 0,. రు.6,62,691ల ఆదాయం లభించిందన్నారు.

# అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నాం

## టిడిపి హయాంలో అంతా మాటల్లోనే



### - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో:** సంక్షేమం, అభివృద్ధి అనేవి మా ప్రభుత్వానికి రెండు కళ్లు. కెలుగు దేశం పార్టీ హయాంలో ఇవి మాటలకే పరిమితమైతే జగన్ సీఎం అయ్యాక అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని 8వ డివిన్‌లో కార్పోరేటర్ సుమతితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. టీడీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులు ఆధిపత్యానికే పరిమితమైన జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో టీడీపీ ప్రజా ప్రతినిధులు ఏనాడూ చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని తెలిపారు. తాము గడపగడపకు వెళ్లి ఎవరిని పలకరించినా ప్రభుత్వం పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. కుట్రలు ప్రజలు తిప్పి కొట్టాలి : రాయలసీమ అభివృద్ధి కోసం తాగు, సాగునీటి కోసం గతంలో పోరాటాలు జరిగాయని ఎమ్మెల్యే అనంత తెలిపారు. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రతో సహా మూడు ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. కర్నూలు గతంలో రాజధానిగా ఉండేదని, ఇప్పుడు అక్కడ హైకోర్టును తెద్దామని అనుకుంటే కుట్రలతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండి పడ్డారు. వ్యక్తిత్వ ధూషణలు మానుకోండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంపై వ్యక్తిగత దూషణలను చంద్రబాబు మానుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హితవు పలికారు. మీకూ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తించుకోండి. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అంటారు. ఆ అనుభవం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం పనికి రాలేదు. అదే అనుభవంతో ఇతరుల కుటుంబ సభ్యులను ఎలా గౌరవిచాలో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత , కార్పోరేషన్ సెక్రెటరీ సంగం శ్రీనివాసులు, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వేద విద్వత్ సదస్సు

**కాణిపాకం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం వేద విద్వత్ సదస్సును ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఆలయంలో ఈసదస్సును నవరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తుంటారు. ఈమేరకు ఆలయ అలంకార మండపంలో ఈసదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల నుండి వచ్చిన 40 మంది వేదపండితులచే నాలుగు వేదాలను పఠనం గావించారు. అనంతరం వీరిని ఘనంగా సత్కరించారు. ఈసదస్సు జరిగిన వేదపారాయణంతో కాణిపాకం ఆలయం మారుమ్రోగింది. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ధర్మేశ్వర గురుకుల్, ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.

# ప్రేమజంట ఆత్మహత్య



గొట్టి మహేష్, స్వప్న (ఫైల్)

**ములుగు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ములుగు మండలం అడవిమజీద్ శివారులో ప్రేమజంట ఒకే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ములుగు మండలం మామిడ్యాల గ్రామానికి చెందిన గొట్టి మహేష్(29), మర్కుక్ మండలకేంద్రానికి చెందిన స్వప్న (19)లు గత కొంత కాలంగా ప్రేమిం చుకుంటున్నారు. గతంలో ఇరువురిపై ములుగు, మర్కుక్ పోలీస్‌స్టేషన్లలో మిస్సింగ్ కేసులు సైతం నమోదయ్యాయి. వీరిరువురికి పోలీ సులు కౌన్సిలింగ్ ఇచ్చి నచ్చజెప్పినా వీరి వైఖరి మారలేదు. ఏడు సంవ త్సరాల క్రితం మహేష్‌కు భవానందపూర్ గ్రామానికి చెందిన వేరే అమ్మా యితో వివాహం జరిగింది. మహేష్ భార్య ప్రస్తుతం గర్భవతి. శనివారం ఉదయం అడవిమజీద్ గ్రామ శివారులో కొండపోచమ్మ జలాశయం సమీ పంలో మహేష్ వ్యవసాయ పొలం వద్ద ఇరువురు ఒకే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. తాము ఎక్కడ ఉన్నది తెలిసేవిధంగా మహేష్ మేనమామ ఫోన్‌కు లొకేషన్ పంపించినట్లు ఆయన తెలిపారు. ఈ ఘటనతో రెండు కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మహేష్‌తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ములుగుఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు.

# రేవంత్‌రెడ్డిని కలిసిన పాల్వాయి స్రవంతి



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి మర్యాదపూర్వకంగా కలిసారు. మునుగోడు అభ్యర్థిని పార్టీ అధిష్టానం స్రవంతిని ఎంపిక చేసిన నేపథ్యంలో శనివారం టికెట్ ఆశించిన మరో అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డితో కలిసి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దగ్గరకు వెళ్లారు. ఈ సందర్భంగా మునుగోడు అభ్యర్థి స్రవంతిని గెలిపిచేందుకు కృషిచేయాలని రేవంత్‌రెడ్డి సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# అనాథగా బిసి సంక్షేమశాఖ

- హాస్టళ్లు ,గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నా ఎవరూ పట్టించుకోవట్లేదు
- సిఎం కెసిఆర్ తక్షణమే స్పందించే ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించాలి
- బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎం.పి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసి సంక్షేమశాఖ అనాథశాఖగా మారిందని హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోలేని దుస్థితిలో ఉందని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆరోపించారు. విద్యార్థులు మరణాలను తక్షణమే నివారించాలని అందుకు సిఎం కెసిఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వాహించాలని ఆయన డిమాండ్ చేశారు. హాస్టళ్లు, గురుకులాల్లో పూర్తిస్థాయి సౌకర్యాలను కల్పించిన మరణాలను అపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈమేరకు శనివారం కాచిగూడలో బిసి సంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ అధ్యక్షతన 16బిసి సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసి, ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు నరక కూపాలుగా మారిపోయాయని అనారోగ్యంతో విద్యార్థులు విషజ్వరాల భారినపడి, పాములు కరిచి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కావున ప్రతి హాస్టల్‌కు మెడికల్ అలవెన్స్ కింద యాభైవేల రూపాయలు మంజూరు చేయా లని ఖాళీగా ఉన్న వార్డెన్, వర్కర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే ప్రతి హాస్టల్ గురుకుల పాఠశాలలకు స్టాఫ్ నర్సుపోస్టు మంజూరు చేయాలని ఖాళీగా ఉన్న బిసి కమిషనర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు నీల వెంకటేష్, సి.రాజేందర్, వేముల రామకృష్ణ, లాల్‌కృష్ణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జెఏ రాత పరీక్షా ఫలితాలు విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** సింగరేణి జూనియర్ అసిస్టెంట్ రాత పరీక్షకు సంబంధించిన ఫలితాలు విడుదలయ్యాయి. దీనికి సంబంధించి జెఎన్టీయూ హెచ్ డైరక్టర్ విజయకుమార్‌రెడ్డి, సింగరేణి డైరక్టర్ ఎస్ చంద్ర శేఖర్ శనివారం ఈ ఫలితాలను విడుదల చేశారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను సింగరేణి వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. మొత్తం 177 పోస్టులకు గాను 77,898 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరయ్యారని చెప్పారు. ఈ సారి నెగటివ్ మార్కింగ్ విధానంలో పరీక్ష నిర్వహించగా 49,328 మంది అభ్యర్థులు కనీస అర్హత మార్కులు సాధించారన్నారు. 28,570 మంది పరీక్షలో అర్హత సాధించ లేకపోయారని వెల్లడించారు. కాగా పరీక్షలపై ఆన్‌లైన్‌లో వచ్చిన అభ్యంతరాలు, సూచనలకు సంబంధించి ఆయా సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్‌కు పంపించినట్లు తెలిపారు. వీటిని జెఎన్‌టియూ హెచ్ నిపుణుల కమిటీ క్షుణంగా పరిశీలించిన అనంతరం మూడు ప్రశ్నలకు సంబంధించి సరైన సమాధానం నాలుగు ఆప్షన్లలో లేదన్న విషయాన్ని నిర్ధారణ చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈ మూడు ప్రశ్నలకు మూడు మార్కులను పరీక్ష రాసిన అభ్యర్థులందరికీ కలపాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత ఒకటికి రెండు సార్లు ఓఎంఆర్ షీట్లను అత్యంత పగడ్బందీగా చెక్ చేసుకున్న అనంతరం రాత పరీక్షలో మెరిట్ సాధించిన వారి వివరాలను విడుదల చేసినట్లు తెలియచేశారు.

# హడలెత్తిస్తున్న లింపి వైరస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:** పశువులకు వచ్చే లింపి వైరస్ వివిధ రాష్ట్రాలకు విస్తరిస్తుండడం కలవరానికి గురి చేస్తోంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూకశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీల్లో ఈ వ్యాధి విజృంభిస్తోంది. దీంతో ఆ రాష్ట్రాలతో పాటు, వాటి సరిహద్దు రాష్ట్రాలు సైతం పశువుల రవాణాపై బ్యాన్ విధించాయి. ఒక్క మధ్యప్రదేశ్‌లోని 10 జిల్లాల్లో 2,171 పశువులు ఈ వ్యాది బారిన పడ్డాయి. వీటిలో 1,717 పశువులకు ఆరోగ్యం మెరుగుపడింది. ఈ రాష్ట్రంలో ఇప్పటి వరకూ 77,534 జంతువులకు టీకాలు వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల నుండి వివిధ రాష్ట్రాలకు తీసుకువస్తున్న పశువుల రవాణాను నిషేధించాయి. ఈ నేపథ్యంలోనే పశువులు తెలంగాణలోకి రాకుండా ఉండేందుకు గాను పశు సంవర్ధక శాఖ అధికారులు సైతం కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి శివార్లలో అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు.

# సమతామూర్తి ప్రాంగణంలో లక్షమందితో భగవద్గీత పారాయణం

**త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ● వైభవంగా శ్రీవైష్ణవ ప్రతిభా పురస్కారాలు, ప్రోత్సాహకాల ప్రదానం**



శ్రీవైష్ణవ విద్యార్థికి ఉత్తమ విద్యార్థి ఉన్నత ప్రతిభా పురస్కారం ప్రదానం చేస్తున్న చినజీయర్‌స్వామి, రమణాచారి, వేణుగోపాలాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** షాద్‌నగర్ సమీపంలోని ముచ్చింతల్‌లో శ్రీ రామానుజచార్య సమతామూర్తిని ఏర్పాటు చేసి సంవత్సరం కావస్తున్న శుభసందర్భంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఒకరోజు లక్షమందితో భగవద్గీత పారాయణానికి ఏర్పాటు చేస్తున్నట్లు పరమహంస పరివ్రాజక త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయ ర్‌స్వామి సెలవిచ్చారు. విద్యార్థులకు చదువులతోపాటు సనాతనధర్మం, దైవభక్తి, దేశభక్తి, పెద్దలయెడ మమకారం, ప్రేమానుబంధాలను పెంపొందిపజేయాలని గురువులకు, తల్లిదండ్రులకు సూచిస్తూ, హిందూ సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని స్వామీజీ ప్రబోధించారు. శ్రీవైష్ణవ సేవాసంఘం తెలంగాణ, ఎస్.వి.ఎస్.ట్రస్ట్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శ్రీవైష్ణవ ప్రతిభా పురస్కారాలు ప్రోత్సాహకాల ప్రదానోత్సవ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శ్రీవైష్ణవ సేవాసంఘం అధ్యక్షుడు శృంగారం తిరువేంగతాచార్యులు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి, విశిష్ట అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి.రమణాచారి, ఆత్మీయ అతిథులుగా మాజీ కేంద్రమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి, కె.రామాచారి, బాలుగోవర్ధన శ్వేతారఘురాం, కంద్లకుంట యాదగిరాచార్యులు, చిలుకమర్రి లక్ష్మీనాథాచార్యులు, మోహన సేనాపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి చినజీయర్‌స్వామివారి కరకమలాలమీదుగా 2022వ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమగ్రేడ్ సాధించిన శ్రీవైష్ణవ విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి ఉన్నత ప్రతిభా పురస్కారాలు, ఆర్థికంగా వెనుకబడిన శ్రీవైష్ణవ విద్యార్థినీ విద్యార్థులకు ఆర్థిక సహాయం, సంప్రదాయ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు; డా. కె.బి.శ్రీనివాసచార్యులు, కాండూరి విజయకృష్ణ, గోవర్ధన శ్వేతారఘురాంలను ఘనంగా సత్కరించి **శ్రీవైష్ణవ విశిష్ట వ్యక్తి పురస్కారాలు;** శేషభట్టర్ వెంకటాచార్యులు, శ్రీనివాసాచార్యులు, డా. ముడుంబై పురుషోత్తమాచార్యులులను ఘనంగా సత్కరించి దేశికోత్తమ పురస్కారాలతోపాటు సరిగమప-2022 విజేతగా నిలిచిన సముద్రాల శృతికకను అభినందన సత్కారం గావించి ఎంతగానో అభినందించి శుభాశీస్సులు అందజేసి, స్వయంకృషితో ఎదిగిన వారిని ప్రోత్సహించాలని, శ్రీవైష్ణవులు తమ సంపాదనలో కనీసం రెండుశాతం ఇలాంటి సంస్థలకు ఆర్థిక సహకారం అందిస్తే భవిష్యత్తులో మరింత మందికి ప్రోత్సాహాన్ని అందజేసే అవకాశం కలుగుతుందని సూచించారు.

# విభజించి గొడవ పెట్టాలని చూస్తున్న టిఆర్ఎస్, బిజెపిలు

## టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** టిఆర్ఎస్, బిజెపిలు రెండు ఈ సమాజాన్ని విభజించి గొడవలు పెట్టాలని చూస్తున్నాయని టిపిసిసి అధికార ప్రతినిధి సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధులు కల్వ సుజాత, రియాజ్‌లతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అస్సాం సిఎంను తీసుకుని వచ్చిన ఇక్కడ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని బిజెపి చూసిందన్నారు. హేమంత్ బిశ్వశర్మ ఇక్కడికి వచ్చినప్పుడు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. రాష్ట్రానికి బిశ్వశర్మ రాకుండా కట్టడి చేయా లన్నారు. ఒక కేంద్రమంత్రి రాష్ట్రానికి వచ్చిన నరేంద్రమోడి బొమ్మ పెట్టలేదని అనడం సరికాదన్నారు. ఈ సమాజాన్ని విభజించి గొడవలు పెట్టాలని టిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయన్నారు. ప్రజల్లో వైశమ్యాలను తీసేయాలని రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను చేపట్టారన్నారు. రాహుల్‌గాంధీ వేసుకున్న టీ షర్ట్‌పై బిజెపి నేతలు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. బిజెపి గాడ్సే సిద్ధాంతాన్ని నమ్ముతుందన్నారు. కాంగ్రెస్ గాంధీని దేవుడిగా పూజిస్తుందని, ఏ పార్టీ అయినా భారత్ జోడో యాత్రను విమర్శిస్తే మీరే చిన్న వాళ్లు అవుతారన్నారు. రాజగోపాల్‌రెడ్డి అమ్ముడు పోయే వ్యక్తి, మీరు వెళ్లిపోయినందుకు మేము సంతోషంగా ఉన్నామన్నారు. రాజ గోపాల్‌రెడ్డికి మునుగోడులో శాశ్వతమైన శిలాఫలకం వెయ్యబోతున్నామన్నారు. రాజగోపాల్‌రెడ్డిని ఎప్పుడు కూడా ప్రజలు రెండోసారి గెలువనివ్వరని, రెండవసారి గెలిచిన చరిత్ర లేదన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ లేకపోతే ప్రజాస్వామ్యం చచ్చిపోతుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని టిపిసిసి అధికార ప్రతినిధి కల్వసుజాత అన్నారు. దేశం కోసం ఆస్తులు ప్రాణాలను త్యాగం చేసి కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి రాహుల్‌గాంధీ అన్నారు. మోడీ రూ.10లక్షల సూట్ వేస్తే నష్టం లేదు, రాహుల్‌గాంధీ రూ.40వేల టీ షర్ట్ వేస్తే మీకేంటి అన్నారు. మోడీ ధరించే కళ్లజోడు ఎనిమిది లక్షలు అన్నారు. మోడీ ఎక్కడ డిగ్రీ చదివాడంటూ ప్రశ్నించారు. ఫేక్ సర్టిఫికెట్ సృష్టించిన మోడీని జైల్లో పెట్టాలన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రకు దేశంలో ప్రజలు సంఘీభావం తెలుపుతున్నారన్నారు. దేశంలో అందరూ పేదలంవుతుంటే ఆదాని ఒక్కడే ప్రపంచంలో నెంబర్‌వన్ కుబేరుడు అవుతున్నాడన్నారు. రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో ఉన్న ఆదరణ ఏంటో అందరూ చూస్తున్నారన్నారు.

# అమీర్‌పేట్‌లో కళామందిర్ కొత్త షోరూం ప్రారంభం



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** కళామందిర్ మరో ముందడుగు వేసింది. 17 ఏళ్ల నాటి చీరలకు బ్రాండ్‌గా నిలిచిన కళామందిర్ హైదరాబాద్ అమీర్‌పేట్‌లోని తన కొత్త షోరూమ్‌ను ప్రారంభించింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 46 షోరూమ్‌లకు విస్తరించినట్లయ్యింది. అమీర్‌పేట్‌ని షోరూమ్‌ను హీరో నిఃల్, హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ శనివారం నాడు ప్రారంభించారు. అందంగా రూపొందించిన ఈ షోరూమ్‌లో పట్టు చీరలు, చేనేత చీరలు వంటి ప్రసిద్ధి గాంచిన వస్త్రాలు అందుబాటులో ఉంచారు. అలాగే డిజైనర్ చీరలు, బనారస్, గద్వాల్, ఇకత్,కోట, పటోలా, పైదాని, కాంచీవరం, పైట్నీలు, పటోలాలు, గ్రామాలు మొదలైన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఒక ప్రకటనలో కళామందిర్ షోరూమ్‌ల డైరక్టర్ కళ్యాణ్ తెలిపారు. చాలా సరసమైన ధరల్లో ఉత్తమమైన చీరలను పొందవచ్చన్నారు. కాగా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల పేర్లు సూచించినట్లుగా కళామందిర్ అనేది స్త్రీలకు చీరల దేవాలయంగా ఉందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన డిజైనర్ చీరలతో కళామందిర్ మహిళలకు స్వర్గంగా కనిపించాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు.

స్త్రీలను దేవతలతో సమా నంగా చూడటం మన సంస్కృతికి నిదర్శన మని, ఈ కళామందిర్ షోరూమ్, అందులోని వస్త్రాలను వారికే అంకితమిస్తున్నట్ల ప్రకటించారు. ప్రతిభావంతులైన నేత కార్మికులు నేసిన చీరలు, ఇతర డిజైనర్ బ్రాండ్‌లకు భిన్నంగా ఉంటాయని వివరించారు. షోరూమ్‌లో చీరలు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

# తల్లీ బిడ్డల సంరక్షణకు కెసిఆర్ కిట్ పథకం

## ఇప్పటి వరకు 13,29,951 మందికి అందజేత



**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగంగా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యవంతులుగా ఎదిగేందుకు ఆటంకంగా ఉన్న పోషకాహార, ఇమ్యూనైజేషన్ లోపాను అధిగమించేందుకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేస్తున్నది. మహిళల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న అనవసర సిజేరియన్ ప్రసవాలను అరికట్టుటకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచడమే ప్రభుత్వ లక్ష్యం, మాతా, శిశు మరణాలను తగ్గించుట కూడా ప్రభుత్వ సంకల్పం. ఇటువంటి ఉన్నత లక్ష్యాల సాధనకు వినూత్న వరవడితో దేశంలో ఎక్కడా లేని విధంగా అమలు చేస్తున్న కేసీఆర్ కిట్ పథకంతో ఆరోగ్య సూచికల్లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఇద్దరు పిల్లల వరకు కేసీఆర్ కిట్ కింద ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన మగ శిశువుకు రూ. 12,000.. ఆడశిశువు పుడితే రూ. 13,000 ఆర్థిక సాయంగా నాలుగు విడతల్లో ప్రభుత్వం అందిస్తున్నది. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవానంతరం కూడా తల్లీబిడ్డకు అవసరం అయిన అన్ని రకాల వైద్య పరీక్షలు, ఇమ్యూనైజేషన్ వ్యాక్సినేషన్లను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుంది. కేసీఆర్ కిట్ పథకాన్ని 2017 జూన్ 2న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచుట, ప్రసూతి మరణాలు, శిశుమరణాను తగ్గించడమే కేసీఆర్ కిట్ ప్రధాన లక్ష్యం. గర్భిణీకి అవాంతరాలు లేని ప్రభుత్వ వైద్య సంరక్షణను ప్రసవానంతరం కూడా అందించుటకు ఆయా ప్రాంతాల వైద్యులు, సిబ్బంది రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తున్నారు. ఈ పథకం ఇద్దరు జీవించి ఉన్న పిల్లలమకు మాత్రమే పరిమితం చేయబడింది. అయితే 2018 ఆగస్టు 2 నుంచి ప్రత్యేక ఆదివాసీ గిరిజన తెగల సంరక్షణ, మనుగడకు కేసీఆర్ కిట్ నిబంధనలు ప్రభుత్వం కొన్ని మినహాయింపులు ఇచ్చింది. తద్వారా అమలులోకి వచ్చిన నిబంధనల ప్రకారం కేసీఆర్ కిట్ ప్రయోజనాలను 2వ సంతానానికి మించిన చెంచు, కోలం, కొండారెడ్డిలు వంటి ప్రత్యేకించి ఆదివాసీ గిరిజన సముహాలకు(పీవీటీజీలు) వర్తింప చేస్తున్నారు. ఈ పథకం కింద రిజిస్టర్ అయిన గర్భిణీకి అవసరం అయిన టీకాలను, విటమిన్లను ప్రభుత్వం వైద్య సిబ్బంది ఉచితంగా అందిస్తున్నారు. కేసీఆర్ కిట్ పథకం కింద 2017 నుంచి ఇప్పటి వరకు 13,29,951 మంది లబ్ధిపొందారు. కేసీఆర్ కిట్ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1176.54 కోట్లు ఖర్చు చేసింది. అలాగే రూ. 243.68 కోట్లు ఖర్చు చేసి 11,82,014 కేసీఆర్ కిట్‌లను ప్రభుత్వం పంపిణీ చేసింది. ప్రతి కిట్‌లో శిశువు ఆరోగ్య సంరక్షణకు అవసరం అయిన 15 రకాల వస్తువులను ప్రభుత్వం అందజేస్తున్నది.

# బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్సే

## మునుగోడులో కాంగ్రెస్ గెలుస్తుంది

## మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** బిజెపికి ప్రత్యామాయం కాంగ్రెస్ పార్టీయేనని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సిఎం కెసిఆర్ ముచ్చట, అక్బర్ బీర్బల్ కథలా ఉందన్నారు. వంకాయ కూర బాగుందంటే భజన బ్యాచ్ అంటున్నారన్నారు. కెసిఆర్ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడితే ఆయన భజన మండలి ఆహా ఓహో అంటున్నారన్నారు. బిజెపికి ప్రత్యామాయం కాంగ్రెస్ అన్నారు. మొదటి నుంచి బిజెపికి మద్దతు ఇచ్చిన పార్టీ టిఆర్ఎస్ అని, జిఎస్‌టి నుంచి అన్ని అంశాల్లో కెసిఆర్ అండగా నిలి చారన్నారు. 80వేల పుస్తకాలు చదివిని కెసిఆర్ ఒక్కసారి మీ పాలన వెనక్కి తిరిగి చూసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు, ఒక్కటి నెరవేరలేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి ఏమైందంటూ ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు, జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేసి దేశ రాజకీయ గురించి మాట్లాడాలన్నారు. త్రిడి షో తప్ప ఏమీ లేదన్నారు. కాంగ్రెస్‌హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇప్పుడు ఒక్కటి అమలు కావడం లేదన్నారు. కొత్త బిచ్చగాళ్లలాగా టిఆర్ఎస్, బిజెపి నేతలు కొట్లాడుతున్నారన్నారు. రేషన్ షాపుల వద్ద మరుగుదొడ్ల వద్ద మాఫోటోలు లేవంటే మా ఫోటోలు లేవని కొట్లాడుకుం టున్నారన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో మాసీటు కాదన్నారు. మునుగోడు మా సీటు మేమే దక్కించుకుంటామన్నారు. తాను కూడా ప్రచారానికి వెళ్తానన్నారు. నాకు సీనియారిటి వచ్చినప్పుడు గాంధీభవన్‌లో, ప్రియాంకగాంధీ వద్ద సమా వేశంలో హాజరవుతానన్నారు. అప్పటి వరకు నా నియోజకవర్గంలోనే ఉంటానన్నారు.

# గురుకులాలను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం

## స్వచ్ఛ గురుకులం పనితీరు అభినందనీయం: బోయినపల్లి వినోద్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు10:** ప్రభుత్వ గురుకులాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయనపల్లి వినోద్ కుమార్ అన్నారు. శనివారం షేక్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంల్లో జరిగిన స్వచ్ఛ గురుకుల వారోత్సవాలలో 6వ రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, కాలేజీల ప్రిన్సిపల్ బాల స్వామి అధ్యక్షత వహించి విద్యాలయ ప్రగతిని వివరించారు. వర్షాకాల వ్యాధులు విస్తరిస్తున్న తరుణంలో స్వచ్ఛ గురుకులం కార్యక్రమాన్ని చేపట్టి ఆవరణను పరిశుభ్రంగా తీర్చిదిద్దిన అధికారులను, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యా ర్థులను బోయినపల్లి వినోద్‌కుమార్ అభినందించారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ నిధి కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దళిత విద్యార్థులు విదేశాల్లోని విద్యా సంస్థలలో అభ్యసించడానికి ఆర్థిక చేయూతను అందిస్తున్నదని ఆయన తెలి పారు. రాష్ట్రప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యా ర్థులకు సలహా ఇచ్చారు. అంతకు ముందు ఎన్‌సిసి కాడెట్స్ ఇచ్చిన గౌరవ వందనం స్వీకరించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

# తెలంగాణ డిజిపికి అసోం డిజిపి ఫోన్

## సిఎం పాల్గొన్న సభలో భద్రతా లోపాలపై చర్యలకు వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** నగరంలో శుక్రవారం జరిగిన గణేష్ నిమజ్జన వేడుకల్లో అస్సాం సిఎం బిశ్వప్రసాద్ శర్మ పాల్గొన్న ఓ సభలో చోటుచేసుకు న్న భద్రతా లోపాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అస్సాం డిజిపి భాస్కర్ జ్యోతి మహంతా తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన శనివారం తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డికి ఫోన్ చేశారు. శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన వేడుకల సందర్భంగా మోజం జాహీ మార్కెట్ వద్ద భాగ్యనగర్ గణేష్ ఉ త్సవ సమితి నిర్వహించిన ఓ వేదికపై అస్సాం సిఎం బిశ్వప్రసాద్ పాల్గొనడం తెలిసిందే. ఇదే వేదికపై వున్న టిఆర్ఎస్ నాయకుడు నందకిశోర్ వ్యాస్ మైకును బలవంతంగా లాక్కొని, అస్సాం సిఎంపై విమర్శలు చేసేందుకు యత్నించడం విదితమే. ఈ ఘటనతో వేదికపై వున్న ప్రముఖులు షాక్‌కు గురికాగా అక్కడే వున్న పోలీసులు వ్యాస్‌ను బలవంతంగా కిందకు దించి, పోలీసు స్టేషన్‌కు తరలించడంతో వివాదం సద్దుమణిగింది. ఇదే సమయంలో ఈ ఉదంతం రాజకీయంగా దుమారం రేపింది. ఒక రాష్ట్రానికి సిఎంగా వున్న నాయకుడు పాల్గొన్న వేదికపై భద్రతాపరమైన లోపం వుండడంపై విమర్శలు రేగాయి. దీనిపై పోలీసు శాఖ విచారణకు ఆదేశించింది. ఇదే సమయంలో ఈ ఘటనపై అస్సాం డిజిపి భాస్కర్ జ్యోతి మహంతా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఆయన శనివారం తెలంగాణ డిజిపి మహేందర్ రెడ్డికి ఫోన్‌చేసి దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఐదేళ్లలో 1,874 బిలియన్ యూనిట్లకు చేరనున్న విద్యుత్

## ముసాయిదా ప్రణాళికలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు10, ప్రభాతవార్త:** వచ్చే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా విద్యుత్ 1,874 బిలియన్ యూనిట్లకు చేరుకుంటుందని కేంద్రం అంచనా వేస్తోంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) రూపొందించిన ఒక ముసాయిదా ప్రణాళికలో ఈ విషయాన్నిపేర్కొంది. మార్చి నెలతో ముగిసే 2027 సంవత్సరాలలో 165.3గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనుంది. వీటిలో ఎక్కువ భాగం పునరుత్పాదక ఇంధనం నుండి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేసింది. అలాగే కొత్త సోలార్ ప్లాంట్లు 92.6 గిగా వాట్ల సామర్థ్యం, పవన శక్తి 25 గిగా వాట్ల సామర్థ్యం, ఇప్పటికే నిర్మాణంలో ఉన్న బొగ్గు ఆధారిత సామర్థ్యం కలిగిన 25.8 గిగా వాట్లు, న్యూక్లియర్ ప్లాంట్‌లు మరో 7గిగా వాట్ల సామర్థ్యం కలిగినవి ఉన్నాయి. 2027 సంవత్సరం మార్చి నెలతో ముగిసే ఐదేళ్లలో 4.62 గిగా వాట్ల మొత్తం సామర్థ్యం కలిగిన 11బొగ్గు ఆధారిత ప్లాంట్లను కేంద్రం రిటైర్ చేయనుంది. అయినప్పటికీ దేశంలో విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధానమైనది కాగా, అందుకుగాను ఇంధన అవసరం 3.8 శాతం పెరుగుతుందని అంచనా వేసింది. 2021-22 సంవత్సరాల్లో 1,320 బిలియన్ యూనిట్ల డిమాండ్ నుండి సగటున 7.2 శాతం వార్షిక వృద్ధిని సూచిస్తూ ముసాయిదా ప్రణాళికలో వెల్లడించింది. ఇదే సమయంలో విద్యుత్ డిమాండ్ 4 శాతానికి పైగా పెరిగింది.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణకు కృషి చేయండి

## మంత్రి హరీష్ రావుకు ఆర్‌జేడీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు త్వరగా వచ్చేలా కృషి చేయాలని ఆర్‌జేడీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ఆర్థిక శాఖ మంత్రి టి హరీష్ రావుకు విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న, ప్రధాన కార్యదర్శి కుమార్, గోవర్ధన్, పరుశురాం, రామచంద్రారెడ్డి తదితరులు శనివారం మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. కాంట్రాక్ట్ జూనియర్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ విషయంలో ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ లభించడం పట్ల మంత్రికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాదె వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందోని,ఈవిషయంలో మంత్రి హరీష్‌రావు కృషి మరువలేనిదన్నారు.కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేయాలని కొద్ది రోజుల క్రితం జరిగిన విద్యాశాఖ, ఆర్థికశాఖ మంత్రుల సమావేశంలోనూ ఆర్థికశాఖ మంత్రి ఆదేశించినట్టున్న వార్తలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

# మతిభ్రమించిన చంద్రబాబు, లోకేశ్



తాడేపల్లిగూడెంలో శనివారం మీడియాతో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

## తెలుగుదేశం ముగిసిన అధ్యాయం
## పాదయాత్రను సమర్థించడం అశాంతిని ప్రోత్సహించడమే
## అశాంతి, అలజడులతో శాంతిభద్రతల విఘాతానికి కుట్ర: ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,సెప్టెంబరు10,ప్రభాతవార్త:** తెలుగుదేశం అనేది ముగిసిన అధ్యాయమని, చంద్రబాబు, లోకేష్ లకు మతి భ్రమించిందని, వారిని ఆసుపత్రిలో చూపించవలసిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అశాంతి, అలజడులు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి తెలుగుదేశం, పచ్చ మీడియా కలిసి కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే మంచి ఉద్దేశ్యంతో మూడు రాజధానులకు వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశాఖ రాజధాని దోహదపడుతుందని ఆ ప్రాంత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అలాంటి ఆ ప్రాంతంలో అమరావతి రాజధానిగా కావాలంటే ఆ ప్రాంత ప్రజల స్పందన ఎలా ఉంటుందనేది పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇది ఎన్టీఆర్ పెట్టిన ఒరిజినల్ తెలుగుదేశం పార్టీ కాదని, ఇపుడున్నది ఫేక్ తెలుగుదేశం పార్టీ అని మంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. నేడు తెలుగుదేశం పార్టీ బ్రోకర్లకు, జోకర్లకు నిలయంగా మారిందన్నారు. చంద్రబాబు రాజకీయ చరిత్ర చూసినట్లయితే మొదట్నుంచి వెన్నుపోట్లు, ఆడవాళ్లను అడ్డు పెట్టుకుని ముందుకు వెళ్లిన చరిత్ర ఉందన్నారు. కాంగ్రెస్ లో ఉండగా ఎన్టీఆర్ కూతురుని వివాహం చేసుకుని ఆమెను అడ్డం పెట్టుకుని తెలుగుదేశం లోకి వచ్చారని, ఆ తర్వాత లక్ష్మీపార్వతి ని అడ్డం పెట్టుకుని సొంత మామకు వెన్నుపోటు పొడిచి తెలుగుదేశం పార్టీని అన్యాయంగా చేతుల్లోకి తీసుకున్నారన్నారు. అంతటితో ఆగకుండా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు రాజకీయాల్లోకి వస్తే తనకు మనుగడ ఉండదనే ఉద్దేశ్యంతో బాలకృష్ణ కుమార్తె బ్రాహ్మణి ని కోడలుగా చేసుకున్నారన్నారు. అలాగే ఇటీవల కూడా భువనేశ్వరిని ఎవరూ ఏమీ అనకుండానే ఏదో అన్నట్లు చిత్రీకరించి అసెంబ్లీలో మొసలి కన్నీరు కార్చి రాజకీయ సానుభూతి పొందాలని పెద్ద డ్రామా ఆడిన నీచ చరిత్ర చంద్రబాబు కు ఉందని మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇలా ప్రతీ స్థాయిలోను ఆడవాళ్లను అడ్డం పెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా ఎదగాలని చూసారన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పోలిస్తే ఢిల్లీ ఎంత అని, అలాంటి ఆ రాష్ట్రంలో లిక్కర్ స్కాం లోకి భారతమ్మను లాగాలని చూడడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. వీళ్లకు కనీసం భారతమ్మ పేరును ఉచ్చరించే అర్హత కూడా లేదన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఒకే మాట, ఒకే బాటగా 51 శాతం ఓట్లుతో 151 ఎమ్మెల్యేలను గెలిపించి వైకాపా కు పట్టం కట్టారన్నారు. దేశ చరిత్రలో ఏక్కడా ఏ పార్టీకి ఇంతటి ఘన విజయం దక్కిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పథకాలు, పరిపాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో ఇది తేటతెల్లమవుతుందన్నారు. ఈ పరిపాలన ఇలాగే కొనసాగితే ఇక తమకు రాజకీయ మనుగడ ఉండదనే ఆక్రోశంతో తెలుగుదేశం పార్టీ పచ్చ మీడియాను అడ్డం పెట్టుకుని ఎలాగైనా అధికారంలోకి రావాలని అడ్డదారులు తొక్కుతూ అభాసుపాలవుతుందన్నారు. పాదయాత్ర ను సమర్థించడం అశాంతిని ప్రోత్సహించడమే అన్నారు. తెలుగుదేశం, పచ్చమీడియా, దత్తపుత్రుడు వీళ్లంతా రాష్ట్రంలో అశాంతి, అలజడులతో శాంతి భద్రతలకు భంగం వాటిల్లాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. అశాంతి సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తారా అని ప్రశ్నించారు. కోర్టు తీర్పును గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ తలపెట్టిన యజ్ఞంతో లోక కళ్యాణం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, గత ఎన్నికల్లో రావాలి జగన్..కావాలి జగన్... అని కోరుకుంటే ఇప్పుడు మళ్లీ నువ్వే కావాలి..నువ్వే రావాలి...నువ్వే ఉండాలి.... అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని, వైకాపా పాలనను ప్రజలు కోరుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, వైకాపా నాయకులు కొలుకులూరి ధర్మరాజు, గుండుబోగుల నాగు, వెల్నాటి సత్తిబాబు, రాజా త్రినాథ్, శీలి వెంకటేశ్వరరావు, చింతకాయల సత్యనారాయణ పాల్గొన్నారు.



# కోచ్‌గా ద్రవిడ్‌కు ముగిసిన హనీమూన్
## బిసిసిఐ మాజీ సెలక్టర్ సబా కరీమ్

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో టీమిండియా ఘోరవైఫల్యం నేపథ్యంలో జట్టుకోచ్ రాహుల్‌ద్రవిడ్, కెప్టెన్ రోహిత్‌శర్మలపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అనవసర ప్రయోగాలతో జట్టుకు తీరని నష్టంచేస్తున్నారని మాజీలు మండిపడుతున్నారు. అనవసరప్రయోగాలు ఇకపై ఆపేసి అసలుసిసలైన జట్టును తయారుచేయాలని చెపుతున్నారు. ఇక టైటిల్‌ఫేవరేట్‌గా ఆసియాకప్‌బరిలోకి దిగిన టీమిండియా ఇంటిదారిపట్టింది. సూపర్‌ఫోర్‌దశలో పాక్ శ్రీలంకపై ఓడి భారత అభిమానుల ఆశలను గల్లంతుచేస్తూ టైటిల్ రేసునుంచి నిష్క్రమించింది. లప్‌కమింగ్ టి20 ప్రపంచకప్‌ముందు భారత జట్టుకు ఈ ఓటమి మేలుకొలుపులాంటిదని దిగ్గజ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలోనే బిసిసిఐ మాజీ సెలెక్టర్ సబా కరీమ్ రాహుల్‌ద్రవిడ్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలుచేసాడు. కోచ్‌గా ద్రవిడ్ హనీమూన్‌కాలం ముగిసిందని, ఇక జట్టుపై తీవ్రస్థాయిలో ఫోకస్‌పెట్టాలని అన్నారు. ద్రవిడ్‌పనితీరుపై సబీ కరీమ్ మాట్లాడుతూ ద్రవిడ్‌పై ఎన్నో అంచనాలు నెలకొన్నాయని, కోచ్‌గా హనీమూన్‌కాలం ముగిసిందని ద్రవిడ్‌కూ తెలుసని ఆతను తన ఉత్తమప్రదర్శనను అందించేందుకు సాయశక్తులాప్రయత్నిస్తున్నాడని, అయితే జట్టులో ఆఫలితం మాత్రం కనిపించడంలేదన్నారు. ఇది ఆతనికి కఠిన సమయం అని ఆతని కోచింగ్‌లో టీమిండియా దక్షిణాఫ్రికాతో టెస్టుసిరీస్, ఇంగ్లండ్‌తో చివరిటెస్టులో విజయం సాధించాల్సిందని కానీ అలా జరగలేదన్నాడు. అసలు ఛాలెంజ్ ఇపుడే ఉందని, టి20 ప్రపంచకప్ త్వరలో వస్తోందని, వచ్చే ఏడాది వన్డేవరల్డ్‌కప్‌కూడా ఉందని, ఈరెండు పెద్ద ఐసిసి ఈవెంట్లను భారత్ గెలిస్తే కోచ్‌గా అందించిన సేవలతో ద్రవిడ్‌కు సంతృప్తి చెందుతాడని అన్నాడు. ఐసిసి ఈవెంట్లలో భారత్ నంబర్‌వన్‌గా నిలిచి, టెస్టుసిరీస్‌లను గెలవడంద్వారా కోచ్‌గా తన పదవీకాలం విజయవంతం అవుతుందనే విషయాన్ని రాహుల్ అర్థంచేసుకోగలడని కరీం వివరించారు.

# పొగాకు సాగులో 'ప్రొట్రే' విధానం అనుసరించాలి: సిటిఆర్ఐ డైరెక్టర్ దామోదర్‌రెడ్డి



**జీలుగుమిల్లి, సెప్టెంబర్-10, ప్రభాతవార్త:** పొగాకు సాగులో ఉత్తమ వ్యవసాయ పద్దతులతో పాటు ప్రొట్రే పద్దతిని అనుసరిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని కేంద్రీయ పొగాకు పరిశోధన సంస్థ రాజమండ్రి డైరెక్టర్ డా.దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సిటిఆర్ఐలో షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక2022-23 రైతు శిక్షణా కార్యక్రమంలో ప్రొట్రే పద్దతిలో పొగాకు నారు పెంచు విధానంపై జరిగిన అవగాహన కార్యక్రమంలో డా.దామోదర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు సాగులో మంచి విత్తనం వాడితే సాగు లాభసాటిగా మారుతుందని అన్నారు. కర్ణాటకలో ఇప్పటికే నారుమళ్ళు పూర్తి అయ్యాయన్నారు. అక్కడి పొగాకు రైతులంతా ప్రొట్రేలు వాడుతున్నారని అన్నారు. ప్రొట్రే విధానం వ్యయంతో కూడింది కాదని, ఇది అపోహ మాత్రమేనని అన్నారు. ఈ విధానంలో మంచి విత్తనం వాడటం వల్ల మొక్క యూనిఫాంగా ఎదుగుతుందని అన్నారు. అంతే కాకుండా ఈ విధానంలో భూమి నుండి వచ్చే వ్యాధులు తక్కువగా సక్రమిస్తాయన్నారు. పైగా ఇది చాల సులభమైన పద్ధతి అని అన్నారు. అయితే ప్రొట్రే పద్ధతిలో మొక్కను చిన్న పిల్లలను ఎలా సంరక్షిస్తామో అంతే విధంగా సంరక్షించుకోవాలని అన్నారు.

**దళిత, గిరిజన రైతులకు చేయూత:**

పొగాకు సాగులో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దళిత, గిరిజన రైతులకు సిటిఆర్ఐ అండగా ఉంటుందని డా.దామోదర్‌రెడ్డి అన్నారు. దళిత, గిరిజన రైతుల ఆర్థిక సమస్యలను గ్రహించి ఉప ప్రణాళిక ద్వారా ప్రొట్రేలు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క ట్రేలో 72 మొక్కలు పెంచవచ్చని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులంతా పొగాకు సాగులో లాభాల బాటలో ప్రయణించాలనే ఉద్దేశ్యంతో సీడ్,ట్రేలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతులంతా పొగాకు సాగు ద్వారా లాభాలు ఎలా? పొందాలో ఆలోచించాలని అన్నారు. రైతు కూడ వ్యాపారస్తుడు లాగా ఆలోచన చేయాలని సూచించారు. పొగాకు సాగులో శాస్త్రీయంగా సిటిఆర్ఐ ద్వారా అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులు వాడాలని డా.దామోదర్‌రెడ్డి సూచించారు. అనుమతి లేని విత్తనాలు వాడటం వలన ఏమైన వ్యాధులు సంక్రమిస్తే అవగాహన ఉండదని అన్నారు. కనుక సిటిఆర్ఐ శాస్త్రజ్ఞులు రూపొందించి, వారు అనుమతించిన వంగడం వాడటం వలన తమ శాస్త్రజ్ఞులకు పూర్తి అవగాహన ఉంటుందని అన్నారు.

# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, సెప్టెంబరు 10:** ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు భారీగా కనిపిస్తున్నాయి. గత వారం రోజుల క్రితం ఒక్కసారిగా భారీగా తగ్గిన గోల్డ్ ధరలు తాజాగా మళ్లీ పెరుగుతూ వస్తున్నాయి. గడచిన రెండు రోజుల్లో తులం బంగారంపై రూ.380 పెరగ్గా తాజాగా శనివారం కూడా బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. దేశ రాజధాని ఢిల్లీలో శనివారం 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,990గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,150గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,680గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.52,010గా ఉంది. కర్ణాటక రాజధాని బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,800గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,050గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,000గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం రూ.46,750గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51వేలుగా ఉంది. వెండి కూడా బంగారం దారిలోనే కొనసాగింది. కిలో వెండిపై ఏకంగా రూ.800 పెరిగింది. శనివారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.55వేలుగా ఉండగా, ముంబైలో 55 వేలుగాఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నంలో శనివారం కిలో వెండి ధర రూ. 60,300గా నమోదైంది.



# ప్రభుత్వ ఆఫీసులు ఖాళీ చేస్తున్న ఎయిరిండియా



**ముంబై, సెప్టెంబరు 10:** ప్రైవేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో భాగమైన నేపథ్యంలో విమానయాన సంస్థ ఎయిరిండియా ప్రభుత్వ అధీనంలోని ప్రాపర్టీల నుంచి ఖాళీ చేయాలని నిర్ణయించు కుంది. విస్తార సహా గ్రూప్‌లోని ఇతర ఎయిర్‌లైన్స్‌తో పాటు వచ్చే యేడాది మార్చి నుంచి ఒకే దగ్గర నుంచి కార్యకలాపాలు నిర్వహించనుంది. ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన ప్రభుత్వ రంగ ఎయిర్‌ఇండియాను టాటా గ్రూప్ ఈ యేడాది జనవరిలో రూ.18వేల కోట్లకు కొనుగోలు చేసిన విషయం విది తమే. అప్పటి నుంచి ఎయిరిండియా, ప్రభుత్వ భవంతుల్లోనే కార్యకలాపాలు సాగిస్తోంది. ఢిల్లీ, ముంబై సహా వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వానికి చెందిన హౌసింగ్ కాలనీల నుంచి ఖాళీ చేయాలంటూ తమ సిబ్బందికి ఎయిరిండియా మే నెలలోనే సూచించింది. తాజాగా ఈ నెల నుంచి ఖాళీ చేసే ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఢిల్లీ కార్యాలయాల్లోని సిబ్బంది తాత్కాలికంగా గురుగావ్‌లోని కార్యాలయం నుంచి పనిచేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కొత్తగా నిర్మిస్తున్న వాటికా కాంప్లెక్స్‌కి వచ్చే యేడాది తొలినాళ్లలో మార తారు. ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లతో పాటు టాటా గ్రూప్‌నకు విస్తార విమానయాన సంస్థలో 51 శాతం, ఎయిర్ ఏసియా ఇండియాలో 83.67శాతం వాటాలున్నాయి.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)


| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 111 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 133 |
| విత్ స్కిన్ | (with skin) | 193 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 219 |

# వాణిజ్యం

# ప్రత్యక్ష పన్నువసూళ్లలో 35.46% వృద్ధి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** దేశంలో ప్రత్యేపన్నుల వసూళ్లు 35.46 శాతం పెరిగాయి. 6.48 లక్షల కోట్లకు చేరినట్లు ఆర్థికశాఖ ప్రకటించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు ఎనిమిదవ తేదీ వరకూ పన్ను వసూళ్లలో వృద్ధినమోదయిందని వెల్లడించింది. ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 5.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. 30.17శాతం గత ఏడాది నికర వసూళ్లకంటే ఎక్కువ ఉన్నాయి. ప్రత్యక్ష పన్నుల వసూళ్లపరంగా బడ్జెట్ అంచనాలకంటే 37.24 శాతం ఎక్కువ ఉన్నట్లు వెల్లడి అయింది. అలాగే పన్ను రీఫండ్‌లు కూడా 1.19 లక్షల కోట్ల వరకూ ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ వరకూ పన్ను వసూళ్లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. 65.29శాతం వృద్ధినమోదు చేసింది. ఇక కార్పొరేట్ ఆదాయపు పన్నుపరంగాను, వ్యక్తిగత ఆదాయపు పన్ను పరంగాను స్థూలంగా చెప్పాలంటే కార్పొరేట్‌రంగంలో 25.95 శాతం, వ్యక్తిగత విభాగంలో 44.37శాతం పన్నువసూళ్లు పెరిగాయి. వీటిలో సెక్యూరిటీ లావాదేవీల పన్ను కూడా ఉంది. రీఫండ్‌ల తర్వాత నికర కార్పొరేట్ వసూల్లు 32.73శాతం కాగా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 28.32శాతం పెరిగినట్లు ఆదాయపు పన్నుశాఖతో పాటు ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. సవాళ్లు ఎదురవుతున్నా ప్రత్యక్షపన్నుల వసూళ్లపరంగా పారదర్శకత పెరగడంతోనే వసూళ్లు వృద్ధి చెందినట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ చెపుతోంది.

# అదానీ చేతికి ఎన్‌డిటివి ఇక లాంఛనమే !



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** ఎన్‌డిటివిలో అదానీ గ్రూప్ వాటాల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. విశ్వప్రధాన్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్(విసిపిఎల్)కు చెందిన వారంట్స్‌ను ఈక్విటీ షేర్లుగా మార్చడానికి ఎన్‌డిటివికి చెందిన ప్రమోటర్ గ్రూప్ అయిన ఆర్ఆర్‌పిఆర్‌కు తమ నుంచి ఎలాంటి అనుమతులూ అవసరం లేదని ఆ శాఖ పేర్కొంది. స్టాక్ ఎక్స్చేం.ఈ ఫైలింగ్‌లో ఈ విషయాన్ని విసిపిఎల్ తెలియచేసింది. రాధికారాయ్, ప్రణయ్ రాయ్‌కు చెందిన ప్రమోటర్ గ్రూప్ నుంచి వారంట్స్ మార్చే విషంలో స్పష్టత కోసం సెప్టెంబరు 7న ఆదాయపు పన్ను శాఖను వివరణ కోరగా, ఆ శాఖ అదనపు కమిషనర్ ఆ మేరకు స్పష్టత ఇచ్చినట్లు విసిపిఎల్ పేర్కొంది. దీంతో అదానీ గ్రూప్ చేతికి ఎన్‌డిటివి వెళ్లడం లాంఛనంగా కనిపిస్తోంది. ఎన్‌డిటివి మెజారిటీ వాటా కొనుగోలు చేయనున్నట్లు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ ఆగస్టు 23న ప్రకటించిన విషయం విదితమే. గతంలో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విశ్వ ప్రధాన్ కమర్షియల్ (విసిపిఎల్)కు చెల్లించాల్సిన రుణాన్ని ఎన్‌డిటివిలో 29.18శాతం వాటాగా మార్చుకుంటామని అదానీ గ్రూప్ ముందుకొచ్చింది. తమకు సమాచారం ఇవ్వకుండానే ఇదంతా చేశారని ప్రమోటర్లు అయిన రాధికా, ప్రణయ్ రాయ్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో ఆర్ఆర్‌పిఆర్ లిమిటెడ్‌లో ప్రమోటర్ల వాటాలను కైవసం చేసుకునేందుకు విసిపిఎల్‌కు సెబి అనుమతి అవసరమని ఎన్‌డిటివి ఎక్స్ఛేంజీకిచ్చిన ఫైలింగ్‌లో వారు పేర్కొన్నారు. అలాంటి అవసరం లేదని సెబి అధికారులు పేర్కొనడంతో ఈ డీల్‌కు ఐటి శాఖ నుంచి అనుమతులు అవసరమని మరోసారి రాయ్ దంపతులు ఎక్స్ఛేంజీకిచ్చిన సమాచారంలో పేర్కొన్నారు. ఐటి శాఖ అధికారులు కూడా అలాంటి అనుమతులేవీ అవసరం లేదని పేర్కొనడంతో వారి ముందు ఇప్పుడు మరో దారిలేకుండా పోయింది. దీంతో వాటాలను అదానీ గ్రూప్‌నకు అప్పగించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఎన్‌డిటివిలో 26శాతం అదనపు వాటాల కొనుగోలుకు సంబంధఙంచి అదానీ గ్రూప్ ఓపెన్ ఆఫర్ ప్రకటించింది. ఈ ఆఫర్ అక్టోబరు 17న ప్రారంభం కానుంది.

# కస్టమర్లకు ఆర్‌బిఐ కొత్త రూల్స్



**ముంబై, సెప్టెంబరు 10:** బ్యాంకింగ్ రంగంలో మోసాలు పెరిగిపోతున్నాయి. దీంతో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ఇండియా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతోంది. వినియోగ దారులు మోసాల్లో పడకుండా కొత్త కొత్త నిబంధనలు తీసుకువస్తుం టుంది. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు సురక్షితంగా ఉండేందుకు కార్డు టోకనైజేషన్ విధానాన్ని తీసుకువస్తోంది ఆర్‌బిఐ. దీంతో కార్డుదారులు తమ కార్డును టోకెన్‌గా మార్చుకోవాలి. వ్యాపారి, చెల్లింపు గేట్‌వే కంపెనీ కార్డు చెల్లింపు సమయంలో మీ డేటా, కార్డు వివరాలు సేవ్ చేయలేరు. వీటికి బదులుగా వారు టోకెన్ వివరాలను సేవ్ చేస్తారు. అయితే వాటిని మీరే సృష్టించుకోవచ్చు. ఇందుకు సంబంధించిన తేదీన ఆర్‌బిఐ ఖరారు చేసింది. ఇప్పటి వరకు వచ్చిన అప్‌డేట్ ప్రకారం, ఈ కొత్త నిబంధన అక్టోబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. మీరు కార్డు ద్వారా చెల్లింపులు జరిపినట్లయితే కార్డు వివరాలను టోకెన్‌తో భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నియమం అమలు చేయాలంటే కొంత సమ యం పడుతుంది. మీరు ఎప్పుడైనా కార్డు చెల్లింపును ప్రాసెస్ చేసిన ప్పుడు కార్డునంబర్, కార్డు సివివి నంబర్, ఎక్స్‌పయిరీ తేదీ వంటివి సులభంగా, వేగంగా చెల్లింపుల కోసం వివరాలు డేటాబేస్‌లో స్టోర్ చేయబడి ఉంటాయి. కానీ భద్రతాపరంగా సురక్షితంకాదు. వినియోగదారుల డేటాను హ్యాకర్లు సులభంగా తెలుసుకునే ప్రమాదం ఉంది. దీని వల్ల హ్యాకర్లు మీ అకౌంట్లో ఉన్న మొత్తాన్ని చోరీ చేసే ప్రమా దం ఉంది. దీంతో ఆర్‌బిఐ ఈ టోకన్ విధానాన్ని తీసుకువస్తోంది. అయితే ఈ విధానం గత నెలకే గడువు ఉండగా, ఇప్పుడు సెప్టెంబరు 30 వరకు పొడిగించింది ఆర్‌బిఐ. ఇక అక్టోబర్ నుంచి అమల్లోకి రానుంది.

# డోలో తయారీ సంస్థకు ఫార్మా సంఘం క్లీన్ చిట్





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:** సాధారణ జ్వరం, నొప్పి నివారణ ఔషధమైన డోలో 650 తయారీ సంస్థ, బెంగళూరుకు చెందిన మైక్రోల్యాబ్స్‌కు ఇండియన్ ఫార్మాస్యూటికల్ అలియన్స్ (ఐపిఏ) క్లీన్ చిట్ ఇచ్చింది. డోలో 650 మాత్రలను సిఫారసు చేసినందుకు గాను వైద్యులకు మైక్రోల్యాబ్స్ పెద్ద మొత్తంలో ప్రోత్సాహకాలు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుండడం విదితమే. రూ.1000 కోట్ల వరకు ఇచ్చిందన్న వార్తలు రాగా, డోలో 650 విక్రయాలనే అన్ని లేవని మైక్రోల్యాబ్స్ ఖండించడం విదితమే. దీనిపై ఒక నివేదికను డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స, నేషనల్ ఫార్మాస్యూటి కల్స్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్ పిపిఎ)కి ఐపిఎ సమర్పించింది. ఫార్మాస్యూటికల్ మార్కెటింగ్ విధానాల మార్గదర్శకాలను మైక్రోల్యాబ్స్ అనుసరించినట్లు తన నివేదికలో ఐపిఎ తెలిపింది. అనైతిక, తప్పుడు విధానాలను అనుసరించిందని చెప్పడానికి ఎలాంటి ఆధారాల్లేవని తేల్చి చెప్పింది. మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్ సమాఖ్య గత నెలలో సుప్రీంకోర్టులో మైక్రోల్యాబ్స్‌కు వ్యతిరేకంగా పిటిషన్ వేయడం విశేషం. మైక్రో ల్యాబ్స్ వైద్యులకు రూ.1000 కోట్ల ఉచిత తాయిలాలు ఇచ్చినట్లు ప్రత్యక్ష పన్నుల మండలి ఆరోపించడాన్ని పిటిషన్‌లో ప్రస్తావించింది. దీన్ని ఐపిఎ తన నివేదికలో ప్రస్తావిస్తూ, ఒక యేడాదిలో ఒక్క డోలో 650 బ్రాండ్ పై ఉచితాల కోసం రూ.1000 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పడం అసమంజసం అని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14